ప్రజాహితమే మా అభిమతం

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
బుధవారం, 07 మే 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 128
పేజీలు: 08 | వెల: రూ.2:00

WWW.SAKSHYAM.COM



## భారత్-బ్రిటన్ మధ్య వాణిజ్య ఒప్పందం

**చారిత్రాత్మక ఒప్పందంపై మోడీ హర్షం**

న్యూఢిల్లీ,మే6(సాక్ష్యం): భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదిరింది. ఇరు దేశాలు ఎంతో కాలంగా ఎదురుచూస్తోన్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ఎట్టకేలకు కుదిరింది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరుదేశాలు సంతకం చేశాయి. ఈ విషయాన్ని ప్రధాని మోడీ స్వయంగా వెల్లడించారు. ఈ మేరకు

మిగతా 2 లో..



## సరిహద్దుల్లో నేడు వాయుసేన మాక్ డ్రిల్స్

**హోంశాఖ ఆదేశాలతో హైదరాబాద్‌లోనూ నిర్వహణ**

న్యూఢిల్లీ,మే6(సాక్ష్యం): భారత్-పాకిస్థాన్ సరిహద్దులో భారత వాయుసేన బుధవారం మాక్ డ్రిల్స్ మొదలు పెట్టనుంది. ఇందులో రఫేల్, మిరాజ్ 2000, సుఖోయ్-30 వంటి అన్ని రకాల యుద్ధవిమానాలు

మిగతా 2 లో..


పెహల్గామ్ ఉగ్రదాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. ఆపరేషన్ సిందూర్ పేరిట బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్‌లోని ఉగ్రవాద మౌలిక సదుపాయాలపై దాడులు నిర్వహించింది. 9 ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని వైమానిక దాడులు నిర్వహించిట్లు భారత రక్షణ శాఖ ప్రకటించింది. ఈ దాడిలో భారీ సంఖ్యలో ఉగ్రవాదులు మరణించినట్లు తెలుస్తోంది. కోట్లి, ముజఫరాబాద్, బహవల్పూర్లో భారత ఆర్మీ దాడులు చేసిందని పాకిస్థాన్ ఆర్మీ ధ్రువీకరించింది.



# 'ఆపరేషన్ సింధూర్'.. పాకిస్తాన్‌కు ధీటైన జవాబు

## ఉగ్రవాద స్థావరాలపై భారత్ మెరుపు దాడులు

## తొమ్మిది ప్రాంతాలను గుర్తించి దాడి



న్యూఢిల్లీ,మే6(సాక్ష్యం): భారత్ మాతాకి జై.. పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది. పాకిస్తాన్‌కు ధీటైన జవాబిచ్చింది. పాకిస్తాన్‌లోని ఉగ్రవాది స్థావరాలపై 'ఆపరేషన్ సింధూర్' పేరిట వైమానిక దాడులు చేసినట్టు భారత రక్షణ శాఖ ట్విట్టర్ ద్వారా ప్రకటించింది. పాకిస్తాన్‌తో పాటు పీఓకేలోని తొమ్మిది ఉగ్రవాది ప్రాంతాలను గుర్తించి నాశనం చేసినట్టు పేర్కొంది. అటు పీఓకేలోని లష్కరే తోయిబా, జైషే మహమ్మద్ ఉగ్రవాద శిబిరాలపై మెరుపు దాడులు చేసింది. పీఓకేలోని ఆయా ఉగ్రవాద శిబిరాలపై మిస్సైల్స్‌తో భారత్ విరుచుకుపడగా.. అక్కడి ప్రజలు భయంతో పరుగులు తీశారు. ఇక ఇండియన్ ఆర్మీ.. 'ఆపరేషన్ సింధూర్' పేరిట 'జస్టిస్ ఈజ్ సర్వ్‌డ్.. జై హింద్' అని ట్విట్టర్ వేదికగా ట్వీట్ చేసింది. కాగా, ఇండియన్ ఆర్మీ.. పీఓకేలోని కోట్లి, ముజఫరాబాద్, బహవల్‌పూర్‌లో మెరుపు దాడులు చేసినట్టుగా పాకిస్తాన్ ఆర్మీ ధృవీకరించింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతీ నిమిషం.. రాత్రంతా ఈ ఆపరేషన్ సింధూర్ ఎయిర్ స్ట్రైక్స్‌పై నిరంతరం అప్‌డేట్స్ తెలుసుకుంటూ

మిగతా 2 లో..

# గాలి జనార్ధన్ రెడ్డికి జైలు శిక్ష

**ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు**

- గాలి జనార్ధన్ రెడ్డి, తదితరులకు ఏడేళ్ల జైలు
- ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు
- మాజీ మంత్రి సబితను నిర్దోషిగా ప్రకటించిన కోర్టు
- పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా
- ఇప్పుడు న్యాయం నన్ను నిర్దోషిగా నిలిపింది
- ఓబులాపురం కేసులో నిర్దోషిత్వంపై సబిత



హైదరాబాద్,మే 6(సాక్ష్యం): ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్ధన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనులశాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్ధన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది.



అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనులశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్లు జైలు శిక్ష విధించింది.

మిగతా 2 లో..

# కాంగ్రెస్ ఖేల్ ఖతం.. దుకాణం బంద్

- ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్
- ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం
- కేంద్ర మంత్రి బండి సంజయ్
- దివాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్
- నెలకు 20వేల కోట్ల ఆదాయం వస్తున్నా అదుపు లేదు
- సీఎం రేవంత్ వ్యాఖ్యలపై మండిపడ్డ ఈటల రాజేందర్




రాజన్నసిరిసిల్ల,మే6(సాక్ష్యం): ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి

మిగతా 3 లో..

## రేవంత్ రెడ్డిని కలిసిన స్విట్జర్లాండ్ రాయబారి

హైదరాబాద్,మే6(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని స్విట్జర్లాండ్ రాయబారి శ్రీమతి మాయా తిస్సాఫీ మర్యాదపూర్వకంగా కలిసారు. మంగళవారం హైదరాబాద్‌కు వచ్చిన ఆమె సిఎను ఆయన నివాసంలో కలిసారు. ఈసందర్భంగా సిఎం ఆమెకు శాలువా కప్పి మెమెంటో బహుకరించారు. ఇక్కడ అందాల పోటీలు నిర్వహించడంపై అభినందించారు.






# రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

- సీఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్,మే6(సాక్ష్యం): తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్‌మీట్ ఏర్పాటు-చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన

మిగతా 3 లో..

# రోడ్డుప్రమాద బాధితులకు ఊరట

- ఆస్పత్రుల్లో లక్షన్నర వరకు ఉచిత వైద్యం
- ఉత్తర్వులు జారీచేసిన కేంద్ర ప్రభుత్వం

న్యూఢిల్లీ,మే6(సాక్ష్యం): రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి, వారి కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. ప్రమాదంలో గాయపడ్డ వెంటనే నగదు రహిత చికిత్స అందించేలా ప్రవేశపెట్టనున్న కొత్త పథకం ఉపశమనం కలిగించనుంది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్స పథకాన్ని ప్రకటిస్తూ కేంద్ర ప్రభుత్వం మంగళవారం

మిగతా 2 లో..

# మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సిద్ధం

- సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్న నగరం
- అందాల పోటీలు తెలంగాణకు గర్వమన్న జూపల్లి
- తెలంగాణ సంప్రదాయం నచ్చిందన్న మిస్ ఇండియా నందినీ



హైదరాబాద్,మే6(సాక్ష్యం): మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సర్వాంగ సుందరంగా ముస్తాబవుతోంది. పోటీల్లో పాల్గొనేందుకు అందాలభామలు భాగ్యనగరానికి చేరుకుంటున్నారు. వందకు పైగా దేశాల నుంచి వచ్చే సుందరీమణులకు స్వాగతం పలికేందుకు శంషాబాద్ విమానాశ్రయంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో మిస్‌వరల్డ్ పోటీలపై హైటెక్ సిటీలో ఏర్పాటు చేసిన మీడియా

మిగతా 3 లో..

# ఆర్టీసీ సమ్మె వాయిదా

**ముగ్గురు ఐఎఎస్‌లతో కమిటీ**
**మంత్రి పొన్నంతో చర్చల అనంతరం జేఏసీ**



హైదరాబాద్,మే6(సాక్ష్యం): తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు- ప్రకటించారు. రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు- కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్లాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది

మిగతా 2 లో..

# సంపాదకీయం

## అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !

యుద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శతృవును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. పాక్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. అది నిద్రలేని రాత్రులు గడుపుతోంది. ప్రపంచ దేశాలు నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నిజంగానే యుద్ధం జరిగితే దాని పక్కన నిలబడానికి ఒక్కదేశం కూడా రాకపోవచ్చు. ఇప్పటికే అనేక రకాలుగా భారత్ పాక్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. పహల్గామ్ దాడి జరిగి పక్షం రోజులు పూర్తయ్యాయి. ఇంకా ఎప్పుడు దాడి చేస్తారని కొందరు అధికారంలో ఉన్న బిజెపిని నిలదీసే ప్రయత్నంలో ఉన్నారు. ఇలాంటి వారు యుద్ధతంత్రం గురించి తెలుసుకుంటే మంచిది. సామ,భేద, దాన, దండోపాయాలు అన్నవి యుద్ధంలో బాగా వాడే పదాలు. మొదటి మూడు విఫలమైన తరవాతనే నాలుగోది అయిన దండోపాయం చేపట్టాలి. రావణుడు యుద్ధానికి సై అన్న తరుణం లోనూ అతడి పట్టపుమహిషి మండోదరి అడ్డుపడి సామ,భేద,దాన,దండోపాయల గురించి వివరిస్తుంది. రాముడిని మచ్చిక చేసుకుని బతిమాలి, బామాలి, క్షమించమని వేడుకొమ్మని అంటుంది. చేసిన తప్పును సరిదిద్దుకోమని హెచ్చరిస్తుంది. కానీ రావణుడు ఇవన్నీ మరచి యుద్ధంచేసి పారజితుడు అయ్యాడు. పాక్ కూడా ఉగ్రవాదం ఎగదోసే ప్రయత్నం నుంచి బయటపడి, తన ఉనికిని గుర్తించాలి. భారత్ నుంచి వివిడ్డ ముక్కనని గుర్తించాలి. అలా జ్ఞానోదయం కావాలి. అప్పుడే పాక్ ప్రపంచదేశాల్లో మనగలుగుతుంది. కానీ అలా చేయలేక ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ తమదేశ ప్రజలను మభ్య పెడుతూ వస్తోంది. ఇప్పుడు పాపం పండింది. ఇంతకాలం ఒక లెక్క..ఇప్పుడో లెక్క. పహల్గామ్ దాడి తరవాత ఇప్పుడు భారత్ విసిరిన ఉచ్చులో పడి గిలగిల కొట్టుకుంటోంది. మోడీ కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సాగుతున్నారు. ఇప్పటికే పాక్ యుద్ధభయంతో సైన్యాన్ని మోహరించింది. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించింది. గగనతలంపై ఆంక్షలు విధిచడంతో పాక్ ముప్పు తిప్పలు పడుతోంది. అసలే పాక్ ఆర్థిక వ్యవస్థ అంతంతమాత్రంగా సాగుతున్న వేళ..పాక్‌ను అష్టదిగ్బంధనం చేయడంతో నానా ఇక్కట్లు పడుతోంది. మరోవైపు సింధుజలాల రాకను అడ్డుకుంది. దీంతో నీటి కోసం తపిస్తున్నారు. అలాగే పివోకెపై దాడి చేస్తారన్న భయంతో అక్కడ బలగాలను మోహరించారు. ఇకపోతే ఐక్యరాజ్యసమితలో కూడా తాజాగా పాక్‌కు చుక్కెదురయ్యింది. అంతర్జాతీయంగా కూడా భారత్ బలమైన మద్దతును కూడా గట్టింది. ఇవన్నీ కూడా పాక్‌ను దెబ్బతీస్తున్న ఘటనలుగానే చూడాలి. యుద్ధంలో ఇదొక భాగంగా చూడాలి. ఇలా చేయడం వల్ల అసలు యుద్ధంలో పాక్ అడుగు వేయలేని దుస్థితికి చేరుకుంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా,ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోంది. పాక్‌ను తుదముట్టించాలని ప్రతి ఒక్క భారతీయముడు కోరుకుంటున్నాడు. నిజానికి 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు కళకళలాడుతున్నాయి. విద్యావాతావరణం మళ్లీ చిగురించింది. నిర్మాణ రంగ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యకలాపలు గతంలో ఎప్పుడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం అక్కడ వికిసిస్తోంది. యువత స్వయం ఉపాధితో మళ్లీ శక్తిమంత మవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగు తున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది. అయితే పహల్గామ్ ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది. పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఉగ్రదాడి ఘటన జరిగినప్పుడు సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఉగ్రదాడికి ఇంతకింత మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌ను కఠినంగా హెచ్చరించారు. ఈ క్రమంలో తీసుకున్న చర్యల వల్లనే ఇప్పుడు పాక్ ఏకాకి అయ్యింది. దానికి ఇప్పుడు చైనా కూడా బహిరంగంగా మద్దతు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. అందుకే పహల్గాం ఘటనపై తక్షణమే ప్రతీకార చర్యలు చేపట్టాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మెరుపుదాడులకు పాల్పడే విమానాలను పాక్ సైనిక దళాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటాయని సైనిక నిపుణులు గట్టిగానే చెబుతున్నారు. అటువంటి దాడుల ఫలితాలు ఆశించినవిగా ఉండకపోవచ్చని కూడా నిపుణులు అంటున్నారు. భారత్ సైనిక పాటవ ఆధిక్యత దృష్ట్యా సర్జికల్ స్ట్రయిక్స్ కన్నా ఇతరత్రా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈసారి దెబ్బకొడితే మళ్లీ పాక్ కోలుకోకుండా చేయాల్సి ఉంది. ఎందుకంటే గతంలో నెహ్రూ, ఇందిరల హయాంలో చేసిన తప్పుల వల్ల పివోకె అలాగే ఉండిపోయింది. పాక్ జుట్టు మన చేతిలో చిక్కినా వదిలి పెట్టాం. ఇలాంటి అనుభవాలన్నీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం తప్పకుండా గణిస్తోంది. అందుకే సామ,భేద, దాన, దండోపాయాలపై కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. అమెరికా, రష్యాలు సైతం మద్దతుగా ఉన్నాయి. గల్ఫ్ దేశాలు కూడా పాక్‌ను నమ్మేస్థితిలో లేవు. పహల్గాం దాడులకు ప్రతీకారంగా ఎప్పుడు ఎలా ఎలాంటి చర్య తీసుకోవాలనే విషయమై సైనిక దళాలకు ప్రధానమంత్రి సంపూర్ణ స్వేచ్ఛనిచ్చినట్టు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునేది ప్రధానమంత్రి మాత్రమే. ఆ నిర్ణయాలను అమలుపరిచేది సైనిక దళాలు. పహల్గాంపై భారత్ ప్రతిస్పందన.. కశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న శత్రు వర్గాలను అణచి వేయడం వంటివన్నీ ఇప్పుడు అమలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనకా యుద్ధ తంత్రం దాగివుంది. అందుకే ప్రతి చర్యా పాక్‌ను కట్టడి చేసేలా ఉంటున్నాయి. భయంతో చస్తున్న పాక్ నేతలు అనవసర ప్రేలాపనలు పేలుతున్నారు. ఇదంతా అక్కడి ప్రజలకు కూడా తెలుసు. అందుకే అక్కడి పాలకులపై వ్యతిరేకత వస్తోంది తప్ప..భారత్‌పై పాక్ ప్రజల్ల ద్వేషం కానరావడం లేదు. ఉగ్రవాదాన్ని ఎగదోసే విధానం సరికాదని, పాక్ ప్రశాంతంగా ఉండాలి వారుకోరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు యుద్ధనీతిలో భాగంగా అనుసరిస్తున్నవిగా గుర్తించాలి. అలాగే మరిన్ని కఠిన చర్యలకు కూడా భారత్ సిద్దంగానే ఉందని కూడా గుర్తించాలి.

# 'ఆపరేషన్ సింధూర్'..

మొదటిపేజీ తరువాయి..

పర్యవేక్షించినట్టు తెలుస్తోంది. తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ విజయవంతంగా మెరుపు దాడులు చేసినట్టు తెలుస్తోంది.ఇండియన్ ఆర్మీ.. పీఓకేలోని కోట్లి, ముజఫరాబాద్, బహవల్‌పూర్‌లో మెరుపు దాడులు చేసినట్టుగా పాకిస్తాన్ ఆర్మీ ధృవీకరించింది. అంతేకాకుండా భారత్ ఆర్మీపై దుష్ప్రచారానికి బలమైన కౌంటర్ ఉంటుందంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దేశం మొత్తం తమ బలగాలకు అండగా ఉంటుందని, శత్రువును వారి లక్ష్యాలను చేరుకోవడానికి ఎప్పటికీ అంగీకరించబోమని వ్యాఖ్యానించారు. అటు పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలను భారత్ మట్టుబెట్టడంపై అమెరికా ప్రెసిడెంట్ డోనాల్డ్ ట్రంప్ కూడా స్పందించారు. ప్రెస్ మీట్ ద్వారా



అడిగిన ప్రశ్నకు ఆయన ఈ విధంగా జవాబిచ్చారు. 'ఇప్పుడే ఓవల్ ఆఫీస్‌లోకి వస్తుండగా మేం ఆ న్యూస్ విన్నాం. అక్కడేదో జరిగిందని తెలిసింది. అతి త్వరలోనే ముగుస్తుందని ఆశిస్తున్నా. వాళ్లు దశాబ్దాలు కాదు శతాబ్దాలుగా పోరాడుతున్నారు' అని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే నెలకొన్న పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని యూఎస్ స్టేట్ డిపార్ట్మెంట్ పేర్కొంది. ఇక ఆపరేషన్ సింధూర్ పేరిట భారత వైమానిక దళం పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై చేపట్టిన మెరుపు దాడులపై కేంద్రమంత్రులు, మహారాష్ట్ర సీఎం, పలువురు రాజకీయ నాయకులతో పాటు ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు స్పందించారు. ఆర్మీ ట్విట్టర్ పేజిని ట్యాగ్ చేస్తూ ఆయన 'జై హింద్' అని క్యాప్షన్ పెట్టి ట్వీట్ చేశారు. ఆ పోస్టుకు ఇండియన్ ఆర్మీ, పహల్గాం టెర్రర్ ఎటాక్, ఎయిర్ స్ట్రైక్, ఆపరేషన్ సింధూర్ అనే ట్యాగ్స్ కూడా ఇచ్చారు. కాగా భారతదేశం ఉగ్రవాదానికి వ్యతిరేకంగా కఠినమైన వైఖరిని తీసుకుంది. దీని కారణంగా ఇంతకాలం ఉగ్రవాదులకు సురక్షితమైన స్వర్గధామంగా ఉన్న పాకిస్థాన్‌లో వణుకు పెరగడం మొదలైంది. భారతదేశం ఖచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటుందని పాకిస్తాన్‌కు తెలుసు. ఈ భయం కారణంగా తూర్పు సరిహద్దులో సైన్యాన్ని అప్రమత్తంగా ఉంచింది. అయితే, భారతదేశానికి పశ్చిమాన ఒక ముస్లిం దేశంలో వైమానిక స్థావరం ఉంది. అక్కడి నుండి పెషావర్, ఇస్లామాబాద్, పీవోకే కేవలం 500-600 కి.మీ దూరంలో ఉన్నాయి. భారతదేశం ఈ వైమానిక స్థావరాన్ని ఉపయోగిస్తే పాకిస్తాన్ దాని విధ్వంసాన్ని ఆపలేకపోవచ్చు.మీడియా కథనాల ప్రకారం, తజికిస్తాన్‌లోని భారత వైమానిక స్థావరం పాకిస్తాన్‌కు వ్యతిరేకంగా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది ఎందుకంటే దాని స్థానం ఉత్తర %-% పశ్చిమ ప్రాంతాలను కవర్ చేయడానికి దాని రక్షణ వనరులను విస్తరించాల్సి ఉంటుంది. ఈ ఎయిర్‌బేస్ పేరు గిస్సార్ మిలిటరీ ఏరోడ్రోమ్ (ఏనీ ఎయిర్‌బేస్) దీనిని 1990లలో అప్పటి ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం నిర్మించింది. పాకిస్థాన్ రాజధాని ఇస్లామాబాద్‌కు భారత వైమానిక స్థావరం నుండి కేవలం 600 కి.మీ దూరంలో ఉంది.పాకిస్తాన్ ప్రస్తుతం తూర్పు నుండి దాడి చేయడంపై మాత్రమే దృష్టి పెట్టిందని మీడియా నివేదికలు సూచిస్తున్నాయి. వైమానిక రక్షణ వ్యవస్థలు సక్రియం చేసింది. వాటిని భారత సరిహద్దు వైపు మళ్లించారు. మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. ఇటు భారతదేశంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ సోమవారం (మే 5, 2025) రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో మాక్ డ్రిల్‌ల కోసం సూచనలను జారీ చేసింది. ఈ మాక్ డ్రిల్స్‌ను మే 7న దేశవ్యాప్తంగా 244 జిల్లాల్లో నిర్వహించనున్నారు. తజికిస్తాన్‌లోని ఈ వైమానిక స్థావరం నుండి భారతదేశం దాడి చేస్తే, పాకిస్తాన్ పూర్తిగా నాశనమవుతుంది. ఏనీ ఎయిర్‌బేస్ తజికిస్తాన్ రాజధాని దుషాన్‌బే నుండి కేవలం 15 కి.మీ దూరంలో ఉంది. అక్కడి నుండి పెషావర్ 500 కి.మీ దూరంలో ఉంది. పాక్ రాజధాని ఇస్లామాబాద్, పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (%ూాఖ%) 600 కి.మీ దూరంలో ఉన్నాయి. ఈ నగరాలు ఆఫ్ఘనిస్తాన్ సరిహద్దు నుండి కేవలం 150 కి.మీ దూరంలో ఉన్నాయి.ఏ వైమానిక స్థావరం నుంచైనా దాడి చేయడానికి భారతదేశానికి రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి ఆఫ్ఘనిస్తాన్ దాటి పాకిస్తాన్‌పై దాడి చేయడం, మరొకటి పీవోకే, ఉత్తర తజికిస్తాన్ మధ్య ఉన్న వఖాన్ కారిడార్. భద్రతా దృక్కోణం నుండి రెండు మార్గాలు బలహీనంగా ఉన్నాయి. మొదటి మార్గంలో, భారత విమానాలు ఆఫ్ఘనిస్తాన్ గుండా వెళ్ళవలసి ఉంటుంది. అక్కడ వాయు భద్రత లేకపోవడం వల్ల, ఇక్కడి నుండి పాకిస్తాన్‌ను లక్ష్యంగా చేసుకోవడం సులభం. వఖాన్ కారిడార్ మార్గంలో కూడా భద్రత లేదు. కాబట్టి అలాంటి సమయంలో ఇది ఉపయోగపడుతుంది. ఇదిలావుంటే, ఇప్పటికే భారతదేశం ఇక్కడ %ాఖ-30వీఖ×% యుద్ధ విమానాలను మోహరించినట్లు తెలుస్తోంది. 1990ల నుండి భారత సైన్యం తజికిస్తాన్‌లో ఉంది. అమెరికాలో ట్రేడ్ సెంటర్ 9/11 దాడుల తర్వాత, ప్రస్తుత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, మాజీ ఎయిర్ చీఫ్ మార్షల్ బి.ఎస్. ధనోవా సహా భారత అధికారులు ఏదైనా వైమానిక స్థావరాన్ని అప్‌గ్రేడ్ చేయాలని నిర్ణయించుకున్నారు. అప్పటి అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం, అప్పటి రక్షణ మంత్రి జార్జ్ ఫెర్నాండెజ్ కూడా ఈ ప్రాజెక్టుకు మద్దతు ఇచ్చారు. భారతదేశం ఇక్కడ 3,200 మీటర్ల పొడవైన రన్‌వేను నిర్మించింది. విమానానికి అవసరమైన సౌకర్యాలను కూడా అప్‌గ్రేడ్ చేసింది.

దిగింది. భారత మిస్సైల్ దాడులకు చాలామంది ప్రజలు చనిపోయారంటూ ఇండియాపై నిందలు మోపుతోంది. అయితే ఈ వ్యాఖ్యలను ఇండియన్ ఆర్మీ తిప్పికొట్టింది. 'ఆపరేషన్ సింధూర్ పేరిట ఉగ్రవాద శిబిరాలనే భారత్ ఆర్మీ లక్ష్యంగా చేసుకుందని, పాక్ సైనిక సౌకర్యాలను, అలాగే పాక్ ప్రజలను టార్గెట్ చేయలేదని భారత రక్షణ శాఖ ఓ ప్రకటనలో స్పష్టం చేసింది. 'లక్ష్యాల ఎంపిక, అమలులో ఆర్మీ అత్యంత సంయమనం పాటించింది. పహల్గాం దాడికి బదులుగా ఈ చర్య చేపట్టాం. బాధ్యులను జవాబుదారీగా ఉంచేందుకు కట్టుబడి ఉన్నాం'. ఈ దాడులకు సంబంధించి పూర్తి వివరాలు ఇవాళ మధ్యాహ్నాం వెల్లడిస్తాం అని పేర్కొంది. ఇదిలా ఉంటే.. భారత్ ఆర్మీ మెరుపు దాడులతో పాకిస్తాన్ పీఎం షెహబాజ్ షరీఫ్ ఉలిక్కిపడ్డారు. భారత్ తమ దేశంలోని ఐదు ప్రాంతాలపై మెరుపు దాడులకు తెగబడిందని ఆరోపించారు. భారత్ చేపట్టిన ఈ యుద్ధ చర్యలకు గట్టిగా బదులిచ్చే హక్కు పాకిస్తాన్‌కు ఉందన్నారు.

# సరిహద్దుల్లో నేడు వాయుసేన మాక్ డ్రిల్స్

మొదటిపేజీ తరువాయి..

పాల్గొననున్నట్లు- వాయుసేన అధికారులు వెల్లడించారు. దాదాపు ఐదున్నర గంటలపాటు- ఇవి కొనసాగే అవకాశం ఉన్నట్లు- సమాచారం. దీంతో సరిహద్దు ఎయిర్‌పోర్టుల్లో విమానాల రాకపోకలు పూర్తిగా నిలిపివేయనున్నారు. భారత్-పాకిస్థాన్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ.. కేంద్ర హోంమంత్రిత్వ శాఖ సూచన మేరకు సంక్షోభ సమయంలో పౌరులు వ్యవహరించాల్సిన తీరుపై దేశ వ్యాప్తంగా మాక్ డ్రిల్స్ చేపట్టనున్నారు. ఇదే సమయంలో భారత వాయుసేన కూడా రాజస్థాన్‌లోని అంతర్జాతీయ సరిహద్దులో భారీస్థాయిలో విన్యాసాలు చేసేందుకు సిద్ధమైంది. ఇందుకు సంబంధించి పైలట్లకు ఇచ్చే సమాచారాన్ని వాయుసేన జారీ చేసింది. మరోవైపు శత్రుదేశం దాడులు చేస్తే సురక్షితంగా ప్రాణాలు కాపాడుకోవడంపై అవగాహన కల్పించేందుకు సివిల్ డిఫెన్స్ మాక్ డ్రిల్స్ నిర్వహిస్తున్నారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా దాదాపు 300 ప్రాంతాలను ఎంపిక చేశారు. వైమానిక దాడులు, బాంబు దాడులు జరిగితే ఎలా రక్షించుకోవాలో ప్రజలు, విద్యార్థులకు తెలియజేయనున్నారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు చేపట్టాల్సిన చర్యలపై కేంద్ర మార్గదర్శకాలను అనుసరించి ఈ డ్రిల్స్ చేపడతారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని నాలుగు ప్రాంతాల్లో మాక్ డ్రిల్‌ను రక్షణ శాఖ బృందాలు నిర్వహించనున్నాయి. బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్, గోల్కొండ, కంచన్ బాగ్, మల్లాపూర్‌లోని ఎన్‌ఎఫ్‌సీలలో ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఈ మేరకు రక్షణ శాఖ ఉన్నతాధికారులు మంగళవారం వెల్లడించారు. పహల్గామ్ దాడి అనంతరం పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా పలు కీలక నిర్ణయాలను భారత్ తీసుకుంది. సింధు జాలాల ఒప్పందాన్ని భారత్ రద్దు చేసింది. దీంతో పాక్‌కు చుక్క నీరు వెళ్లడం లేదు. అలాగే భారత్ గగనతరంలో పాక్ విమానాలను నిషేధించింది. ఇక పాకిస్థాన్‌ను అష్టదిగ్బందం చేసేందుకు భారత్ ఎన్ని ప్రయత్నాలు చేయాలో.. అన్నింటిని చేస్తోంది. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాక్‌ను ఏకాకిని చేసేందుకు భారత్ తన ప్రయత్నాలను తీవ్రతరం చేసింది. మరోవైపు ప్రధాని మోదీ.. త్రివిధ దళాల అధిపతులతో వరుసగా సమావేశమయ్యారు. సోమవారం రక్షణ శాఖ కార్యదర్శితో సైతం ప్రధాని మోదీ సమావేశమైయ్యారు.ప్రధాని మోదీ ఇలా వరుస భేటీలతో.. పాకిస్థాన్‌పై భారత్ కీలక నిర్ణయం తీసుకుంటుందనే చర్చ జరుగుతోంది. అదీకాక.. దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్ నిర్వహించాలని కేంద్రం ఇప్పటికే అన్ని రాష్ట్రాలను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణలోని హైదరాబాద్‌లో బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఈ మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు. ఇంకోవైపు ఢిల్లీ, ముంబయి, చెన్నై తదితర నగరాలతోపాటు- 259 ప్రదేశాల్లో మెగా సెక్యూరిటీ- డ్రిల్ నిర్వహించనున్నారు.

# గాలి జనార్ధన్ రెడ్డికి జైలు శిక్ష



మొదటిపేజీ తరువాయి..

భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందున మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష పడింది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. గాలి జనార్దన్ రెడ్డితో



సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ప్రస్తుతం గాలి జనార్దన్ రెడ్డి కర్ణాటకలోని గంగావతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఓబులాపురం మైనింగ్ కేసులో ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు కావడంతో ఆయనపై అనర్హత వేటు పడే అవకాశం ఉంది. 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' అనే పొలిటికల్ పార్టీని స్థాపించి 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గాలి జనార్దన్ రెడ్డి గంగావతి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మళ్లీ బీజేపీలో చేరిపోయారు. అయితే.. సీబీఐ కోర్టు వెలువరించిన తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశం కూడా ఉంది. ఇకపోతే ఓఎంసీ కేసులో గాలి జనార్దన్ రెడ్డి ఇప్పటికే కొంత కాలం జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. ఓబులాపురం మైనింగ్ కేసులో విచారణ దాదాపు 13 ఏళ్లకు పైగానే సాగింది. 3,,400 డాక్యుమెంట్లను పరిశీలించి, 219 మంది సాక్ష్యులను విచారించి.. కర్ణాటక ఫారెస్ట్ ల్యాండ్స్‌లో గాలి బ్రదర్స్ మైనింగ్ తవ్వకాల వల్ల 884.13 కోట్ల రూపాయలను రాష్ట్రం నష్టపోయిందనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి సీబీఐ కోర్టు తుది తీర్పు వెల్లడించడం గమనార్హం. 2007 జూన్ 18న ఓఎంసీకి లీజులు కేటాయిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్దేశపూర్వకంగానే 'క్యాప్టివ్' అనే పదాన్ని తొలగించారని, తద్వారా అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై 2009లో డిసెంబర్ 7న తొలిసారి సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టులో స్టే రావడం, మళ్లీ డివిజన్ బెంచ్ స్టే ఎత్తివేయడం.. ఇలా పలు రకాల పిటిషన్లు వేయడంతో దాదాపు 15 ఏళ్ల పాటు విచారణ కొనసాగింది. ఐదేళ్లు దర్యాప్తునకే సమయం పట్టింది. 2009 నుంచి 2014 వరకు సీబీఐ నాలుగు ఛార్జిషీట్‌లను దాఖలు చేసింది. ఓఎంసీ వ్యవహారంలో 2011లో ఛార్జిషీట్‌ను తొలిసారి వేయగా.. 2014లో తుది ఛార్జిషీట్ తర్వాత సుదీర్ఘంగా విచారణ జరిగింది. 219 మంది సాక్షులను విచారించింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా పలు సాక్ష్యాలు, ఆధారాలను సీబీఐ సేకరించింది. అనంతపురంలోని ఓబుళాపురంలో గనుల కేటాయింపు, తవ్వకాలకు సంబంధించి అత్యాధునిక పరికరాలతో సీబీఐ ఆధారాలు సేకరించింది. అక్రమంగా తవ్వకాలు, రవాణా, ఎగుమతులు, విక్రయాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు- సీబీఐ గుర్తించింది.

ఏపీ, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై పూర్తి ఆధారాలు, సాక్ష్యాల సేకరణతో 2014లో తుది ఛార్జిషీట్ దాఖలైంది. విదేశాలకు అక్రమంగా దాదాపు 60 లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేశారని, అక్రమ బినామీ లావాదేవీలు జరిగినట్లు- గుర్తించామని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఈ కేసు విచారణలో మొత్తంగా 3337 డాక్యుమెంట్లను పరిశీలించారు. ప్రభుత్వం కేటాయించిన 68 హెక్టార్లలో కాకుండా పెద్ద ఎత్తున మైనింగ్ చేపట్టినట్లు సీబీఐ గుర్తించింది. ఈ కేసులో విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందగా.. ఏ6 శ్రీలక్ష్మిని 2022లో ఈ కేసు నుంచి తెలంగాణ హైకోర్టు డిశ్చార్జి చేసింది. మొత్తంగా ఈ కేసునుంచి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఊరట దక్కడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు. ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారన్నారు. ఈ తీర్పు అనంతరం ఆమె కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఏ తప్పూ చేయకపోయినా ఈ కేసులో నన్ను చేర్చడంపై బాధ పడ్డాను. న్యాయ వ్యవస్థ ద్వారా తనకు న్యాయం జరుగుతుందని నమ్మాను. ఈరోజు అదే జరిగింది. కానీ, ఇన్నేళ్లుగా నేను పడిన అవమానాలు, ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలినని, జైలుకు పోతానని మాటలు అంటుంటే ఎంతో బాధపడ్డాను. అలా ప్రచారం చేసినా నా జిల్లా ప్రజలు, నియోజకవర్గం ప్రజలు నాపై సంపూర్ణంగా విశ్వాసం ఉంచారు. ఎవరెన్ని మాట్లాడినా నమ్మకుండా నన్ను గెలిపిస్తూ వచ్చారు. ఇన్నేళ్లుగా నాతో పాటు ఉండి ధైర్యం చెప్పిన అందరికీ కృతజ్ఞతలని అన్నారు.

# రోడ్డుప్రమాద బాధితులకు ఊరట

మొదటిపేజీ తరువాయి..

నోటిఫికేషన్ జారీ చేసింది. రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ఈ పథకం కింద బాధితుడు ప్రమాదం జరిగిన తేదీ నుంచి ఏడు రోజుల వరకు ఏదైనా గుర్తింపు పొందిన ఆసుపత్రిలో గరిష్ఠంగా రూ.1.5 లక్షల వరకు నగదు రహిత చికిత్స పొందవచ్చు. ఈ పథకం మే 5సోమవారం నుంచే అమల్లోకి వచ్చినట్టు నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ పథకానికి 'క్యాష్‌లెస్ ట్రీ-ట్‌మెంట్ ఆఫ్ రోడ్ యాక్సిడెంట్ విక్టిమ్స్ స్కీం-2025' గా కేంద్ర ప్రభుత్వం నామకరణం చేసింది. రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం, ఎవరైనా మోటారు వాహనం వల్ల రోడ్డు ప్రమాదానికి గురైతే, ఈ పథకం కింద దేశంలోని ఏ ప్రాంతంలోనైనా వారికి ఉచిత చికిత్స లభిస్తుంది . ప్రమాద బాధితుడు ప్రభుత్వ లేదా నియమిత ఆసుపత్రులలో ఉచితంగా చికిత్స పొందవచ్చు. డబ్బు చెల్లించాల్సిన అవసరం లేదు.ఈ పథకం కింద, బాధితుడికి ప్రమాదం జరిగిన తేదీ నుంచి తదుపరి ఏడు రోజుల వరకూ గరిష్ఠంగా రూ. 1,50,000 వరకు ఉచిత చికిత్స అందుతుందని ప్రభుత్వం తెలిపింది.



# భారత్-బ్రిటన్ మధ్య వాణిజ్య ఒప్పందం

మొదటిపేజీ తరువాయి..

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేసిన మోడీ.. భారత్-బ్రిటన్ మధ్య చారిత్రాత్మక వాణిజ్య ఒప్పందం కుదరడంపై హర్షం వ్యక్తం చేశారు. భారత్-బ్రిటన్ మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం విజయవంతంగా కుదిరింది. ఈ అగ్రిమెంట్ రెండు దేశాలకు లాభాదాయకం. బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చారిత్రాత్మక మైలురాయి. ఇది మా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా పెంచుతుంది. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టు-బడి, వృద్ధి, ఉద్యోగ సృష్టి, ఆవిష్కరణలను ఉత్ప్రేరకపరుస్తుందని ప్రధాని మోడీ పేర్కొన్నారు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలతో పొత్తులను బలోపేతం చేయడం, వాణిజ్య అడ్డంకులను తగ్గించడం వారి మార్పు ప్రణాళికలో అంతర్భాగమని %ఖఖ% ప్రధాన మంత్రి స్టార్మర్ నొక్కిచెప్పారు.. ఇది మరింత స్థితిస్థాపకంగా, సురక్షితమైన ఆర్థిక వ్యవస్థను పెంపొందించే లక్ష్యంతో ఉంది. దీర్ఘకాలంగా కొనసాగుతున్న ద్వైపాక్షిక సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఇది ఒక చిరస్మరణీయ సందర్భమని, రెండు ఆర్థిక వ్యవస్థలలో వాణిజ్యం, పెట్టుబడి, ఆవిష్కరణలు, ఉద్యోగ సృష్టిని పెంపొందించడానికి ఇది సిద్ధంగా ఉందని నాయకులు ప్రశంసించారు. రెండు ప్రధాన, ఓపెన్ మార్కెట్ ఆర్థిక వ్యవస్థల మధ్య ముఖ్యమైన ఒప్పందాలు వ్యాపారాలకు కొత్త మార్గాలను సృష్టిస్తాయని, ఆర్థిక సంబంధాలను బలోపేతం చేస్తాయని, ప్రజల మధ్య బంధాలను మరింతగా పెంచుతాయని వారు నొక్కి చెప్పారు. భారతదేశం మరియు %ఖఖ% మధ్య ఆర్థిక, వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడం వారి పెరుగుతున్న బలమైన, వైవిధ్యమైన భాగస్వామ్యానికి పునాది అంశంగా ఉందని పరస్పర అవగాహనకు వచ్చారు. వస్తువులు %-% సేవలు రెండింటినీ కలిగి ఉన్న %ఖీూా% విజయవంతమైన ముగింపు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని బాగా పెంచుతుందని, ఉద్యోగ వృద్ధికి కొత్త అవకాశాలను సృష్టిస్తుందని, జీవన నాణ్యతను పెంచుతుందని, రెండు దేశాల నివాసితుల మొత్తం సంక్షేమాన్ని మెరుగుపరుస్తుందని భావిస్తున్నారు. అదనంగా, ఇది ప్రపంచ ఉత్పత్తి, సేవా అభివృద్ధిపై సహకారం కోసం ఉత్తేజకరమైన అవకాశాలను తెరుస్తుంది. %ఖీూా% భారతదేశం-%ఖఖ% సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం దృఢమైన చట్రాన్ని బలోపేతం చేస్తుందని, పెరిగిన సహకారం, ఆర్థిక శ్రేయస్సుతో గుర్తించబడిన భవిష్యత్తుకు వేదికను నిర్దేశిస్తుందని భావిస్తున్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి

**అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది**
**గత ప్రభుత్వం నిర్వాకంపైనే సీఎం మాట్లాడారు**
**ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?**
**కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా**
**కేటీఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు**

హైదరాబాద్,మే6(సాక్ష్యం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు,అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చిట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు– మాట్లాడారు .. దానికి హర్ట్ అయ్యి ఉ ంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు– వెల్లడించారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉ న్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు. పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాల్సి వస్తుందని బీఆర్ఎస్ ప్రభుత్వమే ఉద్యోగుల పదవి విరమణ వయస్సు పెంచారని గుర్తు చేశారు. మాకు ప్రభుత్వాన్ని నడిపే సత్తా ఉందో లేదో ప్రజలకి తెలుసని ఆయన అన్నారు. ఇది, ప్రభుత్వానికి ఉన్న బాధ్యతలను, ఉ ద్యోగుల సంక్షేమాన్ని గుర్తు చేస్తుందన్నారు. అందాల పోటీల గురించి మాట్లాడుతూ ఇవి అందానికి సంబంధించినవి కాదన్నారు. వ్యక్తిత్వానికి సంబంధించినవని మంత్రి చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరుతెచ్చే అందాల పోటీలను గౌరవంగా భావించడం, రాష్ట్రానికి ఉన్న ప్రత్యేకతను ప్రదర్శించడంలో సహాయపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.కవిత మాట్లాడిన అంశాలపై కూడా మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ, ఆమె బీఆర్ఎస్ స్ట్రాటజీ ప్రకారమే మాట్లాడుతుందన్నారు. బీఆర్ఎస్ నేతలెప్పుడూ మాకు ప్రత్యర్థులేనని, కులగణన, ఎస్సీ వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం సామాజిక న్యాయం చేయడం లేదంటే ఎవరైనా నమ్ముతారా అని ప్రశ్నించారు. దీంతోపాటు– స్మితా సబర్వాల్ పై మాకు ఎలాంటి కక్ష్య లేదన్నారు. మాకు అయినా, అధికారులకు అయినా కొన్ని నిబంధనలు ఉంటాయన్నారు. అందాల పోటీల ఖర్చుకు, ఉద్యోగస్థుల సమస్యకు ఏంటి సంబంధమని ప్రశ్నించారు. తెలంగాణ గురించి అనేక మందికి తెలియజేయాలనేదే సీఎం ఉ ద్దేశమని, ఈ క్రమంలో అందా పోటీల గురించి ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాష్ట్రాన్ని దివాళా తీయించింది కేసీఆర్ అని.. దాని నుంచి బయట పడేసే పని మేము చేస్తున్నామని శ్రీధర్ బాబు అన్నారు. సెక్రటేరియట్ హోం ఐతే.. వాళ్ళు ఉండేది ఫార్మ్ హౌసా..? ఉద్యోగస్తులు మా సోదరులు.. మా మిత్రులే. ఆలస్యం అయినా.. అన్ని సమస్యలు పరిష్కారం చేస్తాం. తెలంగాణ లోనే కాదు..దేశ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితి ఇబ్బందికరంగా ఉంది. అయినా.. వనరులు పెంచి.. నిధులు తెచ్చే పనిలో ఉన్నాం. లక్ష కోట్లు తెచ్చి కాళేశ్వరంలోనే పెట్టారు కేసీఆర్. అప్పులు.. చెప్పకపోతే ప్రజలకు తెలియాలి కదా.మేము యువతకు ఉ ద్యోగాలు ఇవ్వాలని ఆలోచనతో ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. మవోయిస్టుల ఎన్‌కౌంటర్లపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. మావోయిస్టులతో మా కుటుంబానికి అన్యాయం జరిగింది. కానీ ఇంకో కుటుంబానికి అన్యాయం జరగొద్దనేది మా ఆలోచన. శాంతి చర్చలు కోరడం తప్పు కాదు. మా ప్రభుత్వమే గతంలో మావోయిస్టుల తో చర్చ చేసిందని గుర్తు చేశారు.

# ఆర్టీసీ సమ్మె వాయిదా

మొదటిపేజీ తరువాయి..

కలిగించవద్దని కోరారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగు తుందని చెప్పారు. కమిటీ– ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి ప్రభుత్వంతో సుదీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే



కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మెను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడించారు. నేటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉ ద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటు–న్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు– సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడించారు. సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు– పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యులర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రి–టైర్డ్ ఉ ద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు– తెలిపారు. అలాగే 2019 లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, ప్రభుత్వంలో ఆర్టీసీ కార్మికుల విలీనం చేయాలని కోరినట్లు– వెల్లడించారు. తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.



# రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

మొదటిపేజీ తరువాయి..

పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉ న్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ–ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కపక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉ న్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు– ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పు లెక్కల్ని గందరగోళంగా మార్చుతున్నారని, ఒకసారి 6 లక్షల కోట్లు–, తర్వాత 8.29 లక్షల కోట్లు– అన్నారు అంటూ లెక్కల్లో అస్పష్టత ఉ న్నదని చెప్పారు. రైతుబంధు, విద్యుత్ సరఫరా, నీటి కొరత వంటి అంశాల్లో కేసీఆర్ హయాంలో స్థిరత ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొంది. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు వారినే ప్రజల ముందుకు విలన్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కేటీ–ఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన కేసీఆర్ పాలన తరువాత ఇప్పుడు విపరీత పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజలు ఈ పరిస్థితిని గమనిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ సిద్ధం

మొదటిపేజీ తరువాయి..

సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మిస్ వర్లడ్ సీఈవో జూలియా, మిస్ఇండియా వరల్డ్ నందిని గుప్తా, పటేల్ రమేశ్ రెడ్డి, జయేశ్ రంజన్, సోనూసూద్ తదితరులు పాల్గొని మాట్లాడారు. తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు జరగడం రాష్ట్రానికి గర్వకారణమని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. ఈ పోటీల కోసం వస్తున్న ప్రతి ఒక్కరికీ గొప్ప అనుభూతిని పంచేలా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. మిస్ వరల్డ్ గ్లోబల్ యూనిట్‌కి వేదిక అన్న ఆయన.. మన రాష్ట్ర సంప్రదాయం, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటేందుకు ఇదో చక్కని అవకాశమన్నారు. పర్యాటకశాఖ కార్యదర్శి జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. తెలంగాణ ఆహారం, సంస్కృతి,



పర్యాటకాన్ని ప్రపంచానికి చాటేందుకు ఈ పోటీలు దోహదం చేయనున్నాయన్నారు. విదేశీ పర్యాటకులను ఆకట్టుకొనేందుకు ఇదో మంచి అవకాశం. అందరం కలిసి ఈ పోటీలను విజయవంతం చేయాలి. వీవీఐపీల కోసమే అందాల పోటీలు అనే అభిప్రాయం లేకుండా సామాన్యులు సైతం హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తున్నాం. ఈ పోటీలను తిలకించాలనే ఆసక్తి ఉన్నవారు పర్యాటక శాఖ అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలని జయేశ్ రంజన్ సూచించారు.ఇండియా మిస్ వరల్డ్ 2025 పోటీలకు ప్రాతినిథ్యం వహిస్తున్న మిస్ ఇండియా నందిని గుప్తా తనను హైదరాబాద్ బిర్యానీ, ఇరానీ చాయ్ కట్టి పడేశాయని తెలిపారు. తనకు తెలంగాణ ఎంతగానో నచ్చిందని, ఇక్కడ గొప్ప చరిత్ర ఉందని




కొనియాడారు. కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీతో ఫాస్ట్ గా డెవలప్ అవుతున్న సిటీ–హైదరాబాద్ అని పేర్కొన్నారు. మిస్ వరల్డ్ పోటీల కోసం వచ్చిన నందిని గుప్తా.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను గురించి తెలుసుకుని సంబురపడ్డారు. ఇప్పటికే తెలంగాణలోని పలు చారిత్రక కట్టడాలు, ఆలయాలు, పర్యాటక స్థలాలను సందర్శించారు. పోచంపల్లి హ్యాండ్లూమ్స్ తనకు ఎంతో నచ్చాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. యాంగస్ట్ స్టేట్ అయినా కూడా ఇక్కడ హాస్పటాలిటీ బాగుందని కొనియాడారు. 'అందరికీ నమస్కారం.. తెలంగాణకు తప్పకుండా రండి..' అంటూ తెలుగులో మాట్లాడారు నందిని గుప్తా. తెలంగాణ గురించి మాట్లాడిన ప్రతిసారి తనకు గొప్ప అనుభూతి కలుగుతుందని మిస్ ఇండియా నందిని గుప్తా అన్నారు. ఇక్కడి సంస్కృతి, అభివృద్ధి ఎంతో గొప్పగా ఉంటాయన్నారు. హైదరాబాద్ ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతోందన్న ఈ అందాల భామ.. ఇక్కడి ప్రజలు ప్రేమను పంచుతున్నారన్నారు. హైదరాబాదీ బిర్యానీ నుంచి ఇరానీ చాయ్ వరకు ఆహారం అద్భుతంగా ఉటుందని చెప్పారు. పోటీ–ల్లో పాల్గొనే ప్రతి యువతి ఒక గొప్ప లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారని చెప్పారు.

# కాంగ్రెస్ ఖేల్ ఖతం.. దుకాణం బంద్

మొదటిపేజీ తరువాయి..

వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్, ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకరటింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు– గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండించారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ రెడ్డి మాట్టాడుతూ.. తెలంగాణ దివాళా తీసిందని.. బయట ఒక్క రూపాయి అప్పు పుట్టడం లేదన్నారు. తెలంగాణ ప్రతినిధులను దొంగలు చూసినట్లు– చూస్తున్నారని.. తనను కోసినా ఒక్క రూపాయి కూడా ఎక్కువ రాదన్నారు. వచ్చే ఆధాయం మొత్తం ఉద్యోగుల జీతాలు, సంక్షేమ పథకాలు, పించన్లకే సరిపోతుందని తేల్చి చెప్పారు. అయితే, సిఎం మాటలు తీవ్ర దుమారం






ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు. తెలంగాణ దివాళా తసిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బిజెపి ఎంపి ఈటల రాజేందర్ ఫైరయ్యారు. దీవాళా తీసింది తెలంగాణ కాదు.. కాంగ్రెస్ దివాళ తీసిందని ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి తాను సిఎం అని మర్చిపోయి మాట్లాడుతున్నారని ఈటల విమర్శించారు. నెలకు దాదాపు రూ.20 వేల కోట్ల ఆదాయం వస్తుంటే.. దివాళ తీసిందని ఎలా అంటారని మండిపడ్డారు. తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. ఇప్పటికీ దేశంలోనే తెలంగాణ ధనిక రాష్ట్రమని ఆయన అన్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది లేదని కాంగ్రెస్ నాయకులు దోచుకుంటు–న్నారని ఆరోపించారు. హామీలు ఇచ్చినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెల్వదా? అంటూ ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ, సోనియా గాంధీ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణకు శనిలా దాపురించిందని విమర్శించారు. కాగా, ప్రభుత్వ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మెకు సిద్ధమవుతున్న క్రమంలో రేవంత్ రేపుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి.హైదరాబాద్: తెలంగాణ ఎన్నడూ పేద రాష్ట్రం కాదని.. నాయకులు వెనుకబడేసిన ప్రాంతమని భాజపా ఎంపీ ఈటల రాజేందర్ (ఊశషశశె శి.శస) అన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే ఈ ప్రాంతంలో రైల్వే, విద్యుత్, –టె–లిఫోన్ సౌకర్యాలు ఉన్నాయని చెప్పారు. ఒక వ్యక్తిని, ఒక పార్టీని దోషిగా నిలబెట్టేందుకు తెలంగాణను దివాలా రాష్ట్రంగా చూపొద్దన్నారు. సోమవారం ఓ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యల నేపథ్యంలో ఈటల ఈ విధంగా స్పందించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 'తెలంగాణ దివాలా తీసిన రాష్ట్రమని సీఎం రేవంత్ పేర్కొనడం సరికాదు. ధాన్యం దిగుబడి, జీఎస్‌డీపీ, వృద్ధిరేటు–, అత్యధిక బడ్జెట్‌స్థాయి వంటి అంశాల్లో అగ్రస్థానంలో ఉంది. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని సీఎం ధ్వంసం చేస్తున్నారు. కొత్త రాష్ట్రమే అయినా తడబాటు– లేకుండా గొప్పగా పురోగమిస్తున్నామని గతంలోనే చెప్పాను. 2014లోనే తెలంగాణ సొంత పన్నుల ఆదాయం రూ.29వేల కోట్లు–. ఏటా రూ.5వేల కోట్ల నుంచి రూ.10వేల కోట్ల ఆదాయం పెరిగేది. 2023–24లో రూ.1.19లక్షల కోట్ల ఆదాయం రాష్ట్రానికి వచ్చింది. పన్నేతర ఆదాయం కూడా 2014లోనే రూ.6వేల కోట్లు–.. 2023–24లో రూ.20వేల కోట్లు– ఉంది. కేంద్రం పంపిణీ చేసే పన్నుల ఆదాయం కూడా క్రమంగా పెరుగుతోందని ఈటల రాజేందర్ వివరించారు.

# నగరంలో మరోమారు హైడ్రా దాడులు

**గచ్చిబౌలీ సంధ్యా కన్వెన్షన్‌లో కూల్చివేతలు**
**మైలార్‌దేవ్‌పల్లిలోనూ ఆక్రమణల తొలగింపు**

హైదరాబాద్,మే6(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో హైడ్రా మరోసారి భారీగా కూల్చివేతలను చేపట్టింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని మినీ హాల్, ఫుడ్ కోర్ట్స్‌తో పాటు– అనేక అనుమతులు లేని నిర్మాణాలను తొలగించారు. ఉదయం నుంచే మూడు భారీ బుల్డోజర్ల సహాయంతో కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అనుమతించలేదు. ఈ కూల్చివేతలు ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ– లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులు, రెస్టారెంట్లు–, ఫుడ్ కోర్టులు వంటి కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు ప్లాట్ యజమానులు తమ స్థలాలు కనబడకుండా అక్రమ నిర్మాణాలు చేసినట్టు– ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వంటగదులు, రెస్ట్‌రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలన్నీ హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అంతే కాకుండా, జీ ప్లస్ 2 అంతస్థుల్లో నిర్మించిన మూడు ఐరన్ షెడ్లు కూడా తొలగించబడ్డాయి. అదనంగా లేఅవుట్‌ను ఆక్రమించి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా అధికారులు తొలగించారు. నగర శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటు–న్నట్లు– అధికారులు పేర్కొన్నారు. శాసనానుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇకపోతే రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో కూడా కూల్చివేతలు చేపట్టింది . స్థానిక ఇందిరా గాంధీ సొసైటీలో ఆక్రమణలను తొలగించారు హైడ్రా అధికారులు. రోడ్డును ఆక్రమించి ప్రహరీగోడ నిర్మించటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని హైడ్రకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు అధికారులు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.ప్రహరీగోడ నిర్మించిన స్థలం తమదే అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు. దీంతో ఘటనాస్థలం దగ్గర ఉద్రిక్తత నెలకొంది.

इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD
గాయత్రినగర్-మల్కాజ్‌గిరి బ్రాంచ్
42-482/53/A, సీతారామ నిలయం, గాయత్రినగర్ లేన్
రాధిక థియేటర్ పక్కన, మౌలాలి
సవరణ
M/s. ఎలక్ట్రో వేవ్ టెక్నాలజీస్ వేలం నోటీసుకు సంబంధించి గాయత్రి నగర్ బ్రాంచ్, 26.04.2025న ది సౌత్ ఇండియా టైమ్స్ + సాక్ష్యంలో ప్రచురించబడిన స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకపు నోటీసు సవరణ, రిజర్వ్ ధర రూ. 68,00,000.00 (రూపాయలు అరవై ఎనిమిది లక్షలు మాత్రమే) కు బదులుగా రూ. 50,40,000.00 (రూపాయలు యాభై లక్షల నలభై వేలు మాత్రమే) మరియు EMD రూ. 6,80,000.00 (రూపాయలు ఆరు లక్షల ఎనభై వేలు మాత్రమే) కు బదులుగా రూ. 5,04,000.00 (రూపాయలు ఐదు లక్షల నాలుగు వేలు మాత్రమే) అని చదువుకోగలరు మరియు ప్రాపర్టీ ఐడి నం. IDIB50035178866. 21.04.2025 తేదీ నాటి వేలం నోటీసులోని ఇతర వివరాల్లో ఎలాంటి మార్పు లేదు.
తేది: 06-05-2025
సం/- అధీకృత అధికారి

## ఎల్వీఆర్ ఆర్మూర్లో అగ్రస్థాయిగా నిలవాలి

ఆర్మూర్ సాక్ష్యం న్యూస్ :
ఎల్ వి ఆర్ షాపింగ్ మాల్ ఆర్మూర్ పట్టణంలో అగ్రస్థాయిలో నిలవాలని సినీ తార నేహా శెట్టి అభివర్ణించారు. మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని మామిడిపల్లి చౌరస్తా వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్వి ఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి ఆమె హాజరై మాట్లాడారు. ముందుగా



జనసాంద్రంగా మారిన షాపింగ్ మాల్ ముందు ఉన్న ప్రజానీకానికి అభివాదం చేసిన ఆమె ప్రజలందరూ బాగున్నారా అని ప్రజలను పలకరించారు. షాపింగ్ మాల్ లో ఏర్పాటుచేసిన జ్యోతి ప్రజ్వలన గావించి మాల్ అంతట కలియతిరి గారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఎల్వీఆర్ యాజమాన్యం తమ కుటుంబం వంటి వారిని, వారితో తనకు అనేక సంవత్సరాలుగా అనుబంధం ఉందని అన్నారు. ఇంతకుముందు నిర్మల్ పట్టణ కేంద్రంలో తానే షాపింగ్ మాల్ ప్రారంభించానని అది దినదిన అభివృద్ధి చెందిందని, అలాగే ఆర్మూర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్వీఆర్ మాల్ కూడా దినదినాభివృద్ధి చెందాలని ఆమె ఆకాంక్షించారు. సామాన్య ప్రజానీకానికి అందుబాటులో ఉండే ధరలతో ఎల్వీఆర్ యాజమాన్యం ప్రజలకు సేవలు అందిస్తున్నారని ఆమె అన్నారు. పట్టణ ప్రజలంతా సకుటుంబ సమేతంగా వచ్చి ఎల్వీఆర్ మాల్ లో కొనుగోలు చేయాలని ఆమె కోరారు. స్థానిక ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి కూడా హాజరై జ్యోతి ప్రజలను గావించ గా ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేశ్వర్ రెడ్డి లా తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ బి చిన్నా కూడా హాజరై ఎల్వీఆర్ మాల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు.

## వడగండ్లతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

### మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు

ఖానాపురం మే6 (సాక్ష్యం న్యూస్ ) :
పాకాల ఆయకట్టు కింద వడగండ్ల వానకు నష్టపోయిన వరి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఖానాపురం మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు ,బీఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్యలు డిమాండ్ చేశారు. వరంగల్ జిల్లా ఖానాపురం మండల కేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వరి పంట నష్టపోయి రైతులను స్థానిక ఎమ్మెల్యే ఏసీ కార్లలో తిరుగుతూ ఫంక్షన్ లకు హాజరవుతున్నారు కానీ రైతుల పొలాలను పరిశీలించేందుకు సమయం కేటాయించడం లేదని విమర్శించారు. స్థానిక అధికార పార్టీ నాయకులు కనీసం రైతులను



పరామర్శించి రైతులను ఓదార్చే పరిస్థితి లేకుండా సొంత వ్యాపారాలను చూసుకుంటున్నారన్నారు. కొద్దిరోజుల క్రితం స్థానిక రైతు వేదికలో జరిగిన భూ భారతి సదస్సు కు హజరైన కలెక్టర్ కి జరిగిన నష్టాన్ని నివేదిక ద్వారా ఇవ్వడానికి వెళ్తుంటే పోలీసుల పహారాలో బీఆర్ ఎస్ నాయకులను నిర్భందం చేశారని తెలిపారు. అదే వేదికపై స్థానిక ఎమ్మెల్యే పంట నష్టం సర్వే చేయించి రైతులందరికీ పంట నష్ట పరిహారం ఇస్తానని చెప్పి రైతులచే చప్పట్లు కొట్టించుకున్నాడని. నేటి వరకు ఒక ఎకరా కూడా సర్వే చేయకుండా కాలయాపన చేశారని విమర్శించారు. పది రోజులలో రెండు పెద్ద వర్షాలు పడి రైతులు ఆగమాగం అవుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రలో ఉందని దుయ్యబట్టారు. పంట చేతికొచ్చిన పొలాలలో నీరుచేరి కోతకు వీలు గాని సందర్భంలో రైతులను ఓదార్చని స్థానిక కాంగ్రెస్ నాయకత్వం రైతులను నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గతంలో మా ప్రభుత్వ హయాంలో అధిక వర్షాలు పడడం వల్ల పంట నష్టపోయిన రైతులను ఓదార్చి మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రతి గ్రామాన్ని సందర్శించి 15 రకాల పంటలకు 9 కోట్ల రూపాయలను పంట నష్టపరిహారం కింద రైతులకు చెక్ ల ద్వారా అందించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ నాయకత్వానికి రైతులపై ప్రేమ ఉంటే పాకాల వాగు పై ఉన్నటువంటి బ్రిడ్జి నుండి మంగళవారిపేట బ్రిడ్జి వరకు పంటను పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ప్రభుత్వం చేత ఎకరా ఒక్కంటికి 25 వేల రూపాయలు రైతు ఖాతాలో వేయించాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు నష్టం పరిహారం అందిస్తారో - బ్రోకర్ హామీలకు కేరాఫ్ అడ్రసుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని చెప్పుకుంటారో వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. పంట నష్టపరిహారం ఇవ్వకుండా రైతుబంధు ఇవ్వకుండా సరైన ధాన్యం పండక రైతులు అల్లాడుతుంటే వారిని కక్షగట్టి వేధించడం మా పార్టీ తరఫున ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె. మౌలానా బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరే సుధాకర్, భూష అశోక్ సొసైటీ మాజీ డైరెక్టర్ ఆబోతు అశోక్, బోడ పూలు, బంధారపు శ్రీనివాస్, నాగరాజు, రామస్వామి, వల్లెపు రాములు, కోరే రాము, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్లపై జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,మే6(సాక్ష్యం): రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు న్యాయమూర్తి కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఓబీసీ రిజర్వేషన్లపై వాదనల సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్లపై జరిగిన వాదనల సందర్భంగా పలు వ్యాఖ్యలు చేశారు. సామాజికంగా, రాజకీయంగా వెనకబడిన వర్గాల (ఓబీసీ) రిజర్వేషన్ల గురించి సీనియర్ అడ్వకేట్ గోపాల్ శంకరనారాయణనన్ వాదిస్తున్న సందర్భంలో జస్టిస్ సూర్యకాంత్ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లు రైలు భోగీ లాంటివి. సీట్లు దొరికించుకున్న వాళ్లు మరొకరిని రానివ్వరని జస్టిస్ సూర్యకాంత్ అన్నారు. మహారాష్ట్రలో రాజకీయంగా వెనకబడ్డారా లేదా నిర్ధారించకుండా బంతియా కమిషన్ ఓబీసీలకు రిజర్వేషన్ ఇచ్చిందని అడ్వకేట్ శంకరనారాయణన్ వాదించారు. ఈ సందర్భంగా.. రైలు భోగీలో సీటు- దొరికిన వారు మరొకరికి సీటు ఇవ్వడానికి ఇష్టపడరని, ఇండియాలో కూడా రిజర్వేషన్ సిస్టం ఇలాగే ఉందని అన్నారు. జస్టిస్ సూర్యకాంత్ నవంబర్ 24 నుంచి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. మే 14 నుంచి జస్టిస్ గవాయ్ సీజేఐ గా బాధ్యతలు స్వీకరిస్తారు. ఆయన పదవీ విరమణ తర్వాత జస్టిస్ సూర్యకాంత్ తదుపరి సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్నారు. మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికలు 2016-17 నుంచి ఇప్పటి వరకు జరగలేదు. కారణం ఓబీసీ కోటా రిజర్వేషన్లపై కేసు నడుస్తుండటమే. అయితే మహారాష్ట్రలో ఓబీసీ కోటాను 27 శాతం అమలు చేయాలని అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కమిషన్ వేయాలని, రిజర్వన్ల కోటా 50 శాతం మించరాదని అప్పట్లో సుప్రీం కోర్టు ఆదేశించింది.

# కలెక్షన్ బాబుకు కాకపోతే..! కలెక్టర్‌కు చెప్పుకో..?

## ఒక్కొక్క రేషన్ దుకాణం నుండి నెలకు రూ.2వేలు వసూలు..?



- బేస్తవారిపేట నుండి హైవే ద్వారా కాకినాడ పోర్టుకు రేషన్ బియ్యం..?
- ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే..!ఆత్మ పరిశీలన చేసుకోవాలి..?
- అక్రమార్కుల పై 6ఎ సెక్షన్ కేసులతో సరి..?
- పీడీయాక్ట్ నమోదు చేయకుండా మీనమేషాలు..?
- అవకాశం ఉన్నా పట్టించుకోని అధికారులు..?
- ఇదే అలుసుగా తీసుకుంటున్న అక్రమార్కులు..?
- పలుచోట్ల లంచాల మత్తులో మునిగి తేలుతున్న పౌర సరఫరాల శాఖ..?
- ప్రకాశంజిల్లాలో నిద్రావస్థలో పలు శాఖల నిఘా వ్యవస్థలు..?

ప్రకాశంజిల్లా బ్యూరో ఇంచార్జ్, సాక్ష్యం:

### సెక్షన్ 6ఎ కింద కేసులు....

రూ.కోట్లు గడిస్తున్న అక్రమార్కులు కేసులకు కూడా భయపడటం లేదు.చౌక బియ్యం అక్రమ రవాణాను అరికట్టేందుకు అధికారులు ప్రయోగిస్తున్న 6ఎ కేసులు పెద్దగా ప్రయోజనం ఇవ్వకపోవడమే ఇందుకు ప్రధాన కారణంగా కనిపిస్తోంది.అక్రమంగా తరలిస్తున్న బియ్యాన్ని పట్టుకున్న అధికారులు, టాస్క్‌ఫోర్సు పోలీసులు..వారి పై అత్యవసర సరుకుల చట్టం 1955లోని 6ఎ సెక్షన్ కింద కేసులు నమోదు చేస్తున్నారు.
ఈ సెక్షన్ కింద శిక్షలు స్వల్పంగా ఉండడంతో యథేచ్ఛగా తమ దందాను కొనసాగిస్తున్నారు.ఇప్పటివరకు జిల్లాలో సుమారు 150 మంది పై 6ఎ కేసులు నమోదు చేసి 25,078 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.
పట్టుకున్న బియ్యం భారీమొత్తంలో ఉంటే పౌరసరఫరాల గోదాముకు,తక్కువ మొత్తం ఉంటే సమీపంలోని రేషన్ దుకాణాలకు అప్పగించి ప్రజలకు పంపిణీ చేస్తున్నారు.స్వాదీనం చేసుకున్న వాహనాలను న్యాయస్థానాలకు అప్పగిస్తున్నారు.

### శిక్షలు ఇలా ..?

రేషన్ బియ్యం అక్రమ వ్యాపారుల పై అత్యవసర సరుకుల చట్టంలోని 6ఎ సెక్షన్ కింద కేసు నమోదు చేస్తున్నారు.చట్టంలో ఈ సెక్షన్ కింద అక్రమార్కుల పై జరిమానా,శిక్షలను నిర్దేశిస్తోంది.మొదటిసారి అక్రమంగా సరుకులు తరలిస్తే వారికి మూడు నెలల నుంచి ఏడేళ్ల వరకు శిక్ష విధించే అవకాశం ఉంది. జైలు శిక్షతో పాటు జరిమానా విధించవచ్చు. రెండోసారి పట్టుబడితే ఆరు నెలల నుంచి ఏడేళ్ల వరకు జైలు శిక్ష విధించడంతో పాటు జరిమానా విధించవచ్చు.అక్రమ వ్యాపారానికి అవకాశం కల్పించిన,ప్రేరేపించినా శిక్షించే అవకాశం ఉంది. పట్టుబడిన సరుకును సక్రమమే అంటూ లెక్కలు చేపించే ప్రయత్నం చేసిన వారికి సాధరణ శిక్ష ఉంటుంది.రైస్‌మిల్లర్లు రేషన్ బియ్యాన్ని అక్రమంగా కొనుగోలు చేసిన కస్టమ్ రైస్‌కు తరలించినట్టు రుజువైన పక్షంలో ఐదేళ్ల జైలు శిక్ష విధించే అవకాశం ఉంది.

### చాకచక్యంగా..


భారీ ఎత్తున బియ్యం పట్టుబడిన సమయంలో అక్రమార్కులు కోర్టును ఆశ్రయిస్తున్నారు. అధికారులు పట్టుకున్న బియ్యం రేషన్‌వి కాదంటూ వాదిస్తున్నారు.రేషన్ బియ్యానికి,సాధారణ బియ్యానికి తేడా లేకపోవడంతో అధికారులు కోర్టులో రేషన్ బియ్యాన్ని నిరూపించలేకపోతున్నారు. ఫలితంగా అక్రమార్కులు కేసుల నుంచి బయటపడి మళ్లీ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. వ్యాపారులు బియ్యం తరలింపునకు ఉపయోగించే వాహనాలను తమ పేరు పై లేకుండా జాగ్రత్త పడుతున్నారు.వాహనాలను పట్టుకున్న సమయంలో వాహనదారులు తాము రవాణా చేస్తున్నవి రేషన్ బియ్యం అనే విషయం తెలియదంటూ బుకాయిస్తున్నారు.ఇటీవల వాహనాలను కస్టడిలో పెట్టుకోవడానికి పోలీసు స్టేషన్‌లో స్థలం లేదంటూ పోలీసులు సైతం వాటిని స్వాదీనం చేసుకోవడానికి ముందుకు రావడం లేదు. వాహనదారులకు ముప్పేమి లేకపోవడంతో వాహనదారుడికి అదనపు ప్రతిఫలం అందుతోంది.

### వ్యాపారంగా మారిన దందా...

జిల్లాలో కొందరు రేషన్ బియ్యం దందాను ఒక వ్యాపారంగా మార్చుకున్నారు.లబ్ధిదారుల నుంచి ఉచిత బియ్యం సేకరణకు అక్రమార్కులు గ్రామాల్లో ఏకంగా కలెక్షన్ బాబు ఏజెంట్లనే నియమించుకుంటున్నారు.సేకరించిన బియ్యాన్ని రహస్య ప్రాంతాల్లో నిల్వచేసి అదనుచూసి పోలీసులు,పౌరసరఫరాల అధికారుల కళ్లు కప్పి లారీలు,వ్యాన్లలో తరలిస్తున్నారు.కాకినాడలో మన బియ్యానికి మంచి డిమాండ్ ఉంది.రూ.39నుంచి రూ.55 వరకు ధర పలుకుతోంది.జిల్లాలోని గ్రామాలు, పట్టణాల్లో రేషన్‌కార్డుదారుల నుంచి కిలోకు రూ.10కు కొని లారీలకు లారీలు రాత్రికి రాత్రే బేస్తవారిపేట వద్దకు చేర్చి హైవే హద్దుగా చేసుకొని అక్కడినుండి నేరుగా కాకినాడ పోర్టుకు చేర్చుగా సముద్ర మార్గం గుండా ప్రకాశంజిల్లా రేషన్ బియ్యం సరిహద్దులు దాటిస్తున్నారు.ఒక లారీ లోడు బియ్యాన్ని ఆవతల వైపు దాటిస్తే రూ.7 లక్షలు వచ్చినట్లే.పెద్ద మొత్తంలో జేబులు నిండుతుండడంతో వారు దీనిని బంగారు గుడ్లు పెట్టే బాతులా భావిస్తున్నారు.

### కోసమేరుపు :-

ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ అధికార యంత్రాంగం స్పందించి కోరలు చాచిన రేషన్ బియ్యం దందా పై పలు శాఖల నిఘా వ్యవస్థలతో సంపూర్ణంగా పిడిఎస్ రేషన్ బియ్యం లబ్ధిదారులకు న్యాయపరంగా అందేలా తగు చర్యలు తీసుకోవాలంటూ జిల్లా యంత్రాంగాన్ని జిల్లా ప్రజలు కోరుతున్నారు.



ప్రకాశంజిల్లాలో రేషన్ బియ్యం దందా జోరుగా సాగుతోంది.జిల్లాలో ప్రతీరోజు ఏదో ఒక చోట రేషన్ బియ్యం పట్టివేత జరుగుతూనే ఉంది. పౌరసరఫరాల శాఖ అధికారులు,పోలీసులు వలవేసి పట్టుకుంటున్నా..ఉచిత బియ్యం అక్రమ రవాణా మాత్రం ఆగడం లేదు.తమకు పడే శిక్ష తక్కువగా ఉండడంతో ఉచిత బియ్యం అక్రమ రవాణాదారులు అంతకంతకూ చెలరేగిపోతున్నారు.నిర్భయంగా బియ్యాన్ని పక్కదారి పట్టించి ఎక్కువ ధరకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు.రేషన్ బియ్యం అక్రమ రవాణాను ఇంతగా పట్టుకుంటున్నా ఎందుకు ఆగడం లేదు..? పైగా ఎందుకు పెరుగుతోంది..? ఇందుకు కారణం శిక్షలంటే భయం లేకనా..? కాదు..? పెట్టే కేసులు బలహీనంగా ఉండడం..!పడే శిక్షలు తక్కువ ఉండడం ప్రధాన కారణం..?




## 2025 మే 10, 11 తేదీలలో జరిగే ఐలు రాష్ట్రస్థాయి శిక్షణ శిబిరాలను జయప్రదం చేయండి

### ఐలు జిల్లా నాయకులు గాజుల రవీందర్

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యతను పెంపొందించుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో మే 10, 11 తేదీలలో మంచిర్యాలలో నిర్వహించే రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులకు న్యాయవాదులు హాజరై జయప్రదం చేయాలని ఐలు జనగామ జిల్లా నాయకులు గాజుల రవీందర్ తెలిపారు. దివి: 06-05-2025 మంగళవారం రోజున ఐలు రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతుల కరపత్రాలను జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయవాదులు ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్బంగా ఐలు జనగామ నాయకులు గాజుల రవీందర్ పాల్గొని మాట్లాడుతూ న్యాయవాదులు తమ వృత్తి నైపుణ్యతను పెంపోందిచుకోవాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) ఆధ్వర్యంలో మే 10, 11 తేదీలలో మంచిర్యాలలో రాష్ట్ర స్థాయి శిక్షణ శిబిరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ శిక్షణ తరగతులలో న్యాయవృత్తిలో ఉన్న న్యాయవాదులకు చాలా ముఖ్యమైనటువంటి అంశాలైన ఎలక్ట్రానిక్ ఎవిడెన్స్, ఆర్ట్ ఆఫ్ క్రాస్ ఎగ్జామినేషన్, ప్లీడింగ్ అండ్ డ్రాఫ్టింగ్స్, నూతన చట్టాలపై అవగాహన తరగతులు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు.



నిరంతరం కేసుల పరిష్కారం కోసమే కాకుండా వృత్తికి సంబంధించి అధ్యయనం, సమాజ అధ్యయనం కూడా ముఖ్యమే అని తెలిపారు. ప్రధానంగా ఈ వృత్తిలో ఉన్న యువ న్యాయవాదులకు ఈ శిక్షణ తరగతులు ఎంతో ఉపయోగంగా ఉంటుందని అన్నారు. నేర్చుకోవాలని తపన, వృత్తిపట్ల గౌరవం, వృత్తిలో రానించాలనుకునే న్యాయవాదులందరికి ఇది ఒక చక్కటి అవకాశం. రోజురోజుకు టెక్నాలజీ అభివృద్ధి, ఆర్టిపిషల్ ఇంటలిజెన్స్ మన ముందుకు వేగంగా వస్తుందని, దీనిని అర్థం చేసుకోవాలన్న, అదిగమించాలన్న మనకు ఇలాంటి శిక్షణ తరగతులు చాలా అత్యవసరమని తెలిపారు. న్యాయపరమైన సమస్యలను ఆదిగమించాలంటే న్యాయవాదులు ఇలాంటి శిక్షణ తరగతులకు వచ్చే ప్రయత్నం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐలు నాయకులు దండబోయిన యుగేందర్, అశోక్ వర్ధన్ రెడ్డి, బద్రీనాథ్, బిట్ల గణేష్ లతోపాటు న్యాయవాదులు వై. బిక్షపతి, సిహెచ్. చంద్రశేఖర్, జి. అమృత రావు, బి. మధుసూదన్, ఎండి. జమాల్ షరీఫ్, జి. నర్సింహులు, యు. ప్రశాంత్, రవి, జి. కవిత, రేఖ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన శివగంగా ఫ్రెండ్స్ అసోసియేషన్, హనుమాన్ టెక్డ్ కాలనీవాసులు

మచ్చ బొల్లారం మే 6 (సాక్ష్యం న్యూస్):
మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ శ్రీ శివగంగ ఫ్రెండ్స్ అసోసియేషన్, హనుమాన్ టెకుడి కాలనీవాసులు మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కలిసి కాలనీ సమస్యలను ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. కాలనీలో విద్యుత్ లోవోల్టేజ్ సమస్య సింగిల్ ఫేజ్ టు త్రి ఫేస్ గా



మార్చాలని, అంతర్గత రోడ్ల మరమ్మతులు చేయించాలని, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే కు విన్నవించగా వెంటనే ఎమ్మెల్యే సంబంధిత అధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు డోలీ రమేష్, కాలనీ అధ్యక్షుడు బి.కే. శ్రీనివాస్, స్వరూప రాణి, శ్రీనివాస్, అనిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ కాలనీ సమస్యలు విని త్వరలో పరిష్కారం చేస్తానని తెలిపిన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని వావిలాల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం రోజున పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా పరిశీలించి, వారి నుంచి నేరుగా సమాచారం తెలుసుకున్నారు..ఈ తనిఖీ సమయంలో అక్కడ ఉ



న్న రైతులు ఎమ్మెల్యే గారికి తమ సమస్యలను తెలియజేశారు. ముఖ్యంగా, ధాన్యం కొనుగోలు ప్రక్రియ ఆలస్యం అవుతున్నదని, మిల్లులకు ధాన్యం తరలించడానికి అవసరమైన లారీలు అందుబాటులో లేవని వారు చెప్పారు. దీనిపై స్పందించిన శ్రీమతి యశస్విని రెడ్డి తక్షణమే జిల్లా కలెక్టర్ రిజ్వాన్ పాషా గారితో ఫోన్ ద్వారా మాట్లాడి పరిస్థితిని వివరించారు. వెంటనే తగిన చర్యలు తీసుకుని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి మాట్లాడుతూ..రైతుల కష్టం వృథా కాకూడదు. ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. లాజిస్టిక్స్ సమస్యల వల్ల రైతులు ఇబ్బంది పడకూడదు. అందుకే నేను వ్యక్తిగతంగా కలెక్టర్ గారితో మాట్లాడి, సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నాను. వర్షాల పరిస్థితి దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలి. ధాన్యాన్ని తడి కాకుండా కాపాడుకోవడం అవసరం. కొనుగోలు కేంద్రాల్లో సౌకర్యాలు మెరుగ్గా ఉండేలా అధికారులను ఆదేశించాను అని అన్నారు.అధికారులను ఆలస్యం లేకుండా, ఖచ్చితమైన పద్ధతిలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. రైతులు ఎటువంటి అవినీతిని సహించవద్దని, ఏదైనా సమస్య ఎదురైతే తాను నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు.ప్రజా ప్రతినిధిగా ప్రజల పక్షాన నిలబడతానని వారు హామీ ఇచ్చారు.

## ఆర్టీసీ బస్టాండ్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:
జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌ను పాలకుర్తి శాసన సభ్యురాలు శ్రీమతి యశస్విని రెడ్డి గారు మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్‌లో ఉన్న వాస్తవ పరిస్థితులను పరిశీలించిన వారు, అక్కడి పరిసరాలను కూడా సందర్శించారు. అనంతరం ప్రయాణికులతో ముఖాముఖి మాట్లాడి, వారు ఎదుర్కొంటున్న సౌకర్యాల లోపాలను అడిగి తెలుసుకున్నారు. ఈ





సందర్భంగా పలువురు ప్రయాణికులు తాగునీరు సౌకర్యం లేకపోవడాన్ని, భద్రతా పరికరాలు లేకుండటాన్ని, కాంపౌండ్ వాల్ లేదంటూ గోడలేని స్థితిని ఎమ్మెల్యే గారికి వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని రెడ్డి ప్రయాణికులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణించేందుకు బస్టాండ్‌లో తగిన సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకుంటాం. త్వరలోనే పాలకుర్తి ఆర్టీసీ బస్టాండ్‌లో తాగునీటి సౌకర్యం, సీసీ కెమెరాలు, కాంపౌండ్ వాల్ నిర్మాణం చేపడతాం అని స్పష్టం చేశారు. అలాగే, బస్టాండ్ పరిసరాల్లో పారిశుధ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, ఆర్టీసీ అధికారులు, పాల్గొన్నారు. ప్రయాణికులు ఎమ్మెల్యే గారి స్పందనపై హర్షం వ్యక్తం చేస్తూ, తాము ఎదుర్కొంటున్న సమస్యలపై నేరుగా స్పందించి పరిష్కారం వాగ్దానం చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు..

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నర్సంపేట మే6 (సాక్ష్యం న్యూస్ ) :
నర్సంపేట నియోజకవర్గంలోని నల్లబెల్లి మండలం, రుద్రగూడెం హైస్కూల్ లో ఎస్.ఎస్.సి చదువుకున్న 2008-2009 బ్యాచ్ పూర్వ



విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహాల నడుమ కొనసాగింది. 16 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకొని వివిధ రంగాలలో స్థిరపడిన వాళ్లు అందరూ కూడా తమ తమ అనుభవాలను చెబుతూ ఆ రోజుల్లో జరిగిన తీపిటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ చిన్నపిల్లల్లాగా మారిపోయి అల్లరి చేశారు. ఆ రోజుల్లో వారికి విద్యాబుద్ధులు నేర్పి ఈరోజు ఈ స్థితిలో ఉండటానికి కారణమైన హెచ్.యం సరోజిని, ఉపాధ్యాయులు చారి, సదయ్య, మురళి శాంసన్ అందరూ ఎంతో ఘనంగా సత్కరించి జ్ఞాపకలు అందించారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఉద్దేశించి విద్యాబుద్ధులు చెప్పిన గురువులు అందరూ ఈరోజు ఈ స్థితిలో వీరిని చూసి ఎంతో ఆనందాన్ని వ్యక్తం చేయడమే కాకుండా ఆశీర్వాదాలు అందించారు. ఉ పాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు 16 సంవత్సరాల వెనక్కి వెళ్లి ఒకరోజు ఆనాటి పాత జ్ఞాపకాలతోనే గడిపారు. ఈ కార్యక్రమంలో ఉ పాధ్యాయులు సరోజినీ, చారి , దయ్యాల సదయ్య , మామిండ్ల మురళీధర్, జయ్యశాంసన్ , విద్యార్థులు అశ్విని, స్రవంతి , రామంతి, దివ్య , ఈరెటి రవికుమార్ , తెయ్యాలపురం అశోక్ , గంగారపు శ్రీకాంత్ , పెద్దోడ కార్తీక చారి , దేవేంద్ర చారి , ఎంతల సురేష్ , రాజశేఖర్ , శ్రీకాంత్ పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# పిల్లల చేతిలో మన దేశ భవిష్యత్తు దాగి ఉంది

## చిన్నపిల్లల భవిష్యత్తు అంగన్వాడీ టీచర్లపై ఆధారపడి ఉంది
## తొలి ఒడి అమ్మ ఒడి.. మలిఒడి అంగన్వాడి బడి

మెదక్ జిల్లా ప్రతినిధి, సాక్ష్యం న్యూస్, 6మే:
తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడి సెంటర్స్ లలో పోషకాహారం చిన్నపిల్లలకు క్రమశిక్షణ నైతిక విలువలు, కూడిన విద్యా బోధన అంగన్వాడి సెంటర్స్ తోనే సాధ్యపడుతుందని పంచాయతీరాజ్ %ూ% గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), తెలిపారు.
మనోహరాబాద్ మండలం శుభం ఫంక్షన్ హాల్ లో అంగన్వాడి ప్రీ ప్రైమరీ గ్రాడ్యుయేషన్ శర్మని సభలో మంత్రి సీతక్క , జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ , తూప్రాన్ ఆర్డీఓ జై చంద్రారెడ్డి, ఇన్చార్జి అదనపు కలెక్టర్ భుజంగారావు ,మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి , గ్రంథాలయ చైర్మన్ చిలుముల సుహాసిని రెడ్డి, డి డబ్ల్యూ హైమావతి, ఎల్లక్క రెడ్డి జెడి విశా లాక్షి, సంబంధిత ఐసిడిఎస్ సిడిపిఓలు, అంగన్వాడి టీచర్లతో కలిసి మంత్రి సీతక్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు తమ సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.
అంతకు ముందు అంగన్వాడీ టీచర్లు ఏర్పాటు చేసిన స్టాల్స్, చర్చిస్తున పరిశీలించారు. అనంతరం టెక్నిప్ ఎఫ్ఎంసీ ఇండియా సంస్థ స్పాన్సర్ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్లను, మెమొంటోలను మంత్రి అందించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్లను ప్రీ ప్రైమరీ స్కూల్స్ గా మార్చుకొని అంగన్వాడీలను మరింత ప్రోత్సహించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన ఐసిడిఎస్ డిపార్ట్మెంట్ అందరికీ స్పాన్సర్షిప్ తో ముందుకు వచ్చిన టెక్ ఎఫ్ఎంసి (ఆయిల్ అండ్ మైనింగ్ కంపెనీ) అభినందనలు తెలిపారు. పిల్లల సృజనాత్మకత, తెలివి తీసే వారి ప్రతిభా పాటా వాళ్లకు పదును పెట్టి తయారుచేసిన ఎగ్జిబిషన్ చూపరులను ఆకట్టుకుందని మంత్రి సీతక్క తెలిపారు. పిల్లలకు ఆడుతూ, పాడుతూ పిల్లల విద్యా బోధన పిల్లలు అంతర్ సౌందర్యం బాహ్య సౌందర్యం కలిగి ఉండటం గొప్ప విశేషం మొక్కై వంగనిది మానై వంగునా అనే సామెతను దృష్టిలో పెట్టుకుని పిల్లలకు చిన్నప్పటినుండి క్రమశిక్షణ ఉన్నత విలువలు గల విద్యాబోధన అందించాలన్నారు పిల్లలను అంగన్వాడీలలో చేర్పించండని, వారికి కార్పొరేట్ ప్రీ స్కూల్లకు దీటుగా తమ ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా చదువు చెప్పించడానికి కృషి చేస్తుందన్నారు.
ఇప్పటికే అంగన్వాడీ కేంద్రాలలో 57 రకాల ఆట వస్తువులను, గర్భిణీ స్త్రీల కోసం బెంచీలు, అవసరమైన పోషకాహారాన్ని అందిస్తున్నామన్నారు. అంతే కాకుండా చిన్నారులకు అవసరమైన పోషకాహారం కోసం సైంటిస్ట చేత బాలామృతం తయారు చేయిస్తున్నా మన్నారు. అంతే కాకుండా వారి ఆరోగ్య సంరక్షణ తదితర వాటిని కల్పిస్తున్నారు. తమ ప్రభుత్వం ప్రజాశ్రేయస్సు కోసం పాటుపడుతుందన్నారు. అంగన్వాడి సెంటర్స్ లలో పిల్లలను క్రమశిక్షణ నేర్పిస్తూ నాణ్యమైన పోషకాహారం అందిస్తూ అన్ని రంగాలలో వారు



అద్భుతంగా రాణిస్తుంటే ఆనందం వెలకట్టలేదని చెప్పారు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ పాఠశాలలో రూపుదిద్దుకోవడం శుభ పరిణామంగా పేర్కొన్నారు అంగన్వాడి టీచర్లు గతంలో ఎన్నడు లేని విధంగా నెల రోజులు సెలవులు మంజూరు చేశామని వారికున్న డిమాండ్ల సాధనకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపడతామన్నారు పిల్లలు శారీరక ఎదుగుదల మానసిక పరివర్తన నైతిక విలువలతో సత్ప్రవర్తన గలిగిన వారిగా తీర్చిదిద్దాలని తెలిపారు. బాలామృతం అధిక పోషక విలువలతో కూడిన వాటిని అందించడానికి ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మంత్రివర్యులకు పూల బోకేతో స్వాగతం పలికారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడి సెంటర్స్ లలో పోషకాహారం -గుణాత్మక విద్య , ప్రీ ప్రైమరీ యాక్టివిటీ సమర్థవంతంగా అమలు అవ్వాలని అంగన్వాడి సెంటర్స్ లలో మంచి టీచింగ్ చిన్న పిల్లలకు టేబుల్స్ లెర్నింగ్ నెంబర్స్ ఆల్ఫాబెట్స్ ఇవన్నీ విజయవంతంగా అమలవుతున్నాయని చెప్పారు. అంగన్వాడీ టీచర్స్ కు ఒక మంచి కార్యక్రమన్ని వారికి ఇస్తున్నామని బెస్ట్ పాస్ అయిన పిల్లలను ఇంటర్మీడియట్లో జాయిన్ చేసే విధంగా చర్యలు తీసుకునేటట్లు చూడాలన్నారు. పోషకాహార రహిత అంగన్వాడి సెంటర్ల గా రూపుదిద్దుకునేలా చర్యలు చేపట్టాలన్నారు ఇంత మంచి కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నందున అంగన్వాడీ టీచర్స్ కు ఎఫ్ఎంసి టెక్ వాలంటీర్ సంస్థకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# సదస్సు లతో భూసమస్య ల పైన అవగాహన

## భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో ఉచితంగా దరఖాస్తులు సమర్పించవచ్చు: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి, 6 మే:
భూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు భూభారతి చట్టం అమలులో భాగంగా..రెవెన్యూ సదస్సుల నిర్వహణకు.. పైలెట్ ప్రాజెక్టుగా చిలిపిచేడ్ మండలం ఎంపికైన విషయం విధితమే ఈ నేపథ్యంలో మంగళవారం చిల్పిచేడ్ మండలం. బండ పోతుగల్ లో జరుగుతున్న రెవెన్యూ సదస్సు ల నిర్వహణ తీరును ఆర్డీఓ మైపాల్ రెడ్డి, తాసిల్దార్ తో కలిసి కలెక్టర్ లి స్వయంగా పరిశీలించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భాగంగా భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భూ సమస్యలు ఉన్నవారు రెవెన్యూ సదస్సుల్లో పాల్గొని దరఖాస్తులు సమర్పించవచ్చన్నారు. గతంలో ప్రజలు తహసీల్దార్,ఆర్డీఓ లేదా కలెక్టర్ కార్యాలయాలకు వెళ్లాల్సి వచ్చేదని, కానీ ఇప్పుడు అధికారులు స్వయంగా గ్రామాలకే వచ్చి ప్రజల సమస్యలను స్వీకరిస్తున్నారని తెలిపారు. ఈ సదస్సు ల



ద్వారా రెవిన్యూ అధికారులకు క్షేత్ర స్థాయిలో ఎవరివరికి ఎలాంటి భూ సమస్య లు ఉన్నాయో అవగాహన వస్తుందన్నారు అధికారులు దరఖాస్తులను పరిశీలించి, వెరిఫికేషన్ ద్వారా అర్హతను నిర్ధారించిన తర్వాత వారికి సంబంధిత ఉ త్తర్వులు జారీ చేస్తారని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు పూర్తిగా ఉచితంగా స్వీకరించబడతాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఉదయం 9 :00 గంటల నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు అధికారులు గ్రామంలోనే అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అందరూ దరఖాస్తు ఫారమ్‌ను సమర్పించాలన్నారు. ఫారమ్ నింపడంలో ఎలాంటి సందేహాలు ఉంటే,సహాయం కోసం ప్రత్యేక సహాయ కేంద్రం ఏర్పాట్లు చేయబడినట్లు తెలిపారు. రైతులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్య గురించి అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికే అన్ని మండలాల్లో భూ భారతి చట్టం గురించి అవగాహన కల్పించామని గుర్తు చేశారు. ఈ రెవెన్యూ సదస్సుల్లో భూ రికార్డులలో పేరు తప్పులు, విస్తీర్ణం హెచ్చు తగ్గులు, వారసత్వ భూములు, భూ స్వభావం తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నెంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం, ప్రభుత్వ భూములను సవీకరించడం, సాదాబైనామా కేసులు, హద్దుల నిర్ధారణ, పార్ట్-బి లో చేర్చిన భూముల సమస్యలు, భూసేకరణ కేసులు తదితర భూ సమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించి భూభారతి కొత్త ఆర్.ఓ.ఆర్ చట్టం ప్రకారం అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి, నిర్ణీత గడువు లోపు పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో ప్రభుత్వపరంగా నిర్ణీత ప్రొఫార్మాలో ప్రింట్ చేసిన దరఖాస్తులను అందజేయడం జరుగుతుందని తెలిపారు. పైలెట్ మండలంలోని రెవెన్యూ గ్రామాలలో సదస్సుల పూర్తయ్యాక, జిల్లాలోని మిగతా అన్ని మండలాలలో జూన్ మొదటి వారం లో రెవెన్యూ గ్రామాల వారీగా సదస్సులు నిర్వహిస్తామని అన్నారు. అర్జీలు సమర్పించేందుకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. భూ సంబంధిత సమస్యలు ఉన్న వారు నిర్దిష్ట ప్రొఫార్మా లో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకారం అందించాలని హెల్ప్ డెస్క్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు


# నిరుపేదల స్వంత ఇంటి కల కలగానే మిగిలిపోనుందా!

## పట్టించుకొనే వారు లేరా?

వాజేడు మే 06(సాక్ష్యం న్యూస్):
నిరుపేదల స్వంత ఇంటి కల కలగానే నిధులు మంజూరు చేయడం జరిగింది. ఇట్టి ఇండ్లు 18 పిల్లర్ దశలో ఉన్నాయి. న్యాయం జరుగుతుంది. ఇందిరమ్మ ఇళ్ల ప్రభుత్వం . ఇదే విధంగా ప్రత్యేక దృష్టి సారించాలని గ్రామస్తులు కోరుతున్నారు వాజేడు మండలంలోని మండపాక డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పరిస్థితి. గత 7 సంవత్సరాలుగా బిల్లులు ఇవ్వక పోతే అట్లాగే ఉండిపోయినయ్. 18 లక్షలు కాంట్రాక్టర్ కి రావాలి. 2018 లో సంక్షన్ అయినాయి. కరోనా వల్ల ఆగిపోవడం జరిగింది. 2021 కరోనా అయిపోయినాక బిల్లులు ఇస్తే కంప్లీట్ చేస్తానని చెప్పిన కాని టైం అయిపోయింది. ఏవో టీ కావాలి అన్నారు ఐటిడిఏ ఇంజనీరింగ్ వాళ్ళు. ప్రభుత్వాలు మారిన 7 నుండి 8 సంవత్సరాలు అవుతుంది. ఇంతవరకు వాటిని పట్టించుకునే నాధుడు లేడు. రీసెంట్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇండ్ల హడావిడి మొదలైంది. వీటిని ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పెడితే



మిగిలిపోనుందా! వాజేడు మండలంలోని మండపాక గ్రామంలో గత 7ఏండ్లుగా రెండు పడక గదుల ఇళ్లకు మోక్షం లేకుండా పోయింది. అధికారులు గుర్తించకుండా పోయింది. నిరుపయోగంగా ఇల్లు మధ్యలోనే నిలిచిపోయాయి. వీటిని పట్టించుకొనే వారు లేర? దిక్కు తోచని స్థితిలో వేలవేల బోతున్నాయి. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించి నిరుపేద ప్రజల సొంతింటి కల నెరవేర్చాలని ఆయా గ్రామాల ప్రజలు ప్రజాసంఘాల నాయకులు కోరుతున్నారు ములుగు జిల్లాలో నీ వాజేడు మండలం మండపాక (పూసూరు) గ్రామానికి గత ప్రభుత్వం%ూ% లో 30 రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేసి 01కోటి 62లక్షలు 10ఇండ్లు పూర్తి కావడం జరిగింది. 2 స్లాబ్ దశలో ఉన్నాయి. సంబంధిత ఇండ్ల నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టుకి కొంత బిల్లు 50 లక్షల వరకు చెల్లించడం జరిగింది. కరోనా టైమ్ లో బిల్లు చెల్లించడం నిలిపివేయడం జరిగింది . అగ్రిమెంట్ టైమ్ ఐపోయింది దీంతో, ఇక్కడ డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లు నిలిచిపోయాయి. నిరుపేదలకు ఇండ్లు కేటాయింపు జరుగలేదు. పెద్ద ప్రజలకు అన్యాయం జరుగుతుంది. ఇందిరమ్మ ఇళ్ల 30 కేటాయిస్తే 01కోటి నిధులు మంజూరు చేస్తే పెద్ద ప్రజలకు



బాగుంటుంది మండలంలో నిరుపేదలకి 30 ఇండ్లు ఇచ్చినట్లు ఉంటుంది, అవసరం అయితే ఇంకా అక్కడ 10 నుండి 20 ఇండ్ల వరకు కూడా స్థలం ఉంది. నిరుపేదలకు అందించే అవకాశం ఉందని గ్రామస్తులు వాపోతున్నారు

## నేడే ఏజెన్సీ మండలాల్లో మంత్రి పొంగులేటి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

### పర్యటనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి
### పర్యటన ప్రదేశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

వాజేడు మే ( సాక్ష్యం న్యూస్)
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జిల్లాలోని వాజేడు, వెంకటాపూరం మండలాల్లో బుధవారం





పర్యటించి పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల కార్యక్రమాలలో పాల్గొననున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. వాజేడు, వెంకటాపురం మండలాల్లో మంత్రి పర్యటన ప్రదేశాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మంగళవారం పరిశీలించారు. బుధవారం ఉదయం వాజేడు మండలం టేకులగూడెం, నాగారం, ఎజ్జర్లపల్లి, వెంకటాపురం మండలం వెంకటాపురం, పాత్రపురం గ్రామాలలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపి డి ఓ లు, ఎం పి ఓ లు, సంబంధిత అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సీనియర్ నేత పాలకొండరాయుడు కన్నుమూత

ఎంపిగా, ఎమ్మెల్యేగా ప్రజల్లో సుస్థిర స్థానం

రాయుడు మృతికి మంత్రుల సంతాపం

అన్నమయ్య,మే6(సాక్ష్యం): అన్నమయ్య జిల్లా రాయచోటిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు కన్నుమూశారు.. 80 ఏళ్ల పాలకొండరాయుడు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రాణాలు విడిచారు.. రెండు రోజుల క్రితం అనారోగ్యపాలైన సుగవాసి పాలకొండరాయుడును బెంగుళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.. ఒకసారి రాజంపేట ఎంపీగా, నాలుగుసార్లు రాయచోటి ఎమ్మెల్యేగా గెలుపొందిన సుగవాసి పాలకొండరాయుడు.. రాజకీయాలలో తనకంటూ ఓ స్థానం దక్కించుకున్నారు.. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎంపీ, ఎమ్మెల్యే గా పనిచేశారు.. పాలకొండరాయుడు మృతి విషయం తెలుసుకుని టీడీపీ శ్రేణుల, ఆయన అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో, రాయచోటి నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మరోవైపు, సుగవాసి పాలకొండరాయుడు మృతి పట్ల మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్థన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.. పాలకొండ రాయుడు మరణం పై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసిన మంత్రులు... పాలకొండ రాయుడు మృతి ఆయన కుటుంబానికి, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, టిడిపి కార్యకర్తలకు తీరని లోటని పేర్కొన్నారు.. రాయచోటి ఎమ్మెల్యేగా నాలుగు సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి గెలిచిన పాలకొండ రాయుడుకు రాయచోటి ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, దేవుని ప్రార్థిస్తున్నట్లు- రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు..

## ఎన్టీఆర్ బేబీ కిట్ల పథకం పునరుద్ధరణ

అమరావతి,మే 6(సాక్ష్యం): గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన ఎన్టీఆర్ బేబీ కిట్ల పథకాన్ని ఎన్డీయే కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. రూ. 1,410తో 11వస్తువులను బేబీ కిట్ ద్వారా పంపిణీ చేయనున్నది. రాష్ట్ర బడ్జెట్ నుంచి ఖర్చు చేయాలన్న ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. గతంలో ప్రజాదరణ పొందిన ఈ బేబీ కిట్ల సరఫరా పథకాన్ని పునరుద్ధరించాలన్న ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే, 2014-19 మధ్య అమలు చేసిన ఈ పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. నవజాత శిశువుల ఆరోగ్యం కోసం 11 వస్తువులతో కూడిన బేబీ కిట్ ను అందజేస్తుంది. అయితే, దోమ తెరతో కూడిన బెడ్, వాటర్ ప్రూఫ్ కాట్ షీట్, బేబీ డ్రెస్, వాషబుల్ నేప్కిన్స్, టవల్, బేబీ పౌడర్, బేబీ షాంపూ, బేబీ ఆయిల్, బేబీ సోప్, సోప్ బాక్స్, బేబీ రాటిల్ టాయ్స్ ఈ బేబి కిట్ లో ఉండనున్నాయి. రాష్ట్రంలో సగానికి పైగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరుగుతున్నాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వ నిర్ణయంతో త్వరలోనే తల్లులకు ఎన్టీఆర్ బేబీ కిట్ల పంపిణీ జరగనుంది.

## ఎమ్మిగనూరు టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి కృషి

చేనేతలు అండగా బాబు సర్కార్: మంత్రి సవిత

అమరావతి,మే 6(సాక్ష్యం): సీఎం చంద్రబాబు పాలన చేనేతలకు స్వర్ణయుగం లాంటింది మంత్రి సవిత తెలిపారు. 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. ప్రతి నెలా చేనేత ఎగ్జిబిషన్ లు పెడుతున్నాం.. చేనేతలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తున్నాం.. చేనేతలకు లేటెస్ట్ డిజైన్ సెంటర్లను ఏర్పాటు చేసి మొబైల్ షాప్స్ ను పెంచుతాం.. 90 శాతం సబ్సిడీతో ఫ్రేమ్స్, ఇతర పరికరాలను అందిస్తామని చెప్పుకొచ్చింది. ఈ నెలాఖరికి క్రిఫ్ట్ ఫండ్ ను ఏర్పాటు- చేస్తాం.. ఎమ్మిగనూరు టెక్స్‌టైల్స్ పార్క్ ను అభివృద్ధి చేసి రానున్న రోజుల్లో చంద్రబాబుతోనే ప్రారంభిస్తామని మంత్రి సవిత వెల్లడించింది. ఇక, రాష్ట్రంలో 1000 ఎకరాల ల్యాండ్ ఉంటే రిలయన్స్ 65 వేల కోట్ల రూపాయలతో సీబీజీ ప్లాంట్ పెట్టేందుకు సిద్ధంగా ఉందని మంత్రి సవిత తెలిపారు. ఏపీఐఐసీ ద్వారా 7 కోట్ల రూపాయలతో -టె-క్స్ -టైల్ పార్క్ ను మొదటి దశలో 20 ఎకరాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అని తేల్చి చెప్పారు. ఈ పనులు 3 నెలల్లో పూర్తి చేస్తాం అన్నారు. అలాగే, 20 లక్షల ఉద్యోగలు ఇవ్వాలనే లక్ష్యంతోనే నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను పెడుతున్నామన్నారు.

## అథ్లెట్స్‌కు స్పోర్ట్స్ యూనిఫామ్ అందచేత

విజయనగరం,మే6(సాక్ష్యం): ది గోల్డెన్ హెరిటేజ్ విజయనగరం చారిటబుల్ ఫౌండేషన్ తరపున ప్రతినెల చేసే దాతృత్వ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం 20 మంది జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారులకు స్పోర్ట్స్ యూనిఫాం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షురాలు రాధిక మంగిపుడి, ప్రధాని కార్యదర్శి సూర్యలక్ష్మి, ఉపాధ్యక్షులు కేఆర్ కే రాజు, సహాయ కార్యదర్శి హరిగోపాల్, కోశాధికారి రవికుమార్, కార్యవర్గ సభ్యులు సుధా నాయక్, చంద్రశేఖర రావు, మల్లి , గుగ్గిలం రామారావు ,సుభద్ర దేవి తదితరులు పాల్గొన్నారు వీరితో పాటు-గా విజయనగరం జిల్లా అథ్లెటిక్ సంఘ సభ్యులు పి .లీలా కృష్ణ, జి .శ్రీకాంత్ వి .ఆనంద్ కిషోర్ మరియు కోచస్ పి .సతీష్ , పి. శివ పాల్గొన్నారు మరిన్ని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీ-ల్లో పాల్గొని విజేతలుగా నిలిచి పథకాలు సాధించాలని సభ్యులందరూ కూడా పిల్లల్ని ప్రోత్సహించి అభినందనలు తెలిపారు.

## సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ

అమరావతి,మే6(సాక్ష్యం): ఏపీ సచివాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం



ఆవిష్కరించారు. వైబ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూలై 27న అబ్దుల్ కలాం వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఉమ్మడి 13 జిల్లాల్లో ఆవిష్కరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోమొత్తం 25 కలాం విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నామని ఈ సందర్భంగా వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ప్రతినిధి విజయ్ తెలిపారు.సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా 20 అడుగుల అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ విగ్రహాల ఏర్పాటు ఉంటుందని విజయ్ పేర్కొన్నారు.

# సిఆర్‌డిఎ సమావేశంలో కీలక నిర్ణయాలు

మంత్రుల కమిటీలోనూ పలు అంశాలపైచర్చ

ఆయా సంస్థలకు భూ కేటాయింపులకు నిర్ణయం

వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ

అమరావతి,మే6(సాక్ష్యం): అమరావతిలో ఇప్పటి వరకు 1050 ఎకరాల మేర వివిధ సంస్థలకు భూకేటాయింపులు జరిగాయని మంత్రి నారాయణ తెలిపారు. సీఆర్డీఏ 47వ సమావేశానికి ముందు మంత్రుల కమిటీ- సమావేశమై భూకేటాయింపులపై నిర్ణయం తీసుకున్నదని అన్నారు. ఆ నిర్ణయాలను మంత్రి నారాయణ మీడియాకు వెల్లడించారు. లా యూనివర్సిటీకి 50 ఎకరాలు, క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు, బసవ తారకం ఆస్పత్రికి అదనంగా మెడికల్ కాలేజీకి 6 ఎకరాలు, ఆదాయపు పన్ను శాఖకు 0.78 ఎకరాలు, రెడ్‌క్రాస్ సొసైటీకి 0.78 ఎకరాలు, కోస్టల్ బ్యాంక్‌కు 0.40 ఎకరాలు, ఐఆర్‌సీటీసీకి ఎకరం భూమిని కేటాయిస్తూ మంత్రుల కమిటీ- నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. ఏపీ కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో జరిగిన కీలక నిర్ణయాలను మంత్రి నారాయణ వెల్లడించారు. సీఆర్డీఏ 47వ ఆధారిటీతో పాటు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం కూడా జరిగిందన్నారు. 2014- 19లో గెజిటెడ్ ఆఫీసర్స్ క్వార్టర్స్ కు సంబంధించి రూ. 514 కోట్ల టెండర్లకు సీఆర్డీఏ ఆమోదం తెలిపింది.. నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల క్వార్టర్లకు సంబంధించిన టెండర్లకు సైతం సీఆర్డీఏ ఆమోదం తెలిపింది.. సీడ్ యాక్సిస్ రోడ్ లో ఆదనపు రోడ్ల టెండర్లకు కూడా సీఆర్డీఏ ఆమోదించింది.. అలాగే, నాన్ గెజిటెడ్ 9 టవర్లకు 506.67 కోట్ల రూపాయలు.. మరో 12 టవర్లకు రూ. 517 కోట్లకు సీఆర్డీఏ ఆమోదం తెలిపగా.. మొత్తం రూ.



1732.31 కోట్ల టెండర్లకు సీఆర్డీఏ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇక, మంత్రివర్గ ఉపసంఘం లా యూనివర్సిటీకి 55 ఎకరాల భూ కేటాయింపులు చేసినట్లు నారాయణ చెప్పారు. క్వాంటం వ్యాలీకి 50 ఎకరాలు, బసవతారకం క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ మెడికల్ కళాశాల కోసం 15 ఎకరాలకు అదనంగా మరో 6 ఎకరాలు కేటాయించినట్లు మంత్రి నారాయణ తెలిపారు. అలాగే, కోస్టల్ బ్యాంక్ కు 0.4 ఎకరాలు, ఐఆర్సీటీసీకి ఎకరం, ఇన్కమ్ టాక్స్ కి 0.78 ఎకరాల భూమి కేటాయించినట్లు- పేర్కొన్నారు. అయితే, మొత్తం 7 సంస్థలకు మంగళవారం స్థలాల కేటాయింపు చేశామన్నారు. అంతకు ముందు 64 సంస్థలకు కేటాయింపులు చేయగా.. మొత్తం 71 సంస్థలకు 1050 ఎకరాల భూమి ఇవ్వడం జరిగిందని మంత్రి నారాయణ వెల్లడించారు. గెజిటెడ్ అధికారుల నివాస భవనాలను రూ. 514 కోట్లతో నిర్మాణం చేపడతామని నారాయణ వెల్లడించారు. వాటిలో అదనపు మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ. 194 కోట్లు- మంజూరు చేసేందుకు సీఆర్డీఏ అనుమతి ఇచ్చిందన్నారు. తొమ్మిది టవర్లలో నాన్ గెజిటెడ్ అధికారుల నివాసాలు, మౌలిక సదుపాయాలకు అనుమతి సైతం ఇచ్చిందని తెలిపారు. మంగళవారం జరిగిన సీఆర్డీయే 47వ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అంతకు ముందు జీవోఎం కూడా సమావేశమై.. రాజధానిలో భూ కేటాయింపులపై పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అందుకు సంబంధించిన వివరాలను మంత్రి నారాయణ వెల్లడించారు. రూ. 517 కోట్లతో టెండర్లకు అనుమతి ఇచ్చిందని చెప్పారు. మొత్తంగా రూ. 1732. 31 కోట్లకు అనుమతి ఇచ్చినట్లు- తెలిపారు. అలాగే 190 ఏంఎల్డీల వాటర్ ట్రీటెమెంట్ ప్లాంట్ ఏర్పాటుకు రూ. 568. 57 కోట్లతో టెండర్ పిలిచామన్నారు. 15 ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకున్నట్లు- చెప్పారు.

అందుకు రూ. 494 కోట్లతో పనులు చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందన్నారు. ఇక 3. 5 కిలోమీటర్ల ఈ3 రోడ్డు ఎలివేటెడ్ రోడ్డుకు సైతం అనుమతి ఇచ్చిందని ఆయన వివరించారు. ఈ 15,13 రహదారులను జాతీయ రహదారికి అనుసంధానం చేసేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. వీటిని రూ.70, రూ.387 కోట్లలో చేపట్టేందుకు అనుమతి ఇచ్చిందని తెలిపారు.

జీవోఎంలోనూ వివిధ సంస్థలకు భూ కేటాయింపులు చేస్తూ నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు. గతంలో 64 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయని చెప్పారు. ఇప్పటి వరకూ రాజధాని ప్రాంతంలో 1050 ఎకరాల మేర భూ కేటాయింపులు జరిగాయని మంత్రి పి.నారాయణ వివరించారు.

# కార్గో ఎయిర్‌పోర్టుతో విధ్వంసం

ఆందోళనకు దిగిన ప్రజాసంఘాలు

శ్రీకాకుళం,మే6(సాక్ష్యం): పచ్చటి ఉద్దానంలో విధ్వంసకర ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలను చేపట్టవద్దని రైతు, మహిళా, విద్యార్థి, యువజన ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. రాంపురం, భేతాళపురం, చీపురుపల్లి పంచాయతీలోని గ్రామాల రైతులకు పోరాట కమిటీ- అధ్యక్షుడు కొమర వాసు పిలుపు మేరకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోర్ర రామారావు, ప్రజా కళ మండలి జిల్లా అధ్యక్షుడు రాపాక చిరంజీవి, రంగం కళాకారులు కొనారి సూధన్ ఆధ్వర్యంలో కళజాతర కార్యక్రమం ఎయిర్పోర్ట్ నిర్మాణం వద్దని వ్యతిరేకిస్తూ పోరాట బాటను పట్టారని తెలిపారు . ప్రజల భూములకు నష్టపరిహారాన్ని లెక్కించడానికి బదులు ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేస్తున్నామనే స్పృహతో ప్రభుత్వం వ్యవహరించాలని సూచన చేశారు. ప్రజల




సంఘీభావాన్ని ప్రకటించారు. గ్రామాలను పర్యటించి ఆందోళనలో ఉన్న బాధిత ప్రజలకు మద్దతును తెలిపారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి చపర వెంకట రమణ, సీపీఎం కార్యదర్శి డి.గోవిందు, సీపీఐ ఎమ్మెల్ న్యూ డిమాక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాశ్, ఉపకార్యదర్శి వంకల మాధవ రావు, వంశధార సాధన కమిటీ- సభ్యులు కొర్ల హేమారావు , నల్ల అడ్డి మాస్టర్, జీడీ రైతాంగ జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్, పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్ వినోద్ మాట్లాడుతూ ఏ అభివృద్ధి పనులను చేపట్టినా ప్రజలకు ప్రయోజనం, వారి ఆమోదం పరిగణనలోకి తీసుకుని పాలకులు ఆలోచన చేయాలని, ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని చేపట్టడం సరికాదని ప్రజలు తమ నిరసనలు తెలుపుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గమనించాలని వారు కోరారు.

మందస మండలం రాంపురం, గంగువాడ గ్రామాలలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక నిర్వహించి బాధిత రైతులకు బాసటగా నిలిచారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మందస, వజ్రపుకొత్తూరు మండలాల సముద్రతీర ప్రాంతాలలోని సుమారు 13 గ్రామాల ప్రజల భూభాగంలో గ్రీన్‌ఫీల్డ్ కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను నిలుపుదల చేయాలని వారు కోరారు. మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని సముద్ర తీరంలోని ఈ ప్రాంతంలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన స్థలాలను ఎంపిక చేసి సుమారు 14 వందల ఎకరాల ప్రజల జీవనాధార భూముల్ని ప్రజల నుంచి కొనుగోలు చేసే యత్నాలకు పూనుకుంటు-న్నారనే సమాచారాన్ని తెలుసుకున్న ప్రజలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రజల ఆమోదం లేకుండా ఈ కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణ చర్యలను చేపట్టడం సరైందికాదని వారు విమర్శించారు. ఉద్దానంలోని రైతులు, ప్రజలు తమ జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఈ ఆమోదంలేని ఇటు-వంటి నిర్మాణాలను ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటు-కు ప్రయత్నాలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాందోళన ఉధృతం కాకముందే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఇప్పటికే సంబంధిత గ్రామాల ప్రజలు ఉద్యమబాట పట్టిన వైనాన్ని గమనించే ప్రజా సంఘాలుగా మేము వచ్చామని వారన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతు నాయకులు జోగి అప్పారావు, చిత్త.గున్నయ్య, ఎన్.పరుశురాం, మర్ల. సంతోష్, డా.వై.యస్.ఆర్.ఉద్యానవన యూనివర్సిటీ- బోర్డు మెంబెర్ బత్తిని లక్ష్మణ్, గుంటు-.లోకనాథం, గుంటు-రామస్వామి, జోగి రాజు, ఎల్.నారాయణతో పాటు- పెద్ద ఎత్తున గ్రామాల రైతులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

# దేవాలయాల్లో వరుస ఘటనలు

భక్తులు ప్రశాంతంగా దర్శించుకునే ఏర్పాట్లు

అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు

అమరావతి,మే6(సాక్ష్యం): ఇటీవలి వరుస ఘటనల నేపథ్యంలో సచివాలయంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు .వివిధ దేవాలయాల్లో జరిగిన దుర్ఘటనలపై చర్చించారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనం, ఉత్సవాల సమయంలో రద్దీ నియంత్రణ ఏర్పాట్ల పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి, సింహాచలం సంఘటనలపై ఇప్పటికే అధికారులపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు.





సింహాచలం ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది. ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అపశృతి చోటు-చేసుకున్న విషయం తెలిసిందే. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని సిమెంట్ గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి బాధ్యులు ఎవరన్న దానిపై ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సింహాచలం ఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించి త్రిసభ్య కమిటీ-.. మొత్తం 19 మందిని విచారించి ఈ ఘటనకు బాధ్యులెవరో తేల్చి.. మొత్తం ఆరు పేజీలతో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు- వేసింది.

# కొత్త రేషన్ కార్డుల జారీకి నేటి నుంచి దరఖాస్తులు

క్యూఆర్ కోడ్‌తో కొత్త కార్డుల జారీ.. మార్పులు,చేర్పులకు కూడా అవకాశం: నాదెండ్ల

అమరావతి,మే 6(సాక్ష్యం): రాష్ట్రంలో మే 7నుంచి కొత్త రేషన్‌కార్డుల జారీకి దరఖాస్తులు స్వీకరిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త కార్డులు జారీ, రేషన్‌కార్డు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రేషన్‌కార్డుల్లో మార్పుల కోసం 3.28లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డును జారీ చేస్తామని చెప్పారు. ఇందులో కుటుంబసభ్యుల పేర్లు చక్కగా కనిపించేలా ఉంటుందని అన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయని చెప్పారు. దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు వెసులుబాటు




కల్పిస్తుంది. నెలరోజులపాటు ఈ రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలు తెలుసుకోవచ్చు. జూన్ నుంచే స్మార్ట్ కార్డులు జారీ అవుతాయి. ప్రస్తుతం 95 శాతం మేర ఈ కేవైసీ పూర్తి అయింది. ఈకేవైసీ పూర్తి అయిన వారు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు 1.50 కోట్ల మందికి దీపం పథకం ద్వారా లబ్ధి కలిగిందన్నారు. పాఠశాలలకు 25 కేజీల ఫైన్ క్వాలిటీ రైస్ ఈ ఏడాది నుంచి సరఫరా చేయబోతున్నామని వెల్లడించారు. రేషన్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు అవకాశం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వేరే ప్రాంతానికి వలస వెళితే రేషన్ కార్డులను సరెండర్ చేయొచ్చని సూచించారు. ఇక, కొత్త రేషన్ కార్డులని స్మార్ట్ కార్డు తరహాలో ఇస్తున్నాం అని తేల్చి చెప్పారు. కొత్త డిజైన్ చేసి రేషన్ కార్డు ఇస్తున్నాం.. అని మనోహర్ పేర్కొన్నారు.అయితే, గ్రామ వార్డ్ సచివాలయంలో కొత్త రేషన్ కార్డు కోసం వివరాలు నమోదు చేసుకోవాలి అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల చెప్పారు. జూన్ లో అందరికి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. తడిసిన ధాన్యం ఖచ్చితంగా కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

## నేటి ఎపి ఐసెట్‌కు ఏర్పాట్లు పూర్తి

అమరావతి,మే6(సాక్ష్యం): బుదవారం జరగనున్న ఏపీ ఐసెట్ పరీక్షకు సర్వం సిద్ధమైంది. ఆంధ్రా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో మే 7న రెండు సెషన్లలో జరగనున్న ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 37,572 మంది విద్యార్థులు దరఖాస్తు



చేసుకున్నారు. ఈ పరీక్ష కోసం హైదరాబాద్‌లో ఒక కేంద్రం సహా మొత్తం 93 కేంద్రాలను ఏర్పాటు- చేసినట్లు ఏయూ వీసీ రాజశేఖర్ వెల్లడించారు. విద్యార్థులు గంటన్నర ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని.. ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్‌లోకి అనుమతించబోమని అధికారులు స్పష్టం చేశారు. ఎలక్ట్రానిక్ వస్తువులను పరీక్ష హాల్‌కు అనుమతించబోమన్నారు. ఐసెట్ పరీక్ష కేంద్రాల వద్ద పోలీసు సహకారంతో బందోబస్తు ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలిపారు.

## నేడు వైకాపా పార్లమెంటరీ పార్టీ సమావేశం

అమరావతి,మే6(సాక్ష్యం): బుధవారం ఉదయం 10.30 గంటలకు తాడేపల్లిలోని వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయంలో ఆ పార్టీ పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులతో వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సమావేశం కానున్నారు. అలాగే, ఈ మీటింగ్ కి రీజనల్ కో- ఆర్డినేటర్లు కూడా హాజరు



కానున్నారు. అయితే, పార్టీ నేతలకు, సభ్యులకు జగన్ రాబోయే రోజుల్లో పార్టీ అనుసరించే అంశాలతో పాటు- కూటమి ప్రభుత్వంపై పోరాటం చేసేందుకు సిద్ధంగా ఉండాలని మాజీ సీఎం వైఎస్ జగన్ దిశానిర్దేశర చేయనున్నారు.

## లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం

### కేసులో ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిల పేర్లు

అమరావతి,మే6(సాక్ష్యం): ఏపీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ఏ 31గా ధనుంజయ రెడ్డి, ఏ 32 కృష్ణ మోహన్ రెడ్డి, ఏ33గా గోవిందప్ప బాలాజీలను సిట్ అధికారులు చేర్చారు. ఇటీవల, అరెస్ట్ అయిన కేసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, చాణక్యాల రిమాండ్ రిపోర్ట్‌లో కూడా ఈ ముగ్గురు పేర్లను సిట్ చేర్చింది. ఈ ముగ్గురి ఆదేశాలతోనే అప్పట్లో డబ్బులు వసూలు చేశామని, ఈ డబ్బులు వాళ్ల దగ్గరకు చేరాయని విచారణలో తెలిపారు నిందితులు. ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగానే వీళ్ల పేర్లు చేర్చినట్లు- మెమోలో సిట్ పేర్కొంది. ఈ నేపథ్యంలోనే అరెస్ట్ నుంచి రక్షణ కల్పించాలని సోమవారం నాడు సుప్రీం కోర్టుకు ఈ ముగ్గురు వెళ్లారు. కానీ, వీరికి అరెస్ట్ నుంచి రక్షణ కల్పించేందుకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. ఏపీ హైకోర్టులోనే ఈ కేసును తేల్చుకోవాలని స్పష్టం చేసింది. కాగా, ఏపీ హైకోర్టులో ఈ కేసుకు సంబంధించి తమకు ముందస్తు బెయిల్ ఇవ్వాలని ధనుంజయ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డితో పాటు- గోవిందప్ప పిటిషన్ దాఖలు చేయగా.. అందుకు హైకోర్టు నిరాకరించింది. దీంతో ఈ ముగ్గురు పేర్లను ఈ కేసులో చేర్చుతూ సిట్ మెమో దాఖలు చేసింది. ఈ మెమోను న్యాయస్థానం తమ పరిగణలోకి తీసుకుంటే.. ఈ ముగ్గురిని ఏపీ లిక్కర్ కుంభకోణంలో నిందితులుగా చేర్చినట్టు- అవుతుంది.

## అటవీ భూములపై సమాధానం చెప్పండి

### సజ్జలను డిమాండ్ చేసిన సోమిరెడ్డి

అమరావతి,మే6(సాక్ష్యం): వైసీపీ ప్రభుత్వ హయాంలో సకల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణా రెడ్డిపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి



చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆనాడు అధికారం ఉందని ఎగిరిపడిన తాడేపల్లి క్లర్క్..ఇప్పుడు ఏ కలుగులో దాక్కున్నాడు అంటూ ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ బ్లూ మీడియాను పార్టీ ఆఫీసుకు పిలిపించుకుని ఇంటర్వ్యూల మీద ఇంటర్వ్యూలు ఇచ్చిన సజ్జల నోరు నేడు ఎందుకు మూగబోయిందని ప్రశ్నించారు. నాడు చంద్రబాబు నాయుడుపైనా, నాటి ప్రతిపక్ష పార్టీల ప్రజా పోరాటాలపైనా నీతి మాలిన వ్యాఖ్యలు చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి... 64 ఎకరాల అటవీ, ఎసైన్డ్ భూముల కబ్జాపై సమాజానికి సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. అధికారం ఉన్నప్పుడు ఎగిరిపడిన ఆ తాడేపల్లి క్లర్క్.. తప్పులు, నేరాలు,ఘోరాలు చేశాడు కాబట్టే నేడు కలుగులో దాక్కున్నాడని అన్నారు. అటవీ భూమలు మింగేసిన సజ్జలపై కూటమి ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు.

## ప్రకాశం జిల్లాలో మరోమారు ప్రకంపనలు

### భయాందోళలకు గురైన ప్రజలు

ఒంగోలు,మే6(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి భూప్రకంపలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.. జిల్లాలోని పలుచోట్ల ఈ రోజు స్వల్పంగా భూమి కంపించింది.. పొదిలి, దర్శి, కురిచేడు, ముండ్లమూరు మండలాల్లో సెకను పాటు- స్వల్పంగా భూమి కంపించినట్టు స్థానికులు చెబుతున్నారు. భూప్రకంపన సమయంలో పెద్ద శబ్దాలు వచ్చినట్టుగా తెలుస్తోంది.. పెద్ద శబ్దాలతో భూమి కంపించటంతో భయాందోళనకు గురైన ప్రజలు.. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.. సోమవారం రోజు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు సంభవించిన విషయం విదితమే.. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో సోమవారం భూమి కంపించింది. ఈ పరిణామంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లలోని వస్తువులు కదలడం, భూమి కొద్ది సెకన్ల పాటు కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేసినట్టు స్థానికులు వెల్లడించారు.. అయితే, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రకంపనల ప్రభావం కాస్త తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తోంది.. చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో భూమి కొన్ని క్షణాల పాటు- కంపించినట్లు స్థానికులు వెల్లడించారు.. కాగా, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు ఆందోళన కలిగించాయి. .

# త్రాగునీరు సరఫరా,ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం పథకం, అమలుపై సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 6 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రధాన



సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి, లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు సరఫరా, రాజీవ్ యువ వికాసం పథకం తదితర అంశాలపై ప్రత్యేక అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్, పంచాయతీ విస్తరణ అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పథకం అర్హులైన నిరుపేద కుటుంబాలకు పక్కా ఇండ్లు నిర్మాణం కోసం ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు తీసుకున్న సూచనలు నిబంధనల ప్రకారం సర్వే, వెరిఫికేషన్ చేసి అర్హులైన వారిని గుర్తించి చెక్ లిస్ట్ ప్రకారం సరి చూసుకోవాలన్నారు. జిల్లాలో వేసవి కాలం నేపథ్యంలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుండా చూసుకోవాలని, అవసరం ఉన్న చోట స్థానిక వాటర్ సోర్సెస్లను వాటర్ ట్యాంకర్లను హైర్ చేసుకుని వినియోగించు కోవాలన్నారు. మిషన్ భగీరథ, మున్సిపల్, పంచాయితీరాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని, పైప్ లైన్లు డ్యామేజ్ కాకుండా చర్యలు తీసుకోవాలని, నీరువృధా కాకుండా చూసుకోవాలన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవడం వల్ల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వాటర్, ఓవర్ హెడ్ ట్యాంకర్లు ద్వారా క్లోరినేషన్ చేసి నీరు సరఫరా చేయాలన్నారు.గ్రామాల్లో, పట్టణాల్లో మిషన్ భగీరథ నీరు ఓపెన్ వెల్స్ నల్లా ద్వారా వచ్చే నీరు వృథా కాకుండా వాటర్ మెన్ ల ద్వారా నిరంత పర్యవేక్షణ చేయాలన్నారు. రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతి, యువకుల హార్డ్ కాపీలను పరిశీలించి బ్యాంకులకు జాబితాను పంపాలని, ప్రభుత్వ సూచనల ప్రకారం లబ్ధిదారులకు వేగంగా ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సేవలను అందించాలన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎస్బీఎం ) నిధుల ద్వారా గ్రామీణా, పట్టణ ప్రాంతాల్లో టాయిలెట్స్, ఇంకుడు గుంతలు, నిర్మించాలని, ప్రభుత్వ సంస్థలలో అవసరం ఉన్న చోట్ల కమ్యూనిటీ సోక్పిట్స్ , జిల్లాలోని కొత్త గ్రామపంచాయతీలలో సెగ్రిగేషన్ షెడ్స్ నిర్మాణం కోసం ప్రతి పదాలను పంపాలన్నారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా చేపట్టే ప్రతీ కార్యక్రమాలను పక్కగా నిర్వహించాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో జడ్పీ సీఈవో పురుషోత్తం, డీఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, డిపిఓ హరిప్రసాద్, బీసీ, ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అధికారులు నరసింహా స్వామి, శ్రీనివాస్ రావు, శ్రీనివాస్, హౌజింగ్ పిడి రాజయ్య, తొర్రూరు, మరిపెడ, డోర్నకల్ , మహబూబాబాద్ మున్సిపల్ కమిషనర్లు శాంతికుమార్, నరేష్ రెడ్డి, ఉదయ్, డిఈ ఉంపేందర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, ఎంపీడీవోలు, ఎంపీఓలు , తదితరులు పాల్గొన్నారు.

# అవగాహనతోనే టీబీ నియంత్రణ సాధ్యం: డాక్టర్ గుగులోతు రవి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 6 (సాక్ష్యం న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబి నిర్ధారణ కోసం తేమడా (స్ఫూటం) పరీక్షల నిమిత్తం 69 శాంపిల్స్ మండలంలో ఉన్న వివిధ గ్రామాల నుండి ఆశ



ఆరోగ్య కార్యకర్తలు తీసుకొని రావడం జరిగింది. క్షయ వ్యాధిపై అవగాహనతోనే రోగి ప్రాణాలను కాపాడటంతో పాటు వ్యాప్తిని నియంత్రించగలమని వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు.క్షయ నివారణ అనేది సమాజంలోని అందరి బాధ్యతగా భావించాలని అన్నారు. టీబీ బాక్టీరియా సాధారణంగా దగ్గు, తుమ్ముల సమయంలో గాలిలోకి విడుదలయ్యే చిన్న బిందువుల ద్వారా ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. టీబీ వ్యాధి ఉన్న వ్యక్తి దగ్గినప్పుడు, మాట్లాడినప్పుడు, తుమ్మినప్పుడు, పాడినప్పుడు, నవ్వినప్పుడు వారు టీబీని వ్యాప్తి చేస్తారు. అకారణంగా బరువు తగ్గడం, నిరంతర దగ్గు, రాత్రిపూట చెమటలు పట్టడం, విపరీతమైన జ్వరం ఉన్నట్లయితే వైద్యుడిని సంప్రదించాల్సి ఉంటుందన్నారు.ముఖ్యంగా వీరికి టీబీ వచ్చే అవకాశం.. పరిణామాలు.. రోగనిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న పిల్లలు, వృద్ధులకు టీబీ వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. మధుమేహం, కిడ్నీ వ్యాధులు, హెచ్ఐవీతో బాధపడుతున్న వారిలో టీబీ వ్యాధి వచ్చే అవకాశం ఉంటుంది. పోషకాహారలోపం, సిలికోసిస్ ఉన్నవారిలోనూ ఈ వ్యాధి సోకుతుంది. ఆర్థరైటిస్, సోరియాసిస్ వ్యాధిగ్రస్తుల్లోనూ టీబీ సోకుతుంది. ఈ వ్యాధి సోకిన వ్యక్తులకు సాధారణంగా వెన్నునొప్పి, దృఢత్వం లోపించడం వంటి సమస్యలు వస్తాయి. అలాగే క్షయవ్యాధి వల్ల వచ్చే ఆర్థరైటిస్ సాధారణంగా తుంటి, మోకాళ్ల నొప్పులను పెంచుతుంది. రోగుల్లో మెదడును కప్పి ఉంచే పొరలు వాపుకు (మెనింజైటిస్)



గురి కావడంతో శాశ్వతమైన, అడపాదడపా తలనొప్పి, అనేక మానసిక మార్పులకు గురవుతారు. క్షయ అంటువ్యాధి. స్త్రీ, పురుష లింగా బేధములతో సంబంధం లేకుండా ఎవరికైనా రావచ్చు. ఇది ఊపిరితిత్తులకు ఎక్కువగా సోకుతుంది. రెండు వారాలకు మించి దగ్గు, సాయంత్రం పూట జ్వరం రావడం, ఆకలి మందగించడం చాతిలో నొప్పి, లింపు గ్రండులో నొప్పి, తెమడలో రక్తం చారలు కనబడటం ఈ వ్యాధి లక్షణాలుగా చెప్పవచ్చు. క్షయ వ్యాధి శరీరంలో ఏ భాగానికైనా రావచ్చు. గోరు, వెంట్రుకలకు మాత్రం రాదు. రక్తప్రసరణ జరుగు ప్రదేశాలలో ఈ వ్యాధి వస్తుంది, ఊపిరితిత్తులకు కాకుండా శరీరంలోనే ఏ ఇతర భాగాలకొస్తే ఆ వ్యాధిని ఎకస్ట్రా పల్మనరీ టీబీ అంటారు. టీబీ రోగులకు ఉచిత వైద్యం..ప్రభుత్వ సాయం కూడా.. టీబీ లక్షణాలు ఉన్నట్లుగా అనుమానం ఉన్నవారు సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లేదా జిల్లా క్షయ నివారణ కార్యాలయంలో సిబినాట్, ట్రూనాట్ కాట్రిడ్జ్ బేస్డ్ న్యూక్లిక్ యాసిడ్ అప్లిఫికేషన్ టెస్టింగ్ ద్వారా తెమడ పరీక్ష కాకుండా మిగితా బయాలజికల్ శాంపిల్స్ అన్నింటిని పరీక్ష చేయవచ్చు. తద్వారా 2 గంటల్లో వ్యాధిని నిర్ధారించవచ్చు. రోగి స్థితిగతులకు అనుగుణంగా చికిత్స అందిస్తారు. వారందరికీ కూడా టీబీ మందులు అందించడం జరుగుతోంది. పిల్లలకు బీసీజీ వ్యాక్సినేషన్ ఇవ్వాలి. వ్యాధి నిర్ధారణ అయిన వారు విధిగా డాక్టర్లు చెప్పినట్లుగా మందులు వేసుకోవాలి. వ్యాధి లక్షణాలు తగ్గినా, వైద్యం మధ్యలో ఆపకూడదు. మందులు వాడే సమయంలో రియాక్షన్లు వస్తే భయపడకుండా డాక్టరును సంప్రదించాలి. రోగుల ఇంట్లో 6 ఏళ్ల లోపు పిల్లలుంటే డాక్టర్ సలహా మేరకు మందులు ఇప్పించాలి. వ్యాధి నిర్ధారణ అయినట్లయితే టీబీ మందులు ఆశా వర్కర్ల ద్వారా ఇప్పించడం జరుగుతుంది. టీబీ వ్యాధికి నిర్ధారణ పరీక్షలు మందులు పూర్తిగా ఉచితంగా అందిస్తారు. టీబీ మందులు వాడుతున్న వారికి పోషకాహార సహాయం కింద నెలకు రూ.500ల చొప్పున ఆరు నెలల కాలానికి అందిస్తారని తెలియజేసారు.అదేవిదంగా ఈ రోజు ఆశ డే సందర్భంగా వైద్య సిబ్బంది తో జాతీయ కార్యక్రమాలపై సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపెర్వైసోర్స్ కృష్ణ, సుదర్శన్, ఆచార్యులు, లక్ష్మీకుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది, ఏ ఎన్ ఎం ఎస్, ఆశ ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గచ్చిబౌలిలో హైడ్రా కూల్చివేతలు..

### సంధ్యా కన్వెన్షన్‌హాల్ నేలమట్టం

రిలింగంపల్లి, సాక్ష్యం ప్రతినిధి : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, ప్రభుత్వ




స్థలాల పరిరక్షణ కోసం ఏర్పాటైన హైడ్రా మళ్లీ కూల్చివేతలు మ్మొదలుపెట్టింది. గచ్చిబౌలిలో సంధ్యా కన్వెన్షన్ సెంటర్‌లోని అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేస్తున్నారు. ఎఫ్‌సీఐ లేఅవుట్‌లో అక్రమాలు జరిగాయని ఫిర్యాదు రావడంతో హైడ్రా చర్యలు తీసుకుంది. మినీ హాల్, ఫుడ్‌కోర్ట్‌తో పాటు పలు షెడ్లను కూల్చివేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ స్థలాలు, నాలాల పరిరక్షణ కోసం హైడ్రా వ్యవస్థను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. గతేడాది జులైలో హైడ్రాను ఏర్పాటు చేయగా... సినీ హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ సహా.. ఇప్పటి వరకు వందల సంఖ్యలో అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేశారు. అయితే గత కొన్ని రోజులుగా సైలెంట్‌గా ఉన్న హైడ్రా బుల్డోజర్లు.. మళ్లీ అక్రమ నిర్మాణాలపై దూసుకెళ్లాయి. నేడు హైదరాబాద్ గచ్చిబౌలిలోని పలు అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసారు. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న సంధ్యా కన్వెన్షన్ సెంటర్‌లోని మినీ హాల్, ఫుడ్‌కోర్ట్‌లను హైడ్రా అధికారులు కూల్చివేస్తున్నారు.
గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 124, 127లలోని దాదాపు 20 ఎకరాల భూమిలో గతంలో ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (%ఖీజ×%) లేఅవుట్ వేసింది. ఈ లేఅవుట్‌లో ప్లాట్లు కొనుగోలు చేసిన 162 మంది.. సంధ్యా కన్వెన్షన్ యజమానులు తమ



సొసైటీ లేఅవుట్‌లో అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని హైడ్రాకు ఫిర్యాదు చేశారు. గతంలో వేసిన లేఅవుట్‌ను మార్చి, రోడ్లు, పార్కులను ఆక్రమిస్తూ సంధ్యా కన్‌స్ట్రక్షన్ అనేక అక్రమ కట్టడాలు చేపట్టిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు... ఉదయం నుంచి అనుమతులు లేని నిర్మాణాలను తొలగించే పనిని ప్రారంభించారు. సంధ్యా కన్వెన్షన్‌కు చెందిన మినీ హాల్, వంటగదులు, విశ్రాంతి గదులతో పాటు, లేఅవుట్‌ను ఆక్రమించి నిర్మించిన రేకుల కంచె, జీం2గా నిర్మించిన మూడు ఇనుప షెడ్లను తొలగించారు. మరికొన్ని నిర్మాణాలను కూల్చివేయనున్నట్లు హైడ్రా అధికారులు వెల్లడించారు కాగా, అక్రమ నిర్మాణాలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు.. ప్రత్యేకంగా హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సైతం ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. బుద్ధభవన్ సమీపంలోని ఒక భవనంలో రెండు అంతస్తుల్లో ఈ పోలీస్ స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. ఈ నెల 8న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పోలీస్ స్టేషన్‌ను ప్రారంభించనున్నట్లు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ వెల్లడించారు. ఈ పోలీస్ స్టేషన్‌లో ఒక ఏసీపీ, ఆరుగురు ఇన్‌స్పెక్టర్లు, 12 మంది ఎస్ఐలు, 30 మంది కానిస్టేబుళ్లతో పాటు 70కి పైగా సిబ్బంది అందుబాటులో ఉంటారన్నారు. ఈ ప్రత్యేక పోలీస్ స్టేషన్ భూకబ్జాలతో పాటు అక్రమ ఇసుక దందాపై కూడా ప్రత్యేకంగా దృష్టి సారించనున్నట్లు చెప్పారు. నగరంలో అక్రమాలకు పాల్పడే వారిని కటకటాల వెనక్కి పంపేందుకు చర్యలు తీసుకుంటున్నామని హైడ్రా కమిషనర్ వెల్లడించారు.

## గూడెం ఆస్పత్రిలో ఇద్దరు వైద్యుల నిర్లక్ష్యం

### విచారణకు ఆదేశించిన మంత్రి సత్యకుమార్

అమరావతి,మే6(సాక్ష్యం): జగన్ ప్రభుత్వ హయాంలో అన్ని రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. ఆ జాబితాలో వైద్య ఆరోగ్య శాఖ సైతం ఉంది. ఆ సమయంలో ప్రభుత్వ ఆసుపత్రిలో తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న రోగిని పట్టించుకోకుండా.. ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేసేందుకు వెళ్లిన ఇద్దరు ప్రభుత్వ వైద్యులపై శాఖాపరమైన సమగ్ర విచారణకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వై. సత్యకుమార్ మంగళవారం ఉన్నతాధికారులను ఆదేశించారు. 2022లో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో సివిల్ సర్జన్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.చక్రధర్, సివిల్ అసిస్టెంట్ సర్జన్ (అనస్థీషియా) డాక్టర్ ఎస్.రాకేష్ విధులు నిర్వహిస్తున్నారు. ఆ సమయంలో.. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతోన్న ఓ రోగిని సదరు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తీసుకు వచ్చారు. అతడికి చికిత్స చేయకుండా.. అదే సమయంలో ప్రైవేట్ ఆసుపత్రిలో ఒక రోగికి ఈ వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించారు.
అయితే ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందిన రోగి.. కొద్ది రోజుల తర్వాత మరణించాడు. దీంతో అతడి కుటుంబ సభ్యులు.. ఈ ఇద్దరి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే మరణించారని ఆరోపించారు. ఆ క్రమంలో ఈ విషయాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను కలిసి వారు ఫిర్యాదు చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఇద్దరు వైద్యులు.. ఈ ఘటనపై వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌కు లిఖిత పూర్వకంగా వివరణ ఇచ్చి.. క్షమాపణలు కోరారు. తాము మానవతా దృక్పథంతోనే ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేశామని.. అందులో తమ వైపు నుంచి ఎటువంటి తప్పూ లేదంటూ ఆ లేఖలో వారు వివరణ సైతం ఇచ్చారు.

# ఉదయం ఖాళీ కడుపుతో ఈ 10 ఫుడ్స్ అస్సలే తీసుకోవద్దు



ఉదయం లేవగానే ఖాళీ కడుపుతో కొన్ని పదార్థాలు తినడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, అజీర్తి వంటి ఇబ్బందులు వస్తాయని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల వాటిని తినకుండా ఉండడమే ఉత్తమమని చెబుతున్నారు. ఆ పదార్థాలేంటో ఇప్పుడు చూద్దాం!

ఆయిల్‌లో డీఫ్ ఫ్రై చేసిన పదార్థాలను ఉదయాన్నే తీసుకోవద్దని సూచిస్తున్నారు. దీని వల్ల నీళ్లు ఎక్కువగా తాగాల్సి పరిస్థితి వస్తుందట. ఇంకా అజీర్తి, పొట్ట ఉబ్బరం, ఇబ్బంది పెడతాయట.నిల్వ పచ్చళ్లు కూడా పరగడపున తినకపోవడమే మంచిదని చెబుతున్నారు. పచ్చళ్లలో ఉప్పు, నూనె, కారం ఎక్కువగా ఉంటాయి. ఇవి అజీర్తి, గ్యాస్ కలిగిస్తాయి కాబట్టి టిఫిన్ లో నిల్వ పచ్చళ్లు తినకపోవడమే మంచిదంటున్నారు.కారం, ఉప్పు, మసాలాలు ఎక్కువగా ఉన్న ఫుడ్ ఖాళీ పొట్టతో తింటే ఇబ్బందిగా ఉంటుందని చెబుతున్నారు. గుండెల్లో మంట ఇబ్బంది పెడుతుందట.ఈ జాబితాలో నిమ్మజాతి పండ్లు కూడా ఉన్నాయి. సిట్రస్ ఫ్రూట్స్ ఆరోగ్యానికి మంచివే అయినప్పటికీ వాటిని పరగడుపున తింటే గ్యాస్ సమస్య వస్తుందట. అందువల్ల నిమ్మ, నారింజ వంటివి ఖాళీ పొట్టతో తీసుకోవద్దని సూచిస్తున్నారు.ఉదయం లేవగానే మెజారిటీ జనాలకు కడుపులో కాఫీ, టీ పడాల్సిందే. అయితే ఏదైనా తిన్న తర్వాతనే అవి తాగాలని సూచిస్తున్నారు. ఏమీ తినకుండా తీసుకుంటే ఎసిడిటీ ఇబ్బంది పెడుతుందట.కార్బొనేటెడ్ డ్రింక్స్ (శీతల పానీయాలు) కూడా ఉదయాన్నే తీసుకోకూడదని చెబుతున్నారు. వీటిలోని కార్బొనేటెడ్ పొట్ట ఉబ్బరం కలిగిస్తుందని చెబుతున్నారు.ఇక స్వీట్స్ అనేవి అస్సలే తీసుకోవద్దని చెబుతున్నారు. పరగడుపున స్వీట్స్ తీసుకుంటే ఇన్సులిన్ స్థాయులు వేగంగా పెరుగుతాయట. అంతేకాకుండా జీర్ణాశయంలోని ఎంజైమ్స్ బద్ధకంగా మారతాయట.ఉదయం పూట కొవ్వు పదార్థాలు కూడా తీసుకోకపోవడమే మంచిదని సూచిస్తున్నారు. హార్డ్ ఛీజ్, ఫ్యాట్ ఎక్కువగా ఉండే పాల పదార్థాలు ఉదయాన్నే తీసుకోవడం వల్ల అజీర్తి కలుగుతుందట.ఖాళీ కడుపుతో ఐస్ క్రీమ్స్ కూడా తినకపోవడమే మంచిదట. ఇవి జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలిగిస్తాయని చెబుతున్నారు. ఇందులో కొవ్వుతోపాటు చక్కెర శాతం కూడా ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఇవి తింటే వికారంతోపాటు అజీర్తి సమస్యలు వస్తాయని చెబుతున్నారు.ఇక దానిమ్మ గింజలు కూడా పొద్దున్నే తీసుకోవద్దని అంటున్నారు. ఈ పండు ఆరోగ్యానికి మంచిదే అయినప్పటికీ, పరగడుపున తీసుకోకూడదని చెబుతున్నారు. ఇందులో ఉండే యాసిడ్ జీర్ణవ్యవస్థకు చిరాకుపరుస్తుందని గుండెల్లో మంటకూడ కారణం అవుతుందని అంటున్నారు.



## గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే ఈ అలవాట్లు మీకు ఉన్నాయా?

అన్నం, పాస్తా, బ్రెడ్ తరచూగా తింటున్నారా? ఈ అలవాట్లతో గుండె ఆరోగ్యం దెబ్బతింటుందట!

ఈ మధ్య కాలంలో చిన్న వయసులోనే చాలా మంది గుండె వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. ఇందుకు మారిన ఆహారపు అలవాట్లు, జీవనశైలి కారమణని నిపుణులు అంటున్నారు. అందుకే గుండె ఆరోగ్యంగా ఉండేందుకు వ్యాయామంతో పాటు ఒత్తిడిని తగ్గించుకోవాలని చెబుతున్నారు. ఇంకా వీటితో పాటు రోజూవారీ ఆహారంలో మార్పులు చేసుకోవాలని సూచిస్తున్నారు. అయితే, మనకు తెలియకుండా చేసే కొన్ని తప్పులు, అలవాట్లు వల్ల గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

సోడా ఎక్కువగా తాగడం: సోడా ఎక్కువగా ఉండే శీతల పానీయాలు తాగడం వల్ల గుండెకు హానీ చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇందులో అధికంగా ఉండే చక్కెర గుండెపై తీవ్ర చెడు ప్రభావం చూపుతుందని వెల్లడిస్తున్నారు. ఇంకా తరచూగా తాగడం వల్ల బరువు, రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయని వివరిస్తున్నారు. ఫలితంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఎక్కువని తెలిపారు.

### గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు

ప్రాసెస్‌డ్ మాంసం తినడం : ప్రిజర్వేటివ్‌లు వాడి నిల్వ ఉంచిన మాంసం తినడం వల్ల గుండె ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరిస్తున్నారు. ఇంకా సోడియం, కొవ్వులు ఉపయోగించి ఫ్రిజ్‌లో పెట్టిన మాంసం వల్ల కూడా ఇబ్బందులు వస్తాయని అంటున్నారు. ఇలా నిల్వ చేసిన మాంసం వల్ల శాచురేటెడ్ ఫ్యాట్స్, నైట్రేట్స్ శాతం పెరుగుతుందని.. ఫలితంగా గుండె ముప్పు ఎక్కువ అవుతుందని వివరిస్తున్నారు.

పాస్తా, బ్రెడ్, అన్నం ఎక్కువగా తినడం : మనలో చాలా మంది రోజూవారీ ఆహారంలో అన్నం, పాస్తా, బ్రెడ్ తీసుకుంటుంటారు. అయితే, ఇందులో అధికంగా ఉండే కార్బోహైడ్రేట్స్ రక్తంలో చక్కెర స్థాయులను, బరువును పెంచేలా చేస్తాయని వెల్లడిస్తున్నారు. వీటికి బదులుగా ఫైబర్ అధికంగా ఉండే తృణధాన్యాలు తీసుకోవడం వల్ల ఇవి అదుపులో ఉంటాయని సూచిస్తున్నారు.

గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు

చిప్స్ ఎక్కువగా తినడం : మనలో చాలా మందికి ముఖ్యంగా చిన్నారులు, యువత చిప్స్ ఇష్టంగా తింటారు. కానీ ఇందులో ఎక్కువగా ఉండే సోడియం, ట్రాన్స్ ఫ్యాట్ గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయని హెచ్చరిస్తున్నారు. ఉప్పును ఎక్కువగా వాడడం వల్ల రక్తపోటు పెరిగి గుండెపై ఒత్తిడి పడుతుందని వివరిస్తున్నారు.

గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీసే అలవాట్లు

ఐస్‌క్రీములు తరచూగా తినడం : చక్కెర, శాచూరేటెడ్ ఫ్యాట్స్‌తో నిండి ఉన్న ఐస్ క్రీములు తినడం వల్ల గుండె ఆరోగ్యానికి మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. తరచూగా ఐస్ క్రీములు తినడం వల్ల బరువు పెరగడానికి అవకాశం ఉంటుందని అంటున్నారు. ఇంకా రక్తంలో చక్కెర, కొవ్వు స్థాయులు పెరుగుతాయని హెచ్చరిస్తున్నారు.

గుండె ఆరోగ్యం

నిలబడి ఆహారం తినడం : నిల్చొని ఆహారం తినడం హానీ చేసే అలవాటు కాకపోయినా.. జీర్ణక్రియపై ప్రభావం పడుతుందని నిపుణులు అంటున్నారు. ఇలా చేయడం వల్ల జీర్ణక్రియ మందగించడంతో పాటు ఎక్కువగా ఆహారం తీసుకుంటామని తెలిపారు. ఫలితంగా శరీరానికి అవసరమైన దాని కన్నా ఎక్కువగా తీసుకుని.. బరువు పెరుగుతారని వివరిస్తున్నారు.

త్వరగా, ఎక్కువగా తినడం : ఈ మధ్య కాలంలో చాలా మంది సమయం లేక త్వరగా తినేస్తున్నారు. ఇలా త్వరగా, ఎక్కువగా తినడం వల్ల గుండెకు హానీ చేస్తుందని నిపుణులు అంటున్నారు. వేగంగా తినడం వల్ల తెలియకుండానే ఎక్కువ ఆహారం తీసుకుంటారని.. ఫలితంగా ఊబకాయం బారిన పడతారని తెలిపారు. దీంతో గుండె వ్యాధులు వచ్చే ముప్పు పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.

## మీలో ఈ లక్షణాలు ఉన్నాయా?



వీటిని నిర్లక్ష్యం చేస్తే కిడ్నీ వ్యాధుల ముప్పు ఎక్కువ!

మనం ఆరోగ్యంగా ఉండాలంటే కిడ్నీల పనితీరు సరిగ్గా జరగాలని నిపుణులు చెబుతున్నారు. ఇవి శరీరంలోని మలినాలను తొలగించి ఆరోగ్యంగా ఉండేలా చేస్తాయని అంటున్నారు. ఇవి సమర్థంగా పనిచేయడం వల్ల అనేక దీర్ఘకాలిక సమస్యలు వచ్చే ప్రమాదం తగ్గుతుందని వెల్లడిస్తున్నారు. కానీ, ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీ వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, మూత్ర పిండాల వ్యాధులు వచ్చే ముందు కనిపించే లక్షణాలను గమనించి చికిత్స తీసుకుంటే తీవ్రం కాకముందే తప్పించుకోవచ్చని చెబుతున్నారు. మార్చి 13న ప్రపంచ కిడ్నీ డే నేపథ్యంలోనే ఆ లక్షణాలేంటో ఇప్పుడు తెలుసుకుందాం.

మూత్రంలో మార్పులు: కిడ్నీ వ్యాధులు వచ్చే ముందు మూత్రంలో మార్పులు కనిపిస్తాయని నిపుణులు చెబుతున్నారు. తరచూ మూత్రానికి వెళ్లడం, ముఖ్యంగా రాత్రి సమయంలో సాధారణం కంటే ఎక్కువగా మూత్ర విసర్జన, మూత్రంలో నురగ, రక్తం పడడం, ఇంకా మూత్రం పోసే సమయంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయని వెల్లడిస్తున్నారు. శరీరంలోని మలినాలను మూత్రం ద్వారా కిడ్నీలు బయటకు పంపిస్తాయని.. అందుకే కిడ్నీలో తలెత్తే మార్పులను నిర్లక్ష్యం చేయవద్దని సూచిస్తున్నారు.

### మూత్రంలో రక్తం

వాపు : మూత్ర పిండాలు పనితీరు సరిగ్గా జరగని సమయంలో శరీరంలోని ద్రవాలు వివిధ భాగాల్లో పేరుకుపోతాయని నిపుణులు అంటున్నారు. ఫలితంగా వాపు సమస్య వస్తుందని చెబుతున్నారు. కాళ్లు, మడమలు, చేతులు, ముఖం, కళ్ల చూట్టూ వాపు కనిపిస్తుందని సూచిస్తున్నారు. ఈ సమస్యలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు.

అలసట : మీకు అలసటగా ఉందా? విశ్రాంతి తీసుకున్నా సరే తగ్గట్లేదా? అయితే, మూత్రపిండాల్లో సమస్యకు కారణమయ్యే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కిడ్నీల పనితీరు మందగించి రక్తంలోనే మలినాలు నిలిచి బలహీనంగా చేస్తాయని వెల్లడిస్తున్నారు. ఇంకా శరీరానికి ఆక్సిజన్ తక్కువగా అందడం వల్ల అనిమీయా ప్రమాదం ఉందని తెలిపారు. అందుకే తరచూగా నీరసం, అలసటగా అనిపిస్తే జాగ్రత్త పడాలని సూచిస్తున్నారు.

### అలసట

చర్మ సమస్యలు : దురద, చర్మ సమస్యలు కూడా కిడ్నీ వ్యాధులకు ముందస్తు హెచ్చరికలని నిపుణులు అంటున్నారు. కిడ్నీల పనితీరు తగ్గినప్పుడు శరీరంలోని మలినాలు బయటకు కాకుండా రక్తంలో పేరుకుపోయి చర్మ సమస్యలు వస్తాయని తెలిపారు. దురద, పొడి చర్మం, ర్యాషెస్ లేకుండా భరించలేని దురద, చర్మంలో మార్పులు వస్తాయని వెల్లడిస్తున్నారు. ముఖ్యంగా ఎలాంటి క్రీములు వాడినా ఫలితం లేకపోతే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

### దురద

వికారం, వాంతులు : ఇవి కూడా మూత్ర పిండాల సమస్యకు లక్షణాలేనని నిపుణులు అంటున్నారు. శరీరంలోని మలినాలు రక్తంలో పేరుకుపోయి.. జీర్ణవ్యవస్థపైనా ప్రభావం చూపుతాయని తెలిపారు. ఫలితంగా కొంచెం తిన్నా కడుపు నిండిన భావన, నోటి నుంచి దుర్వాసన, ముఖ్యంగా ఉదయాన్నే వికారం, వాంతులు చేసుకుంటారని చెబుతున్నారు. వీటిని నిర్లక్ష్యం చేస్తే బరువు తగ్గడం, పోషకాహార లోపానికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు.

### వికారం, వాంతులు

తిమ్మిర్లు : తరచూగా కండరాల్లో తిమ్మిర్లు ముఖ్యంగా కాళ్లలో రావడం కిడ్నీ వ్యాధులకు హెచ్చరిక అని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో క్యాల్షియం, ఫాస్పరస్, పొటాషియం లాంటి ముఖ్యమైన ఖనిజాలు తగ్గడం, ఎలక్ట్రోలైట్లు పనితీరు వల్ల ఈ సమస్య వస్తుందని వెల్లడిస్తున్నారు. డీ హైడ్రేషన్ కావడం వల్ల కూడా తిమ్మిర్లు వస్తాయని అంటున్నారు.

తిమ్మిర్లు

### వైద్యులను ఎప్పుడు సంప్రదించాలి?

అయితే, ఈ లక్షణాలుంటే కచ్చితంగా కిడ్నీ వ్యాధులు వచ్చినట్లు భావించవద్దని నిపుణులు చెబుతున్నారు. అలాగనీ నిర్లక్ష్యం చేయకూడదని అంటున్నారు. వీటిలో అనేక లక్షణాలు మీకు కనిపిస్తుంటే వైద్యులను సంప్రదించి సలహాలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా మధుమేహం, అధిక రక్తపోటు ఉన్నవారు కిడ్నీ ఫంక్షన్ టెస్ట్ చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ లక్షణాలను గమనించి జాగ్రత్తపడడం వల్ల వ్యాధి తీవ్రం కాకముందే జాగ్రత్తపడవచ్చని సలహా ఇస్తున్నారు.

## బీపీ, షుగర్ ఉన్నవాళ్లు మందు తాగొచ్చా?



ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా మెజార్టీ జనాలు డయాబెటిస్ బాధితులే. ఒక్కసారి షుగర్ ఎటాక్ అయితే నిత్యం మందులు వాడాల్సిందే. అంతేకాకుండా తినే ఆహారం విషయంలో కూడా పలు జాగ్రత్తలు తీసుకోవాల్సిందే. ఈ క్రమంలోనే మధుమేహులు మద్యం తాగొచ్చా? తాగితే ఏం జరుగుతుంది? అనే సందేహాలు వస్తుంటాయి. మరి దీనికి నిపుణుల సమాధానం ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.ఈ రోజుల్లో చాలా మందికి మద్యం తాగే అలవాటు ఉంది. అయితే ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయమేమిటంటే మందు తాగడం వల్ల డయాబెటిస్ వచ్చే అవకాశం ఎక్కువని, ఇక మధుమేహం ఉన్నవారు ఆల్కహాల్ తాగితే మరికొన్ని అనారోగ్య సమస్యలు వచ్చే ఛాన్స్ ఉంటుందంటున్నారు. అసలు డయాబెటిస్‌తో బాధపడుతున్నవారు మద్యం తాగకపోవడమే మంచిదని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ ఎస్ మనోహర్ అంటున్నారు. డయాబెటిస్‌కు మద్యం తోడైతే అగ్నికి ఆజ్యం పోసినట్లే అని వివరిస్తున్నారు. ఎందుకంటే మధుమేహులకు సహజంగానే నాడులు దెబ్బతినే ముప్పు ఎక్కువని, దీనికి తోడు డ్రింక్ చేయడం వల్ల ఈ సమస్య మరింత తీవ్రమవుతుందని అంటున్నారు. ఎంత ఎక్కువకాలం నుంచి డయాబెటిస్‌తో బాధపడుతుంటే అంత ఎక్కువగా నాడులు దెబ్బతినే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు.దీని కారణంగానే చాలా మంది కాళ్లు చేతుల తిమ్మిర్లు, మంట పెట్టటం, సూదులతో పొడిచినట్టు అనిపించటం వంటి సమస్యలతో ఇబ్బందులుపడతారని అంటున్నారు. ఇక దీనికి మద్యం కూడా తోడైతే సమస్య మరింత తీవ్రమవుతుందని, ఇంకాస్త త్వరగా నాడులు దెబ్బతినే అవకాశం ఉంటుందని చెబుతున్నారు. ఈ కారణంగా కాళ్లు మొద్దుబారి, పుండ్లు పడొచ్చని, ఒకవేళ పుండ్లు మానకపోతే వేళ్లు, పాదాలు, కాళ్లు తొలగించాల్సి రావొచ్చని అంటున్నారు. ఇవేకాకుండా ఇంకొన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉంది.

సాధారణంగానే షుగర్ ఉన్నవారిలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉండవు. అదే వారు ఆల్కహాల్ సేవించడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలలో చాలా మార్పులు సంభవిస్తాయి. ముఖ్యంగా మద్యం రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. ఇది హైపోగ్లైసీమియాకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు చాలా తక్కువగా ఉండే పరిస్థితిని హైపోగ్లైసీమియా అంటారు. చెమటలు పట్టడం, వణుకు, ఆకలి, బలహీనత, మూర్ఛ వంటివి దీని లక్షణాలు. ఇక దీనిని నియంత్రించకుండా వదిలేస్తే ఆకస్మిక మరణానికి దారితీయవచ్చంటున్నారు నిపుణులు.కాబట్టి డయాబెటిక్ రోగులు వీలైనంత వరకు మద్యానికి దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ఒకవేళ ఎప్పుడైనా మద్యం తాగాల్సి వస్తే విధిగా భోజనం చేసి, ఆ తర్వాత మాత్రలు వేసుకోవాలని సూచిస్తున్నారు. మద్యం తాగాక భోజనం చేయకపోతే మందులు వేసుకోవద్దని అంటున్నారు. అలాగే ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని జనరల్ ఫిజీషియన్ డాక్టర్ మనోహర్ చెబుతున్నారు.

## నడుము నొప్పి ఉంటే కిడ్నీలో రాళ్లు ఉన్నట్లేనా?

ఈ మధ్య కాలంలో చాలా మంది కిడ్నీలో రాళ్ల సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. అయితే, ప్రారంభ దశలోనే దీనిని గుర్తించడం ద్వారా సులభంగా సమస్యను తగ్గించుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. కానీ, చాలా మందికి అసలు కిడ్నీలో రాళ్లు ఉంటే ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయో తెలియక సమయాన్ని వృథా చేస్తుంటారు. ఈ నేపథ్యంలోనే అసలు కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి? దీని లక్షణాలు ఏంటి? అనే విషయాన్ని ఇప్పుడు తెలుసుకుందాం.

కిడ్నీలో రాళ్లు ఎలా ఏర్పడతాయి: మూత్ర పిండాల్లో రాళ్లు కాల్షియం అక్సినేట్, కాల్షియం ఫాస్ఫేట్ రెండు రకాలుగా ఉంటాయి. మూత్రంలో ఘన పదార్థాలైన సోడియం, పొటాషియం, యూరిక్ యాసిడ్, కాల్షియంతో పాటు రకరకాల పదార్థాలు ఉంటాయి. ఈ ఘన పదార్థాలు మూత్రంలో కరగకుండా ఉంటే అవి చిన్న చిన్న గుళికలుగా మారుతాయని నిపుణులు తెలిపారు. ఇలా మూత్రంలోని కొన్ని రసాయనాలు బయటకు వెళ్లకుండా లోపలే పేరుకుపోవటం వల్ల తలెత్తే స్ఫటికాలు కిడ్నీలో రాళ్లకు దారితీస్తాయని వివరిస్తున్నారు.

మూత్ర పిండాలు

కిడ్నీలో రాళ్లు ఉంటే కనిపించే లక్షణాలు ఇవే: నడుమునొప్పి, కడుపునొప్పి: కిడ్నీలో రాళ్ల సమస్యతో బాధపడే వారిలో ఎక్కువగా నడుమునొప్పి, కడుపునొప్పి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. మూత్రనాళంలో రాయి అటుఇటు కదిలిన్నప్పుడు నొప్పి వస్తుందని తెలిపారు. ఇంకా రాయి మూత్రనాళంలో అడ్డుపడి కిడ్నీపై ఒత్తిడి పెంచుతుందని.. ఫలితంగా కిడ్నీ నొప్పి అకస్మాత్తుగా వస్తుందని వివరిస్తున్నారు. కిడ్నీలో పెద్ద రాళ్లు ఉంటే నొప్పి ఎక్కువగా ఉంటుందని అంటున్నారు.

కడుపు నొప్పి : మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట: కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్ర విసర్జన సమయంలో విపరీతమైన నొప్పి లేదా మంటగా ఉంటుందని తెలిపారు. రాయి మూత్రాశయం, బ్లాడర్ మధ్యలో ఉన్నప్పుడు ఈ నొప్పి వస్తుందని అంటున్నారు. ఒకవేళ కిడ్నీలో రాళ్ల సమస్యను గుర్తించకపోతే అని యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్కు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఒకవేళ మీకు ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ను సంప్రదించడం మంచిదని సూచిస్తున్నారు.

మూత్రవిసర్జన సమయంలో నొప్పి లేదా మంట

తరచుగా బాత్రూమ్కు వెళ్లడం: కిడ్నీలో రాళ్లు ఉన్న వారు తరచూగా మూత్ర విసర్జన చేస్తారని నిపుణులు చెబుతున్నారు. సాధారణ వ్యక్తులతో పోలిస్తే ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేస్తారని.. రాత్రి, పగలు అనే తేడా లేకుండా ఈ లక్షణం కనిపిస్తుందని వివరిస్తున్నారు.

మూత్రంలో రక్తం: ఇంకా కిడ్నీలో రాళ్ల సమస్య ఉన్నవారిలో మూత్రంలో రక్తం కనిపిస్తుందని నిపుణులు అంటున్నారు. రక్తం ఎరుపు, గులాబీ లేదా గోధుమ రంగులో ఉంటుందని.. ఒక్కోసారి రక్తంలో కణాలు, మైక్రోస్కోప్ లేకుండా చూడలేనంత చిన్నవిగా ఉంటాయని తెలిపారు. దీన్ని 'మైక్రోస్కోపిక్ హెమటూరియా' అంటారని చెబుతున్నారు.

మూత్రంలో రక్తం మూత్రం దుర్వాసన: సాధారణంగా ఆరోగ్యంగా ఉండే వ్యక్తుల్లో మూత్రం వాసన రాదని.. కానీ, కిడ్నీలో రాళ్ల సమస్య ఉంటే మూత్రం నురుగుతో పాటు దుర్వాసన వస్తుందని అంటున్నారు. ఇంకా యూరినరీ ట్రాక్ ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడూ కూడా మూత్రం ఇలానే వస్తుందని చెబుతున్నారు. బ్యాక్టీరియా కారణంగా యూరిన్ దుర్వాసన వస్తుందని వివరిస్తున్నారు.

కొద్దిగా మూత్ర విసర్జన చేయడం: ముఖ్యంగా మూత్రం పోసే సమయంలో ఇబ్బందులు తలెత్తుతాయని నిపుణులు అంటున్నారు. మూత్రపిండాల్లో కొన్నిసార్లు పెద్ద రాళ్లు మూత్ర నాళంలో చిక్కుకుపోతాయని.. దీని వల్ల మూత్ర విసర్జన సాఫీగా జరగదని చెబుతున్నారు. ఇంకా మూత్ర ప్రవాహాన్ని రాళ్లు అడ్డుకుంటాయని.. ఫలితంగా వాష్రూమ్కు వెళ్లిన ప్రతి సారి కొద్ది మొత్తంలో మూత్రం వస్తుందని వివరిస్తున్నారు.

మూత్ర పిండాలు

వికారం, వాంతులు: మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారికి వికారం, వాంతుల లక్షణాలు సాధారణంగా కనిపిస్తుంటాయని నిపుణులు అంటున్నారు. దీని వల్ల నొప్పి కూడా ఎక్కువగా బాధ పెడుతుంటుందని వివరిస్తున్నారు.



చలి జ్వరం: ఇంకా మూత్రపిండాల్లో రాళ్లు ఉన్నవారిలో చలి జ్వరం లక్షణాలు ఉంటాయని చెబుతున్నారు. ఎందుకంటే కిడ్నీలో ఉండే రాళ్లు మూత్ర నాళాన్ని అడ్డుగా ఏర్పడి మూత్రం బయటకి విసర్జితం కాకుండా చేస్తుందని తెలిపారు. ఇలా రాళ్లు అడ్డుపడటం వల్ల మూత్రం తిరిగి కిడ్నీలోకి చేరి ఇన్ఫెక్షన్కి దారి తీసి.. ఇన్ఫెక్షన్ వల్ల చలి జ్వరం వస్తుందని వివరిస్తున్నారు.

## వేసవి బైబిల్ తరగతులను ప్రారంభించిన
## కోదాడ యునైటెడ్ పాస్టర్ అసోసియేషన్ రేవ డా యేసయ్య







**కోదాడ మే 6 (సాక్ష్యం)** నయా నగర్ బాప్టిస్ట్ చర్చిలో ఆరు రోజుల వేసవి బైబిల్ తరగతులను యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఇట్టి తరుగతులను పిల్లలకు వేసవి విడుపుగాను, ఆధ్యాత్మిక విషయాల్లో బోధిస్తూ ఆటలు పాటలతో ఉల్లాసంగా గడపటానికి ఎంతో దోహదపడతాయని పిల్లలు శారరకంగా, ఆరోగ్యంగా ఉండటానికి దోహదం చేస్తాయి అని ఆయన అన్నారు. మాజీ మున్సిపల్ క్రిస్టియన్ సభ్యురాలు శ్రీమతి వంటపాక జానకి ఏసయ్య. మాజీ చీఫ్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శ్యాంబాబు ఏనోసు రమ్యశ్రీ పావని సరిత ప్రజ్వలిత మల్లిక విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ప్రత్యేక తరగతులకు శ్యాంబాబు కోటయ్య జగ్గు నాయక్ సుధా స్టీఫెన్ శీభాషాలని విద్యార్థులకు, వారికి కావలసిన భోజనాది కార్యాలను ఏర్పాటు పిల్లలను ప్రోత్సహించారు

## బిజెపి నర్మేట్ట మండల
## నూతన అధ్యక్షులుగా ధరావత్ రాజు నాయక్



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** జనగామ జిల్లా నర్మేట మండల బిజెపి నుతన అధ్యక్షునిగా మంగళవారం రోజున ధరావత్ రాజు నాయక్ గారిని ఏకగ్రీవంగా బిజెపి జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ నియమించడం జరిగింది. అనంతరం ధరావత్ రాజు నాయక్ మాట్లాడుతూ... బిజెపి పార్టీ బలోపితానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. కార్యకర్తలకు అందుబాటులో ఉండి కష్టసుఖాలలో పాలుపంచుకుంటా అన్నారు. అదేవిధంగా భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. నాపై ఉన్న నమ్మకంతో నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీ సౌద రమేష్ గారికి మరియు రాష్ట్ర నాయకులకు, జిల్లా కోర్ కమిటీ నాయకులకు మండల నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి
ఎస్సై మొగులయ్య



**నారాయణఖేడ్ మే 06( సాక్ష్యం న్యూస్ )** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నారాయణఖేడ్ ఎస్సై-2 మొగులయ్య తెలిపారు. నారాయణఖేడ్ లోని గ్రంథాలయం వద్ద అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు క్యూఆర్ కోడ్లను స్కాన్ చేయరాదని, ఇటీవల కాలంలో ఆన్లైన్ లో జాబ్ పేరుతో మోసపూరిత ఫోన్ లు వస్తున్నాయని తెలిపారు. అపరిచిత వ్యక్తుల నుండి పార్సిల్ వచ్చిందని లేదా ఇతర విషయాల పైన కాల్స్ వస్తే అప్రమత్తంగా ఉండాలి అన్నారు. సైబర్ నేరాలకు గురైతే నేరుగా 1930 లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని తెలిపారు. హెడ్ కానిస్టేబుల్ గోపాల్, కానిస్టేబుల్ ముజామిల్,సంకీర్తన్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

## పుల్లగారి వెంకటేష్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్
## అందజేయించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి!
మండల మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్ బాయ్!



**సాక్ష్యం న్యూస్,శివంపేట.** శివంపేట మండల కేంద్రంలోని దొంతి గ్రామనీకి చెందిన పూలగారి వెంకటేశ ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో చూయించుకోవడం జరిగింది బాధితునికి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 60 వేల రూపాయల చెక్కును స్థానిక శాసనసభ్యులు వాకిటి సునీత లక్ష్మారెడ్డి కృషితో ప్రభుత్వము ద్వారా 60 వేల రూపాయలు మంజూరు చేయించడం జరిగినది అని మాజీ మండల కోసం సభ్యులు లాయక్ బాయ్ అన్నారు. అనంతరం లాయర్ బాయ్ మాట్లాడుతూ బాధితులకి ఆపదలో ఆదుకున్న స్థానిక శాసనసభ్యులు బాధిత కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలుపడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి ఆరస్ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ ఎంపీటీసీ లక్ష్మీ కుమార్, నీరుడి బాబు , ముత్యాలు, జెసిబి సత్యనారాయణ ,రాహుల్ , గంగం నరేందర్ ,కుమ్మరి కృష్ణ ,హరి ,శ్రీకాంత్ రెడ్డి ,దశరథ, మేస్త్రీ వెంకటేష్ ,రాములు ,మెతుకు వెంకటేశ ,రాము ,ఉప్పరి శ్రీనివాస్, మెతుకు విట్టల్ ,బొడ్డు సుధాకర్, కుమార్, శ్రీనివాస్ ,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటా
బచ్చన్నపేట మండల అభివృద్ధికి కృషి చేస్తాను
సమస్యల పరిష్కారంకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటాను
బచ్చన్న పేట ముఖ్యనాయకులు, కార్యకర్తలతో ఎమ్మెల్యే డా. పల్లా



**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్:** ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటాను. బచ్చన్న పేట మండల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తాను..సమస్యల పరిష్కారంకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని జనగామ ఎమ్మెల్యే డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి గారు అన్నారు. మంగళవారం ఘట్కేసర్ లో బచ్చన్న పేట మండల నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా మాట్లాడుతూ బిఆర్ ఎస్ రజ తోత్సవ సభ విజయవంతానికి కృషి చేసిన మండల నాయకులకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో ప్రతి పేదోడికి సంక్షేమ పథకాలు అందేలా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపిన 5 గురికి జైలు, 21 మందికి జరిమాన

**ఆర్మూర్ సాక్ష్యం న్యూస్:** నిజాంబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడిపిన పలువురికి జైలు శిక్ష, జరిమానాలు విధించినట్లు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య, ఐ.పి.యస్. మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సిపి ఆదేశానుసారంగా నిజామాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలలోమద్యం త్రాగి వాహనాలునడుపడం వలన 25 మందికి డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఆరవ తేదీన నిజామాబాద్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ పరిధిలలో పలు పోలీస్ స్టేషన్ల వారిగా పట్టుబడిన వారికి సంబంధింత పోలీస్ స్టేషన్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, జిల్లా మార్నింగ్ కోర్టులో హాజరు పర్చగా వారికి నూర్జహన్ బేగం స్పెషల్ జుడిషియల్ 2వ క్లాస్ మెజిస్ట్రేటు శిక్షలు విధించడం జరిగింది. టౌన్ 3 పి.యస్ పరిధిలోని అమందు రమేష్ , స్వస్థలం కోటగల్లి , కు 1 రోజు జైలు శిక్ష, టౌన్ 5 పి.యస్ పరిధిలోని పడమటి రాజు , స్వస్థలం ధర్మారం తండా, కు 2 రోజు జైలు శిక్ష. టౌన్ 5 పి.యస్ పరిధిలోని కేతవాత్ అజయ్ సింగ్ , స్వస్థలం: ధర్మారం తండా , కు 2 రోజు జైలు శిక్ష,నిజామాబాదు రూరల్ పి.యస్ పరిధిలోని మంజులోల్ల రాము స్వస్థలం కంటేశ్వర్ కు 2 రోజు జైలు శిక్ష,జక్రాన్పల్లి పి.యస్ పరిధిలోని అప్పల వినోద్ , స్వస్థలం: పడ్కల్ ,జక్రపల్లి , కు 2 రోజు జైలు శిక్ష లు విధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిపి ప్రజలకు పలు అంశాలపై వివరిస్తూ. ప్రజలు మద్యం సేవించి వాహనాలు నడపరాద నీ, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించి పత్రాలను సక్రమముగా ఉంచుకోవ లని సూచించారు.

## విజయవంతంగా సాగుతున్న జిమ్నాస్టిక్ శిక్షణ శిబిరం



**ఖానాపురం మే6 ( సాక్ష్యం న్యూస్ ) :** ఖానాపురం మండలం ధర్మరావుపేట గ్రామంలోని హైస్కూల్ నందు జిమ్నాస్టిక్ వేసవి శిక్షణ శిబిరం కోచ్ ఆరెల్లి శ్రీనివాస్ అద్వర్యంలో ఆరు రోజులుగా విజయవంతంగా సాగుతుంది. వేసవి శిక్షణ శిబిరంలో బాగంగా బడిఈడు పిల్లలు, హైస్కూల్ విద్యార్ధినీ విద్యార్థులు జిమ్నాస్టిక్ లో శిక్షణను పొందుతున్నట్లు జిమ్నాస్టిక్ కోచ్ శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థులకు అవసరమైన పోషకఆహారం లోభాగంగా పండ్లు,గ్రుడ్లు దాతలు మాజీ ఎంపీటీసి విజాకర్ రావు ,మాద్రిజు వెంకన్నలు అందిస్తున్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో క్రీడాపోటీలకు ఎంపికైన వారికి క్రీడా దుస్తువులు, అవసరమైన సహయ సహకారాలు అందిస్తామని మాద్రాజు వెంకన్న ఈసందర్భంగా తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసి విజాకర్ రావు, మాద్రిజు వెంకన్నలు గ్రామకార్యదర్శి అనిల్ రెడ్డి, రాజు, మల్లిఖార్జున్, అజయ్, సోమనర్సయ్య, ప్రభాకర్, శ్రీను, అసిస్టెంట్ కోచ్ నవీన్ తదితరులు పాల్గోన్నారు.

## గ్రామాలలో త్రాగు నీటికి ఇబ్బందులు లేకుండా సరఫరా చేయాలి జిల్లా కలెక్టర్
- ఇందిరమ్మ గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలి - మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్ జిల్లా ప్రతినిధి సాక్ష్యం న్యూస్ 6మే** జిల్లాలో వేసవి కాలంలో త్రాగు నీరు ఇబ్బందులు రాకుండా అధికారులు సమన్వయం తో పని చేస్తూ సమృద్ధిగా త్రాగు నీటి సరఫరా చేయాలనీ ఇందిరమ్మ గృహాల సర్వే పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారుల ఆదేశించారు. మంగళవారం చిలిపి చెడు మండలం చిట్కుల్ గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు సర్వే మరియు గ్రామాలలో మంచినీటి ఎద్దడి సంబంధిత వాటిని క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించారు. ముందుగా ఇందిరమ్మ గృహ సర్వేపై లబ్ధిదారులతో స్వయంగా కలెక్టర్ మాట్లాడారు నిరుపేదలకు మాత్రమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నామన్నారు. వేసవికాలంలో మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాపై గ్రామస్తులతో కలెక్టర్ మాట్లాడారు. వేసవికాలంలో త్రాగునీటి సరఫరా సక్రమంగా జరిగేందుకు మిషన్ భగీరథ అధికారులు మండల పరిషత్ జిల్లా పరిషత్ పంచాయతీ అధికారులు సమన్వయంతో పని చేసి త్రాగునీటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. త్రాగు నీటి సరఫరా కోసం సమృద్ధిగా నీరు అందుబాటులో ఉన్నందున మిషన్ భగీరథ ద్వారానే ఇంటింటికి త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంచాలకులు సూచించారు. మిషన్ భగీరథలో అందుబాటులో ఉన్న అసిస్టెంట్ ఇంజనీర్లు, ఇతర సాంకేతిక సిబ్బంది షిఫ్టుల వారిగా 24 గంటలు పని చేస్తూ డిమాండ్ మేరకు అవసరమైన నీరు గ్రామీణ ప్రాంతాలకు చేరే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలలో ప్రతి ఇంటికి ప్రణాళిక బద్ధంగా నీటి సరఫరా చేయాలని , నీటి సరఫరా లో ఎదురయ్యే చిన్న చిన్న ఇబ్బందులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పరిష్కరించాలని అన్నారు. . ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మహిళల, బాలికల రక్షణ కోసమే సఖి సెంటర్లు





**నర్సంపేట మే6 (సాక్ష్యం న్యూస్ ) :** మహిళల, బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి అన్నారు. నర్సంపేట నియోజకవర్గంలోని చెన్నారావుపేట మండలం, ఖానాపురం మండలాల్లో ఆశ డే మీటింగ్ లో వరంగల్ సఖి సెంటర్ మరియు చైల్డ్ హెల్ప్ లైన్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారు సఖి సెంటర్ సేవలు, మహిళల హక్కులు చట్టాలపై, బాల్య వివాహాలపై, బాలల చట్టాలపై అవగాహన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా సఖి సెంటర్ లీగల్ కౌన్సిలర్ శోభారాణి, కేస్ వర్కర్ స్వప్న, చైల్డ్ హెల్ప్ లైన్ నుండి కేస్ వర్కర్ మౌనిక, డిస్ట్రిక్ చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్ నుండి పద్మలత సోషల్ వర్కర్ లు అవగాహన కల్పించారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అద్వర్యంలో మహిళా, శిశు, దివ్యాంగుల, మరియు వయోవృద్ధులశాఖ పనిచేస్తాయన్నారు. మహిళలకు మరియు పిల్లలకు, వృద్ధులకు అందించే సేవలు వివరించారు. మహిళల, బాలికల రక్షణ మరియు భద్రత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సఖి సెంటర్లను నడిపిస్తున్నాయని తద్వారా బాధిత మహిళలకు కౌన్సిలింగ్ పోలీస్, సహాయము, న్యాయ సహాయము, వైద్య సహాయము, తాత్కాలిక వసతి వంటి సేవలను ఉచితంగా 24 గంటలు అందుబాటులో ఉంటూ అందిస్తామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు రాలేని మహిళలు మహిళ హెల్ప్ లైన్ 181 కాల్ చేసినట్లయితే రెస్క్యూ చేయడం జరుగుతుందని తెలిపారు. వృద్ధులకి సమస్య ఉన్నట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14567 కి కాల్ చేయాలని తెలిపారు. బాలల కార్మికత, బాల్యవివాహాల నిరోధక చట్టం, ఫోక్సో చట్టం, పిల్లల దత్తత వంటి వాటిపై చైల్డ్ హెల్ప్ లైన్ టీం వివరించారు. ఇలాంటివి ఏమైనా గ్రామాల్లో ఆశ కార్యకర్తలు వారి పరిధిలో పనిచేస్తున్న క్రమంలో ఎవరైనా మహిళలు, పిల్లలు ఇబ్బందులకు గురైనట్లయితే మా దృష్టికి తీసుకురావాల్సిందిగా ఆశా కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఎంఓ అనిల్ కుమార్ , సిహెచ్ ఓ భద్రయ్య , హెచ్ ఈ వసంత , హెచ్ ఎస్ ప్రేమలత , ఎంపీ హెచ్ ఎస్ దేవిక , ఏఎన్ ఎం లు, ఆశా లు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ తల్లి జాతరల్లో పాల్గొన్న
## పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





**జనగామ జిల్లా బ్యూరో. సాక్ష్యం న్యూస్ :** పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి కొడకండ్ల మండల కేంద్రంలో మంగళవారం రోజున జరిగే రేణుక ఎల్లమ్మ తల్లి పండుగలో పాల్గొన్నారు. అలాగే అదే మండలంలోని సీఎం తండా గ్రామంలో నిర్వహించిన శ్రీ ఎల్లమ్మ మరియు దుర్గమ్మ తల్లి పండుగలకు మండల అధ్యక్షులు సురేష్ గారి ఆహ్వానం మేరకు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. పండుగ సందర్భంగా స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో తల్లులకు పూజలు చేశారు. ఈసందర్భంలో ఎమ్మెల్యే గారు తల్లుల దివ్య దర్శనం తీసుకుని, గ్రామ ప్రజల అభ్యున్నతికి, మంచి వర్షాలు కురవాలని, ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ప్రార్థించారు. ఎల్లమ్మ తల్లి మీద తనకున్న భక్తిని ఈ సందర్భంగా వారు వ్యక్తపరచారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామస్తులు ఎమ్మెల్యే గారిని ఆదరించి స్వాగతం పలికారు..

## చింతల వెంకట్ రామ్ రెడ్డి జన్మదిన సందర్భంగా ఆడపడుచులకు చీరలు దళితులకు డప్పుల పంపిణీ!

సివిఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు!






సాక్ష్యం న్యూస్, శివంపేట. శివంపేట మండల ఆపద్బాంధవుడు, ప్రజాసేవలో మరియు ఆధ్యాత్మిక సేవలో ముందుండే వ్యక్తి ప్రజలకు కష్టం వస్తే మరుక్షణం నేనున్నానంటూ భరోసా కల్పించే వ్యక్తి, మృతుల కుటుంబాలకు బాధితులకు అప్పన్న హస్తం అందించే వ్యక్తి మండల రైతుల అభివృద్ధికి విశేష కృషి చేసే వ్యక్తి శివంపేట మండల పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి జన్మదిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల మధ్య మరియు పివిఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు ప్రారంభమైనాయి. అంతకుముందు సివిఆర్ యువసేన ఆధ్వర్యంలో దంతాన్పల్లి గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం చింతల వెంకటరామిరెడ్డి తల్లిగారి దీవెనలు తీసుకున్నారు. అనంతరం సివిఆర్ యువసేన సభ్యులు రక్తదానం చేశారు. శివంపేట మండలంలోని పలు గ్రామాలలో ఆడపడుచులకు చీరలు పంపిణీ చేశారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాల దళితులకు డప్పులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చిలుముల సువాసిన్ రెడ్డి, నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, మాజీ జెడ్పిటిసిలు లక్ష్మీకాంతం, కమలాపూల్ సింగ్, శివంపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మరియు మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు మరియు సివిఆర్ యువసేన సభ్యులు తదితరులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు.

### రోహింగ్యాలను తరలించాలని

## వినతిపత్రం అందించిన బిజెపి నాయకులు





సాక్ష్యం(పాపన్నపేటమే 6) భారతీయ జనతా పార్టీ కేంద్ర రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జమ్మూ కాశ్మీర్ మహాల్గావ్ ప్రాంతంలో పర్యాటకులపై ఉగ్రవాదులు ప్రత్యేకంగా హిందువులను వేరుచేసి చంపినటువంటి సంఘటన మనకందరికీ తెలిసింది దీనిపట్ల కేంద్ర ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని దేశంలోని యావత్ సమాజానికి పిలుపునివ్వడం జరిగింది. పహాల్గంలో జరిగిన దాడిలో స్థానిక వ్యక్తుల సహకారంతో ఉగ్రవాదులు చెలిరేగిపోయారని అలాగే ఉగ్రవాదులకు సంబంధించిన మూలాలు దేశంలో కొన్ని ప్రాంతాలలో విస్తరించాయని అనుమానంతో అనుమానిత మదర్సాలలో దేశభక్తిని నూరిపోయాల్సినవారు దేశ వ్యతిరేక కార్యకలాపాలపై చిన్నారుల జీవితాలను నాశనం చేస్తున్నారని అలాంటి వ్యక్తులపై స్థానికంగా ఉన్న మండల ఎంఆర్ఓ మరియు ఎస్ఐ నిఘా పెంచాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలుజరగకుండా కొత్తగా గ్రామాలలోకి వస్తున్న వారిపై వారికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని సేకరించి విచారించాలని పాపన్నపేట మండల భాజపా పార్టీ ఈరోజు స్థానిక ఎస్ ఐ కి మరియు మండల ఎమ్మార్వో గారికి మెమోరండం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు బి కొండ రాములు మాజీ అధ్యక్షులు వడ్ల సంతోష్ చారి ప్రధాన కార్యదర్శి దుర్గ ప్రసాద్ మైనార్టీ నాయకులు గౌస్ పాషా బుల్లెట్ సీనియర్ నాయకులు మల్లెం నారాయణ దుర్గయ్య మాజీ సర్పంచ్ ఇమ్మానియేల్ ఆ కుల సుధాకర్ మండల నాయకులు బొక్కల భాగేష్ లక్ష్మణ్ వడ్ల బాగేష్ బీజేవైఎం నాయకులు జగదీష్ సతీష్ రాజు యువ నాయకులు గణేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీలపై విమర్శలు

కొట్టి పారేసిన మంత్రి జూపల్లి

హైదరాబాద్,మే6(సాక్ష్యం న్యూస్) హైదరాబాద్ వేదికగా అందాల పోటీలకు రంగం సిద్ధం అయ్యిం. ప్రపంచంలో ఉన్న సుందరీమణులు అంతా హైదరాబాద్ చేరుకుంటున్నారు. తెలంగాణ ఖ్యాతిని విస్తృత పరిచేందుకు ఈ అవకాశాన్ని ప్రభుత్వం బాగాను ఉపయోగించుకుంటోం. నిజానికి ఇదొక మార్కెట్. ఇక్కడ అతివల అందాన్ని ప్రదర్శించడమన్నది ఒక కళగానేచూడా. దీనిపై కొందరు విమర్శలు చేస్తున్నా, తెలంగాణకు మాత్రం ప్రయోజనకారిగానే ఉంటుందని భావించా. ఓ పక్క వడ్లు అమ్మేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతుంటే.. సిఎం రేవంత్ మాత్రం అందాల పోటీలపై దృష్టి పెట్టారని బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అందాల పోటీ పట్ల ఉన్న శ్రద్ధ రైతుల పట్ల లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం.. రైతులను గాకి వదిలేసిందని మండిపడ్డారు. ఇకపోతే అందాల పోటీలు అతివలను కించపరిచే వని, వారిని తక్కువ చేసి చూపేవిగా ఉంటాయని సిపిఐ నేత నారాయణ అభిప్రాయపడ్డారు. ఇది కూడా నిజం కాదు. ఈ పోటీల వల్ల తెలంగాణ టూరిజం వెలుగులోకి వస్తుం. మన వస్తువులకు ప్రపంచ మార్కెట్లో విలువ పెరుగుతుం. మరో రకంగా వ్యాపార కార్యకలాపాలు ఊపందుకుంటాయి. అదనంగా మన ఖజానాకు ఆదాయం కూడా వస్తుందనడంలో సందేహం లేదు. టూరిజం ప్రమోషన్, పెట్టుబడుల ఆకర్షణ కోసమే మిస్ వరల్డ్ పోటీలు నిర్వహిస్తున్నామని పర్యాటక శాఖమంత్రి జూపల్ల కృష్ణారావు అభిప్రాయపడ్డారు. తెలంగాణ పర్యాటకాన్ని ప్రపంచానికి చూపిస్తామన్నారు. మిస్ వరల్డ్ పోటీలపై కొందరు రాజకీయ కోణంలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. మిస్ వరల్డ్ పోటీలు ఏ కోణంలో చూస్తే అలా కనిపిస్తాయని.. ఈ ఈవెంట్కు వందల కోట్లు ఖర్చుపెట్టడం లేదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం రూ.5 కోట్లు మాత్రమే ఖర్చు చేస్తోందన్నారు. ప్రభుత్వం ఖర్చు చేసే రూ.5 కోట్లు- కూడా తిరిగి ప్రభుత్వానికి వస్తాయని తెలిపారు.అలాగే తాము ఫార్ములా ఈ రేసును కూడా తప్పు పట్టలేదన్నారు. నిబంధనలు ఉల్లంఘించి చేసిన కోట్ల రూపాయల చెల్లింపులను తప్పు పట్టామని స్పష్టం చేశారు. మమ్మల్ని విమర్శించడమే బీఆర్ఎస్ పని అంటూ మండిపడ్డారు. మాజీ మంత్రి హరీష్ రావుకు రైతుల గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో పంటలు ఎండినా రైతులకు పంట నష్టపరిహారం ఇచ్చారా అని ప్రశ్నించారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తాము పరిహారం ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో తరుగు పేరిట రైతులను దళారులు దోచుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ చేసే విమర్శల్లో పసలేదని మంత్రి జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలి..!



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 6 (సాక్ష్యం న్యూస్) సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అల్వాల వీరయ్యఅర్హులైన పేదలందరికీ ఎలాంటి షరతులు లేకుండా ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని సిపిఐ ( ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలవాల వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సిపిఐ (ఎం) మండల కమిటీ సమావేశం జరిగింది . ఈ సమావేశానికి వీరయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సమావేశంలో సిపిఐ (ఎం) జిల్లా నాయకులు గునుగంటి మోహన్, మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, పార్టీ ఆర్గనైజర్ బాణాల రాజయ్య, మండల కమిటీ సభ్యులు కొండ ఉప్పలయ్య, కందాల రమేష్, దొంతు మమత, తదితరులు పాల్గొన్నారు.

## మరిపెడ బిజెపి మండల రూరల్ అధ్యక్షుడు కట్టోజు గంగాధర్

– మహబూబాబాద్ జిల్లా బిజెపి కౌన్సిల్ సభ్యుడు భూక్యా సుధాకర్ నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 6 (సాక్ష్యం న్యూస్) మహబూబాబాద్ జిల్లా మరిపెడ బిజెపిమండల రూరల్ అధ్యక్షుడిగాకట్టోజు గంగాధర్ ,జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా గంగాధర్ విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నాకు ఇచ్చిన మరిపెడ బిజెపి మండల రూలర్ బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని అని అన్నారు. రూరల్ మండల అధ్యక్షునికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు బొగ్గు గనుల శాఖా మంత్రి వర్యులు కిషన్ రెడ్డి, హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ జిల్లా సంస్థాగత ఎన్నికల ఇన్చార్జి నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు వల్లబు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్ది రాజు రాంచందర్ రావు, రాష్ట్ర నాయకులు గాదె రాంబాబు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ నెంబర్ చీకటి మహేష్, కాపరబోయిన సత్యనారాయణ , పల్లె సందీప్, సింగారపు సతీష్, జిల్లా నాయకులకు మండల నాయకులకు నా యొక్క ధన్యవాదాలు.

### కేంద్ర ప్రభుత్వం తీసుకున్న కుల గణన

## జన గణన నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నాం

– బిజెపి మానుకోట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్



సాక్ష్యం న్యూస్ మే 06 దంతాలపల్లి ప్రతినిధి దంతాలపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మన భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి నాయకులు పాలాభిషేకం నిర్వహించారు అనంతరం బిజెపి మానుకోట జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి చీకటి మహేష్ గౌడ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం జనగణనతో పాటు కుల గణన చేస్తామని ప్రకటించడం పట్ల బిజెపి మానుకోట జిల్లా పక్షాన భారత ప్రభుత్వానికి నరేంద్ర మోడీ కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలతో అభిషేకం చేస్తున్నాం అన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగనల సర్వే తప్పుల తడకగా ఉందన్నారు కొంతమంది నివాసాలకు సర్వే బృందాలు వెళ్లకుండానే కుల గణన సర్వే నిర్వహించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన సర్వే కారణంగా కొన్ని కులాలకు నష్టం జరిగిందని అన్నారు. దేశవ్యాప్త జనగణన మరియు కుల గణన సర్వే దేశవ్యాప్తంగా చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామ్ చందర్రావు డోర్నకల్ నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్ తాడ పూర్ణచందర్ రెడ్డి, మండల అధ్యక్షులు గుండ గాని భరత్, జిల్లా కౌన్సిల్ సభ్యురాలు సర రెడ్డి రాణి రెడ్డి,మండల నాయకులు దాసరి మురళి, చిన్నాల ప్రవీణ్, కారు పోతుల ఉప్పలయ్య, పద్మాకర్ రెడ్డి, ప్రవీణ్, భీష్మ, మహంకాళి సురేష్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులు వెల్లడి

అత్యంత ధనవంతుడిగా ముందున్న జస్టిస్ విశ్వనాథన్

న్యూఢిల్లీ,మే6(సాక్ష్యం న్యూస్) సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఈ మేరకు వెబ్సైట్లో తమ ఆస్తుల వివరాలను పొందుపరిచారు. రాజకీయనాయకులు ముఖ్యంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేయలేని పనిని వారు చేసి ఆదర్శంగా నిచారు. ఏప్రిల్ 1న జరిగిన సుప్రీంకోర్టు జడ్జెస్ ఫుల్ కోర్టు మీటింగ్లో ఆస్తుల వివరాలు వెల్లడించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు సుప్రీంకోర్టు అధికారిక వెబ్సైట్లో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. సుప్రీం కోర్టులో మొత్తం 33 మంది న్యాయమూర్తులకు గాను 21 మంది జడ్జిలు తమ ఆస్తుల వివరాలను వెబ్సైట్లో ఉంచారు. ఈ క్రమంలో న్యాయమూర్తుల్లో అత్యంత ధనిక న్యాయమూర్తి జస్టిస్ కె.వి విశ్వనాథన్ అని లెక్కలు చెబుతున్నాయి. ఆయన తన ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు అధికారిక వెబ్సైట్లో పొందుపర్చారు. ఇంతకీ జస్టిస్ కెవి విశ్వనాథన్ ఆస్తులు ఎంత.. అలాగే మిగిలిన జస్టిస్ల ఆస్తుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కె వి విశ్వనాథన్ సూపర్ రిచ్ అని తేం. సుదీర్ఘ కాలం న్యాయవాగా పనిచేసి అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ విశ్వనాథన్ నియమితులయ్యారు. రూ.120 కోట్ల రూపాయలు పెట్టు-బడులు పెట్టడంతో పాటు గత పది ఏళ్లుగా రూ.91 కోట్ల రూపాయలు ఆదాయపన్ను చెల్లించారు జస్టిస్. సుప్రీంకోర్టులోని మొత్తం 33 మంది న్యాయమూర్తుల్లో నిన్న (సోమవారం) అర్ధరాత్రికి సుప్రీంకోర్టు వెబ్సైట్స్లో 21 మంది న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాల వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ కన్నాకు బ్యాంక్ అకౌంట్లో రూ.55.75 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్స్ , పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్లో రూ. 1.06 కోట్లు- ఉన్నాయి. సౌత్ ఢిల్లీలో టూ బెడ్ రూమ్ డీడీఏ ఫ్లాట్తో పాటు- కామన్వెల్త్ గేమ్స్ విలేజ్లో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్ సంజీవ్ కన్నాకు ఉం. కూతురితో కలిసి మరో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్లో 56శాతం వాటాదారుడుగా సంజీవ్ కన్నా ఉన్నారు.తదుపరి సీజేఐ కానున్న జస్టిస్ గవాయ్కు బ్యాంక్ అకౌంట్లో రూ.19.63 లక్షలు, పీపీఎఫ్ అకౌంట్లో రూ.6.59 లక్షలు ఉన్నాయి. జస్టిస్ గవాయ్కు అమరావతి నాగపూర్లో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు కూడా ఉన్నాయి. మహారాష్ట్రలోని అమరావతిలో వారసత్వంగా వచ్చిన ఇల్లుతో పాటు- ముంబై, ఢిల్లీలో రెసిడెన్షియల్ అపార్ట్మెంట్స్ ఉన్నాయి. అలాగే జస్టిస్ ఓకాకు పీపీఎఫ్లో రూ.92.35 లక్షలు, ఫిక్స్ డిపాజిట్ల రూపంలో రూ.21.76 లక్షలు ఉన్నాయి. జస్టిస్ ఓకాకు మారుతి బలేనో కారు ఉండగా దానిపై రూ.5.1 లక్షల రుణం ఉంది.

## బాల వికాస సేవలను సద్వినియోగం చేసుకోవాలి

– సెంటర్ కో–ఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర


– నిరుపేద వృద్ధులకు వీల్ చైర్స్ పంపిణీ




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 6 (సాక్ష్యం న్యూస్) బాల వికాస సంస్థ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సంస్థ సెంటర్ కోఆర్డినేటర్ గంధసిరి ఉపేంద్ర అన్నారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని బాల వికాస కార్యాలయంలో అమెజాన్ కంపెనీ వారు అందించిన వీల్ చైర్స్ ను బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో నిరుపేద వృద్ధులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గంధసిరి ఉపేంద్ర మాట్లాడుతూ కాళ్లు లేక పూర్తిగా నడవలేని స్థితిలో ఉన్న రెండు గ్రామాలకు చెందిన నిరుపేద వృద్ధులకు వీల్చైర్స్ అందించినట్లు ఆమె తెలిపారు. బాల వికాస సంస్థ ఆధ్వర్యంలో గ్రామాలలో అనేక సేవ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, వాటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సెంటర్ సహా కోఆర్డినేటర్ జుజారి ఉపేంద్ర, మూడు వినోద, రాజబాబు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

### కలియుగ ప్రత్యక్ష దేవుడు

### తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారినీ దర్శించుకున్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే దంపతులు



నారాయణఖేడ్ మే 06( సాక్ష్యం న్యూస్ ) కలియుగ దైవం శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఈరోజు నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల అనుపమ సంజీవరెడ్డి పెళ్ళిరోజు సందర్భంగా సతి సమేతంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు తీసుకొని నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రజలపై శ్రీ వేంకటేశ్వర స్వామి వారి చల్లని చూపు ఉండాలని వారు స్వామివారిని వేడుకున్నారు

## అదుపుతప్పి బోల్తాపడ్డ ఆటో

పలువురు కూలీలకు గాయాలు

పార్వతీపురం,మే6(సాక్ష్యం): నసరి కూలీలతో వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడటంతో పలువురు కూలీలకు గాయాలయ్యాయి. ఈఘటన మంగళవారం మన్యం జిల్లా పార్వతీపురం రూరల్లో జరిగిం. మండలంలోని పెద్దమరికి గ్రామం నుంచి కారాడవలస వెళుతున్న ఆటో మార్గమధ్యంలోని కృష్ణపల్లి గ్రామ శివారు మలుపు వద్ద అదుపుతప్పి పంట పొలాల్లో బోల్తా పడిం. ఈ ఘటనలో ఆటో నుజ్జునుజ్జయిం. ఎప్పటిలాగానే పెద్దమరికి నసరి కూలీలు సిమెంట్ పని నిమిత్తం కారడవలసకు ఆటోలో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగిం. క్షతగాత్రులను 108 సహాయంతో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అంస్తున్నారు. వీరిలో ఒకరి కుడి కాలికి తీవ్రంగా గాయాలైనట్లు- తెలుస్తుం. సంఘటనపై రూరల్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సిబిఐ చీఫ్గా ప్రవీణ్ సూద్ కొనసాగింపు

మరో ఏడాది పదవీకాలం పొడిగింపు

న్యూఢిల్లీ,మే6 (సాక్ష్యం న్యూస్) కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ చీఫ్గా ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ మరో ఏడాపాటు కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్రం నిర్ణయం తీసుకుం. ఆయన పదవీకాలం మరో ఏడాది పొడిగించారు. ఈ మేరకు డిఓపిటి త్వరలో ఉత్తర్వులు ఇవ్వనుం. ఈనెల 25తో ప్రవీణ్ సూద్ రెండేళ్ల పదవీకాలం ముగియనుం. ఈ క్రమంలో ఆయన పదవీ కాలం మరో ఏడాది పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుం. 2023, మే 25న సీబీఐ డైరెక్టర్గా ప్రవీణ్ సూద్ నియమితులయ్యారు. కాగా నూతన డైరెక్టర్ నియామకంపై సెలెక్ట్ కమిటీ- సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదు. నూతన సీబీఐ డైరెక్టర్ నియామకం కోసం సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాలతో కుడిన సెలెక్ట్ కమిటీ సమావేశమైం. తదుపరి డైరెక్టర్ కోసం పలువురు పేర్లతో డివోపిటి జాబితాను రూపొంచిం. ప్రతిపాదిత అధికారుల పేర్లపై సెలెక్ట్ కమిటీలో చర్చ జరిగిం. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలాన్ని మరో సంవత్సరం పొడిగించాలని కేంద్రం నిర్ణయం తీసుకుం. లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సౌత్ బ్లాక్లోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగిం. పహల్గాం దుర్ఘటన అనంతరం తలెత్తిన పరిస్థితులు, సైన్యం సన్నద్ధతపై రాహుల్తో అభిప్రాయాలు పంచుకున్నట్టు సమాచారం. ఈ సందర్భంగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. నిజానికి ఈ సమావేశం సీబీఐ తదుపరి చీఫ్ ఎంపిక కోసం జరిగిం. సీబీఐ చీఫ్ను ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తులతో కూడిన కమిటీ- ఎంపిక చేయాల్సి ఉం. దాంతో రాహుల్తో పాటు- సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ప్రధాని కార్యాలయానికి వచ్చారు. ప్రస్తుత సీబీఐ చీఫ్ ప్రవీణ్ సూద్ ఈ నెలలో పదవీ విరమణ చేయాల్సి ఉం. సీబీఐ డైరెక్టర్ పదవీకాలం సాధారణంగా రెండేళ్లు ఉంటుం. అయితే, ప్రత్యేక పరిస్థితుల్లో దీనిని ఐదేళ్ల వరకు పొడిగించే వెసులుబాటు చట్టంలో ఉం. కర్ణాటక కేడర్కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ప్రవీణ్ సూద్, గతంలో ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేశారు. సుబోధ్ కుమార్ జైస్వాల్ స్థానంలో ఆయన 2023 మే నెలలో సీబీఐ డైరెక్టర్గా బాధ్యతలు చేపట్టారు.

## మనసుకవి ఆచార్య ఆత్రేయ: నేడు జయంతి సందర్భంగా నివాళి

విజయవాడ,మే6(సాక్ష్యం న్యూస్) ఆచార్య ఆత్రేయ తెలుగు వారికి సుపరిచతమైన సినీ కవి. ఆయన ఎన్నో అందమైన పాటలను, విరహగీతాలను రచించి మెప్పుపొందారు. ఆత్రేయుడు అంటే చంద్రుడు అని కూడా అర్థం. మబ్బుల చాటున చందమామ దోబూచులాడినట్లు ఆత్రేయ రాసిన కొన్ని సినిమా పాటల వెనుక ఆయన ఆంతర్యాన్ని, అనుభవాన్ని, అన్వేషణలు కలబోసి ఉంటాయి. సినిమా పాటల్లో తేలికైన పదాలతో ఎంత బరువైన భావాలనైనా పలికించిన ఆత్రేయను సినీ వేమన అనొచ్చు. అలాగే జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాను చవిచూసిన ఆత్రేయను 'అపర శ్రీనాథుడు' అని కూడా అనొచ్చు. ఆత్రేయ తనకు ఎదురైన అనుభవాలను పాటల్లో పొదిగి, తన గుండె బరువును ంచుకున్నట్లుగా కూడా కొందరు పెద్దలుచెబుతారు. మనసుకవిగా ముద్ర వేసుకున్న ఆచార్య ఆత్రేయ పూర్తి పేరు 'కిళాంబి వేంకట నరసింహాచార్యులు'. పేరులో ఆచార్యని, గోత్రంలోని ఆత్రేయను తీసుకొని 'ఆచార్య ఆత్రేయ' అని పెట్టుకున్నారాయన. 1921 మే 7, నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట మండలం, మంగళంపాడు గ్రామంలో సీతమ్మ, కృష్ణమాచార్యులకు జన్మించారు. భక్తిరస ప్రధానంగానూ ఆత్రేయ కలం అద్భుతాలు సృష్టించిం. శేషశైలావాస శ్రీవెంకటేశా అంటూ ఆయన శ్రీనివాసుడికి జోలపాడిన విధం మరిచిపోలేని. శ్రీ వెంకటేశ్వర మహత్యం చిత్రంలోని ఈ పాట అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ.. విన్న వెంటనే శ్రీవారి చెంతకు పట్టుకెళ్లిపోతుం. మనసు గతి ఇంతే మనిషి బతుకు ఇంతే మనసున్న మనిషికీ సుఖము లేదంతే అంటూ ఆయన కలం నుంచి ఎన్నో ఆణిముత్యాలు జాలువారాయి. తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించడంలో ఆత్రేయ దిట్ట. ఆయన పాటలు తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కించాయి. ప్రేక్షకుడ్ని సినిమాలో మమేకమయ్యేలా చేయడంలో ఆయనకాయనే సాటి.1989, సెప్టెంబర్ 13.. ఎందరో సినీ అభిమానులను విషాదంలో ముంచుతూ ఈ లోకాన్ని విడిచివెళ్లారు ఆత్రేయ. మనసుతో ఆయన పలికించిన భావాలకు ఆచార్యత్వం వహించారు. కనుకనే ఆచార్య ఆత్రేయ అయ్యారు. ఆయన కలం మూగపోయినా పాటలు ఆగవు. ఆ పాటలు ఆగినా అందులోని రాగాలకు అంతం లేదు. వాటిలో పలికించిన భావాలకు మరణం లేదు. ఆత్రేయ ఆగని మనోభావాల ఉధృతికి చెరగని ముద్రలాంటి వారు. ఇందులో అనుమానం లేదు.







# కెప్టెన్సీ బాధ్యతతో బ్యాటింగ్‌పై ప్రభావం చూపుతుంది

## అందువల్లే కెప్టెన్సీ వదులుకున్నా: విరాట్ కోహ్లి

టీమ్‌ఇండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లి క్రికెట్‌లో అనేక రికార్డులు సృష్టించాడు. ఇతర ప్లేయర్లు అసాధ్యం అనుకున్న ఎన్నో ఘనతలు కోహ్లి సాధించాడు. అయితే బ్యాటర్‌గా సూపర్ సక్సెస్ అయిన, విరాట్ కెప్టెన్‌గానూ రాణించాడు. గతంలో అటు టీమ్‌ఇండియాతోపాటు, ఇటు డొమెస్టిక్‌లో ఆర్సీబీ జట్టును నడిపించాడు. కానీ, కొంతకాలానికే కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకున్నాడు. అయితే అలా ఎందుకు చేయాల్సి వచ్చిందో విరాట్ తాజాగా వివరించాడు.తొలుత 2021 వరల్డ్‌కప్ తర్వాత టీ20ల కెప్టెన్సీ నుంచి తప్పుకున్నాడు. ఓ సంవత్సరం అనంతరం సౌతాఫ్రికాతో ఓటమి తర్వాత టెస్టు కెప్టెన్సీని బాధ్యతల వదులుకున్నాడు. 2021 ఐపీఎల్ టోర్నీ తర్వాత బెంగళూరు జట్టు పగ్గాలు కూడా వదిలేశాడు. విరాట్ ఇలా కెప్టెన్సీ బాధ్యతల నుంచి తప్పుకోవడం అప్పట్లో సంచలనంగా మారింది. అప్పుడు తాను కెప్టెన్సీ ఎందుకు వదులుకున్నాడో తాజాగా విరాట్ క్లారిటీ ఇచ్చాడు.'ఆర్సీబీ బోల్డ్ డైరీస్' పాడ్‌కాస్ట్‌లో తాజాగా మాట్లాడిన విరాట్ దీనిపై క్లారిటీ ఇచ్చాడు. కెప్టెన్సీ బాధ్యత ఒత్తిడి వల్ల తన బ్యాటింగ్‌పై ప్రభావం పడడం వల్లే కెప్టెన్సీ వదులుకున్నట్లు విరాట్ తెలిపాడు. బ్యాటింగ్‌లో రాణించడం కోసమే కెప్టెన్సీ నుంచి తప్పుకున్నట్లు చెప్పాడు.'2016- 2019 మధ్యలో నేను తీవ్ర ఒత్తిడికి గురయ్యా. టీమ్‌ఇండియాకు 7- 8ఏళ్లు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు తొమ్మిది సంవత్సరాలు కెప్టెన్‌గా వ్యవహరించాను. నేను ఆడిన ప్రతీ మ్యాచ్‌లో నాపై భారీ అంచనాలు ఉండేవి. ఇది నాలో ఒత్తిడికి తీసుకొచ్చింది. ఈ బాధ్యతలు పక్కన పెట్టేసి, హ్యాపీగా క్రికెట్ ఆడాలనుకున్నా. అందుకే నేను కెప్టెన్సీ బాధ్యతలు వదులుకున్నా. ఇప్పుడు నిజంగా స్వేచ్ఛగా ఆడుతున్నా. ఈ సీజన్‌లోనూ నిలకడగా పరుగులు సాధిస్తున్నా' అని విరాట్ పేర్కొన్నాడు.కాగా, ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో విరాట్ అదరగొడుతున్నాడు. ఇప్పటివరకు 11 మ్యాచ్‌ల్లో 63.13 యావరేజ్‌తో 505 పరుగులు చేసి టాప్‌లో కొనసాగుతున్నాడు. ఇందులో 7 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ప్రస్తుతం ఆరెంజ్ క్యాప్ సైతం విరాట్ దగ్గరే ఉంది.

### కోహ్లి ఓ పెద్ద జోకర్..

టీమిండియా స్టార్ బ్యాటర్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లిపై బాలీవుడ్ సింగర్ రాహుల్ వైద్య సంచలన వ్యాఖ్యలు చేశాడు. విరాట్ కోహ్లి ఓ పెద్ద జోకర్ అని, అతని ఫ్యాన్స్ అతని కంటే పెద్ద జోకర్లు అని ఇన్‌స్టా స్టోరీలో పేర్కొన్నాడు. విరాట్ కోహ్లి తనను ఇన్‌స్టాగ్రామ్ వేదికగా బ్లాక్ చేశాడని చెప్పాడు. ప్రస్తుతం ఈ పోస్ట్‌పై నెట్టింట దుమారం రేగుతోంది. రాహుల్ వైద్యపై ఆర్సీబీ ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జుగుప్సాకరమైన రీతిలో ట్రోలింగ్ చేస్తున్నారు.ఇటీవల విరాట్ కోహ్లి ఆట తీరుపై రాహుల్ వైద్య సోషల్ మీడియా వేదికగా విమర్శలు గుప్పించాడు. ముఖ్యంగా కోహ్లి స్ట్రైక్‌రేట్‌ను ప్రస్తావిస్తూ తన అభిప్రాయాన్ని తెలియజేశాడు. 'ఐపీఎల్ 2025 సీజన్‌లో విరాట్ కోహ్లి చాలా నెమ్మదిగా ఆడుతున్నాడు. టీ20 ఫార్మాట్‌కు తగ్గట్లు వేగంగా పరుగులు చేయలేకపోతున్నాడు. అతని నెమ్మదైన బ్యాటింగ్ జట్టుకు నష్టం కలిగిస్తుంది. పవర్ ప్లే తర్వాత కోహ్లి వేగంగా ఆడలేకపోతున్నాడు. దాంతో ఇతర బ్యాటర్లపై ఒత్తిడి పెరుగుతుంది.ఇది జట్టు విజయావకాశాలను దెబ్బతీస్తుంది. కోహ్లి వంటి సీనియర్ ఆటగాళ్లు విశ్రాంతి తీసుకొని యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇవ్వాలి. జట్టులో కుర్రాళ్లకు అవకాశమిచ్చి ప్రోత్సహించాలి.'అని రాహుల్ వైద్య అభిప్రాయపడ్డాడు. వ్యక్తిగతంగా కోహ్లిని విమర్శించడం లేదని, కేవలం జట్టు ప్రయోజనాల దృష్ట్యా తన అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నానని స్పష్టం చేశాడు. కోహ్లి గొప్ప ఆటగాడని, కానీ టీ20 ఫార్మాట్‌కు తగ్గట్లు తన ఆటను మార్చుకోవాలని సూచించాడు. ఆ తర్వాత అవనీత్ కౌర్ హాట్ ఫొటోను లైక్ చేయడంపై కోహ్లి ఇచ్చిన వివరణను గేలి చేశాడు.రాహుల్ వైద్య తీరుపై ఆర్సీబీ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. విరాట్ కోహ్లి ఎప్పుడు ఎలా? ఆడాలో బాగా తెలుసని, అతని జట్టు కోసమే నెమ్మదిగా ఆడుతున్నాడని కౌంటరిచ్చారు. ఈ క్రమంలో అతనిపై సోషల్ మీడియా వేదికగా ట్రోలింగ్‌కు దిగారు. పాటలు పాడేవాడు కూడా ఆట గురించి మాట్లాడుతున్నాడని సెటైర్లు పేల్చారు. రాహుల్ వైద్య కుటుంబ సభ్యులపై కూడా విమర్శలు గుప్పించారు. దాంతో తీవ్ర ఆగ్రహానికి గురైన రాహుల్ వైద్య..'కోహ్లి కంటే అతని అభిమానులు పెద్ద జోకర్లు'అని స్టోరీగా పెట్టాడు. దాంతో మరోసారి ఆర్సీబీ, కోహ్లి ఫ్యాన్స్ అతనిపై ట్రోలింగ్ మొదలుపెట్టారు.

# సన్ రైజర్స్ కథ కంచికి..


## టైటిల్ గెలవాలనే కలపై వరుణుడు నీళ్లు

సన్‌రైజర్స్ హైదరాబాద్ పాలిట వర్షం విలన్‌గా మారిందిబీ టైటిల్ గెలవాలనే కలపై వరుణుడు నీళ్లు చల్లేశాడు. సోమవారం వర్షం కారణంగా సన్‌రైజర్స్ హైదరాబాద్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య జరగాల్సిన మ్యాచ్ రద్దు అయింది. ఈ మ్యాచ్‌లో, హైదరాబాద్ కెప్టెన్ పాట్ కమ్మిన్స్ టాస్ గెలిచి ముందుగా బౌలింగ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. బ్యాటింగుకు దిగిన ఢిల్లీ జట్టు కేవలం 133 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఢిల్లీ ఇన్నింగ్స్ పూర్తయిన వెంటనే మ్యాచ్ సమయంలో వర్షం పడటంతో హైదరాబాద్ జట్టు బ్యాటింగ్ కు దిగలేకపోయింది. దీని తరువాత, మైదానం చాలా చిత్తడిగా ఉండటంతో, అంపైర్లు మ్యాచ్‌ను రద్దు చేయాలని నిర్ణయించుకున్నారు, ఇరు జట్లకు చెరొక పాయింట్ ఇచ్చారు.సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఇప్పటివరకు ఐపీఎల్‌లో మొత్తం 11 మ్యాచ్‌లు ఆడింది, వాటిలో ఆ జట్టు కేవలం మూడు మ్యాచ్‌లు మాత్రమే గెలిచింది. ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు అయ్యింది. ప్రస్తుతం, 7 పాయింట్లతో నిలిచింది.

అయితే ప్రస్తుత సీజన్‌లో సన్ రైజర్స్ ఆడాల్సిన మ్యాచులు కేవలం మూడు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ మ్యాచ్‌లు అన్నింటిలో గెలిచినా, సన్ రైజర్స్ కేవలం 13 పాయింట్లకు మాత్రమే చేరుకుంటుంది. అదే సమయంలో, ఆర్సీబీ, పంజాబ్ కింగ్స్, ముంబై ఇండియన్స్, గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్ పాయింట్ల పట్టికలో 14 లేదా అంతకంటే ఎక్కువ పాయింట్లను కలిగి ఉన్నాయి. అటువంటి పరిస్థితిలో, సన్ రైజర్స్పాయింట్ల పట్టికలో టాప్-4కి చేరుకోలేదు. దీని కారణంగా, సన్ రైజర్స్ ప్లేఆఫ్ రేసు నుండి అధికారికంగా నిష్క్రమించినట్లే. అలాగే టైటిల్ గెలవాలనే వారి కల చెదిరిపోయింది. వర్షం పడకపోతే, సన్ రైజర్స్ మ్యాచ్ గెలిచి ఉంటే, ప్లేఆఫ్‌లపై వారి ఆశలు చెక్కుచెదరకుండా ఉండేవి, కానీ అది జరగలేదు. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్‌కు ప్రారంభంలోనే వికెట్లు పడ్డాయి. ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు చాలా తక్కువ స్కోరుకే ఆలౌట్ అవుతుందని అందరూ భావించారు. ఆ తర్వాత అశుతోష్ శర్మ, ట్రిస్టన్ స్టబ్స్ 82 పరుగుల ఇన్నింగ్స్ ఆడి జట్టు స్కోరును 100 పరుగుల మార్కును దాటించారు. నిర్ణీత 20 ఓవర్లలో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు 133 పరుగులు చేసింది. సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టులో పాట్ కమ్మిన్స్ నాలుగు ఓవర్లలో 19 పరుగులిచ్చి మూడు ముఖ్యమైన వికెట్లు పడగొట్టాడు. జయదేవ్ ఉనద్కత్, ఇషాన్ మలింగ, హర్షల్ పటేల్ చెరో వికెట్ తీశారు. సన్ రైజర్స్ బౌలర్ల విజృంభణ కారణంగా ఢిల్లీ జట్టు పెద్దగా స్కోరు చేయలేకపోయింది.

### సిరాజ్‌కు రోహిత్ గిఫ్ట్..

2025 ఐపీఎల్‌లో ముంబయి ఇండియన్స్ మరో కీలక పోరుకు సిద్ధమైంది. సొంతగడ్డ వాంఖడేలో మంగళవారం గుజరాత్ టైటాన్స్‌తో ఢీ కొట్టనుంది. ఆ నేపథ్యంలో ఇరుజట్ల ఆటగాళ్లు ప్రాక్టీస్ సెషన్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. అయితే ఈ కీలక పోరుకు ముందు ముంబయి స్టార్ ప్లేయర్ రోహిత్ శర్మ, గుజరాత్ పేసర్ మహ్మద్ సిరాజ్‌కు ఓ సర్‌ప్రైజ్ ఇచ్చాడు. బౌలర్ సిరాజ్‌కు రోహిత్ శర్మ డైమండ్ రింగ్ అందించాడు. గతేడాది భారత్ టీ20 వరల్డ్‌కప్ ఛాంపియన్‌గా నిలిచిన జట్టులో సిరాజ్ కూడా సభ్యుడు. అయితే వరల్డ్‌కప్ టైటిల్ సాధించిన సందర్భంగా ఆటగాళ్లకు బీసీసీఐ వజ్రపు ఉంగరాలు బహుకరించింది. ఈ ఉంగరాలను నమన్ అవార్డ్స్ ఈవెంట్‌లో అందరికీ అందించింది. కానీ ఆ ఈవెంట్‌కు సిరాజ్ హాజరు కాలేదు. దీంతో అది వాయిదా పడుతూ వచ్చింది.తాజాగా ముంబయి- గుజరాత్ మ్యాచ్‌కు ముందు సిరాజ్‌కు రోహిత్ శర్మ టీమ్‌ఇండియా కెప్టెన్ హోదాలో ఆ ఉంగరాన్ని అందించాడు. ఈ వీడియోను బీసీసీఐ అఫీషియల్ అకౌంట్‌లో షేర్ చేసింది. 'టీ20 వరల్డ్‌కప్ లో సిరాజ్ అందించిన సేవలకుగాను కెప్టెన్ రోహిత్ నుంచి స్పెషల్ రింగ్ అందుకున్నాడు' అని రాసుకొచ్చింది. 18 క్యారెట్ల బంగారంతో డిజైన్ చేసిన ఈ ఉంగరంలో ప్లేయర్ పేరు, జెర్సీ నెంబర్ ఉంటాయి. కాగా, బర్బడోస్ వేదికగా 2024 జూన్ 30న జరిగిన ఫైనల్ లో సౌతాఫ్రికాపై టీమ్‌ఇండియా 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో 17ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత్ పొట్టి కప్ ఛాంపియన్ గా నిలిచింది.




# ఈ సీజన్ మాకు కలిసి రాలేదు

## సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డానియల్ వెటోరి

ఐపీఎల్ 2025 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పోరాటం ముగిసింది. ఢిల్లీ క్యాపిటల్స్‌తో సోమవారం ఉప్పల్ వేదికగా జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దవ్వడంతో ఆరెంజ్ ఆర్మీ ప్లే ఆఫ్స్ రేసు నుంచి అధికారికంగా తప్పుకుంది. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఢిల్లీ క్యాపిటల్స్ 20 ఓవర్లలో 7 వికెట్లకు 133 పరుగులు చేసింది. తర్వాత వర్షం రావడంతో సన్‌రైజర్స్ బ్యాటింగ్ సాధ్యం కాలేదు. ఈ సీజన్‌లో 11 మ్యాచ్‌లు ఆడిన ఆరెంజ్ ఆర్మీ కేవలం మూడింట్లో మాత్రమే గెలిచి ప్లే ఆఫ్స్ రేసు నుంచి నిష్క్రమించింది.ఈ మ్యాచ్ అనంతరం సన్‌రైజర్స్ హెడ్ కోచ్ డానియల్ వెటోరి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా తమ జట్టు వైఫల్యానికి గల కారణాలను చెప్పాడు. ఈ సీజన్ తమకు కలిసి రాలేదన్నాడు. హోమ్ గ్రౌండ్ పరిస్థితులు భిన్నంగా ఉండటం, నిలకడగా రాణించకపోవడం, బౌలింగ్, ఫీల్డింగ్ వైఫల్యం.. పిచ్‌లను సరిగ్గా అంచనా వేయకపోవడం ఈ సీజన్‌లో తమ పతనాన్ని శాసించాయని వెటోరి తెలిపాడు. 'ఈ ఏడాది ఉప్పల్ గ్రౌండ్ పరిస్థితులు మేం ఊహించిన విధంగా లేవు. గతేడాది ఇక్కడ భారీ స్కోర్లు నమోదయ్యాయి. కానీ ఈ సారి పిచ్‌లు ఫాస్ట్ బౌలర్లకు సహకరించాయి. ఇది మా బ్యాటింగ్ శైలికి ప్రతికూలంగా మారింది. అదే సమయంలో స్పిన్నర్లకు సహకరించలేదు. కొత్త బంతిని కొట్టడం బ్యాటర్లకు ఇబ్బందిగా మారింది. సమష్టిగా రాణించడంలోనూ విఫలమయ్యాం. నిలకడైన ప్రదర్శన చేయలేకపోయాం.పిచ్ కండిషన్స్‌ను సరిగ్గా అంచనా వేయలేకపోయాం. ఏ రోజు ఏ తరహా ఆట అవసరమో తెలుసుకొని ఆడలేకపోయాం. ప్రత్యర్థి బౌలర్ల వ్యూహాలకు తగ్గట్టుగా బ్యాటింగ్ చేయలేకపోయాం. గత సీజన్‌లో అద్భుత ప్రదర్శన కనబర్చిన ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ.. ఈ సీజన్‌లో నిలకడగా ఆడలేకపోయారు. ముఖ్యంగా స్పిన్ విభాగం ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. పేస్ విభాగం కొన్ని మ్యాచ్‌ల్లో రాణించినప్పటికీ.. నిలకడ కనబర్చలేదు. కొన్ని మ్యాచ్‌ల్లో కీలక క్యాచ్‌లు చేజార్చడం విజయవకాశాలు దెబ్బతీసింది. ఢిల్లీతో కచ్చితంగా గెలవాల్సిన మ్యాచ్‌లో వర్షం అడ్డంకిగా మారింది. మా బౌలర్లు అద్భుత ప్రదర్శనతో ఢిల్లీని 133 పరుగులకే కట్టడి చేసింది. కానీ వర్షం మా ఆశలపై నీళ్లు చల్లింది. మహమ్మద్ షమీకి ఈ సీజన్ చాలా కష్టంగా గడిచింది. కానీ అతను మెరుగైన ప్రదర్శన చేసేందుకు ప్రయత్నించాడు.'అని వెటోరి చెప్పుకొచ్చాడు.







# ఆర్‌సీబీ అభిమానులకు బ్యాడ్ న్యూస్

## ప్లే ఆఫ్స్‌కు రొమారియో షెపర్డ్ దూరం!

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ)అభిమానులకు బ్యాడ్ న్యూస్. ఆ జట్టు విధ్వంసకర బ్యాటర్, వెస్టిండీస్ క్రికెటర్ రొమారియో షెపర్డ్ జట్టుకు దూరమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. కీలకమైన ఐపీఎల్ ప్లే ఆఫ్స్‌కు ముందే రొమారియో షెపర్డ్ జట్టును వీడుతాడని వార్తలు వస్తున్నాయి. చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన గత మ్యాచ్‌లో షెపర్డ్ విధ్వంసం సృష్టించాడు. 16 నిమిషాలే క్రీజులో ఉన్న ఈ విండీస్ ఆటగాడు 14 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లతో 53 పరుగులతో భీభత్సం సృష్టించాడు.అతని ధాటికి ఆర్సీబీ చివరి 2 ఓవర్లలో 54 పరుగులు చేసింది. రొమారియో షెపర్డ్ విధ్వంసకర బ్యాటింగ్, యశ్ దయాల్ సంచలన బౌలింగ్‌తో ఈ మ్యాచ్‌లో ఆర్సీబీ 2 పరుగుల తేడాతో గెలిచి ప్లే ఆఫ్స్ బెర్త్‌కు చేరువైంది. మరో విజయం సాధిస్తే ఆ జట్టు టాప్-2 ప్లేస్ కూడా ఖరారు అవుతోంది. ఈ మ్యాచ్‌తో రొమారియో షెపర్డ్ ఎంత కీలకమైన ఆటగాడో అందరికి తెలిసొచ్చింది.ఆరంభంలో బెంచ్‌కే పరిమితమైన షెపర్డ్.. లియామ్ లివింగ్ స్టోన్ వైఫల్యంతో తుది జట్టులో చోటు దక్కించుకున్నాడు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జట్టుకు కీలక ఆటగాడిగా మారాడు. అయితే ఇంగ్లండ్, ఐర్లాండ్‌తో వన్డే సిరీస్‌ల కోసం వెస్టిండీస్ జట్టు ఆ దేశాల్లో పర్యటించనుంది. ఈ రెండు సిరీస్‌లకు రొమారియో షెపర్డ్ ఎంపికయ్యాడు. అతనితో పాటు గుజరాత్ టైటాన్స్ ప్లేయర్ షెర్ఫెన్ రూథర్‌ఫోర్డ్ కూడా ఎంపికయ్యాడు. మే 21-25 మధ్య ఐర్లాండ్‌తో వెస్టిండీస్ మూడు వన్డేల సిరీస్ ఆడనుంది. ఆ తర్వాత మే 29 నుంచి జూన్ 3 మధ్య ఇంగ్లండ్‌తో మూడు వన్డే సిరీస్ జరగనుంది. ఈ సిరీస్‌ల కోసం రొమారియో ఆర్సీబీ వీడాల్సి ఉంది. రొమారియో షెపర్డ్ జట్టు వీడటంపై ఆర్సీబీ ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఒకవేళ అతను దూరమైతే మాత్రం టీమ్ కాంబినేషన్ దెబ్బతిననుంది. మే20, మే 21, మే 23 తేదీల్లో ప్లే ఆఫ్స్ జరగనుండగా.. మే 25న ఫైనల్ జరగనుంది. ఒకవేళ రొమారియో షెపర్డ్ దూరమైతే.. ఆర్సీబీ నష్టం జరగనుంది. ఈ సీజన్‌లో ఆర్సీబీ దుమ్మురేపుతోంది. ఎన్నడూ లేని విధంగా సమష్టి ప్రదర్శనతో టైటిల్ దిశగా దూసుకెళ్తోంది. ఇప్పటి వరకు 11 మ్యాచ్‌లు ఆడిన ఆర్సీబీ 8 విజయాలతో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆర్సీబీలోని ఆటగాళ్లంతా సూపర్ ఫామ్‌లో ఉన్నారు.




# అన్ క్యాప్డ్ ప్లేయర్ రూల్ పై గావస్కర్ విమర్శలు

గతేడాది ఐపీఎల్ మెగా వేలానికి ముందు తీసుకొచ్చిన అన్ క్యాప్డ్ ప్లేయర్ రూల్ ను దిగ్గజ క్రికెటర్ సునీల్ గావస్కర్ విమర్శించాడు. చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ కోసమే బీసీసీఐ ఈ రూల్ తీసుకొచ్చిందని మండిపడ్డాడు. ఈ రూల్ ప్రకారం అంతర్జాతీయ క్రికెట్ వరుసగా ఐదేళ్లు ఆడని ప్లేయర్లని అన్ క్యాప్డ్ ప్లేయర్ కేటగిరీలో రిటైన్ చేసుకోవచ్చు. ఇలాంటి ఆటగాళ్లకు గరిష్టంగా రూ.4 కోట్ల వరకు చెల్లించవచ్చు. ముఖ్యంగా ఈ రూల్ ద్వారా చెన్నై జట్టు బాగా లాభపడింది. ధోనీ లాంటి ఆటగాడిని కేవలం రూ.4 కోట్లకే దక్కించుకుంది. అతని కోసమే ఇలాంటి రూల్ ను రూపొందించారా.? అని చాలా విమర్శలు వెల్లువెత్తాయి. అలాగే సందీప్ శర్మను కూడా అన్ క్యాప్డ్ ప్లేయర్ హోదాలోనే ఐపీఎల్ ఫ్రాంచైజీ రాజస్థాన్ రాయల్స్ రిటైన్ చేసుకుంది. ఇలా 12 మంది ప్లేయర్లను రిటైన్ చేసుకోగా.. ఇందులో అంతర్జాతీయ క్రికెట్ ఆడి లాభపడిన ఐదారుగురు క్రికెటర్లు ఉన్నారు. ఐపీఎల్లో యువ ఆటగాళ్లకు అందించే ప్రైజ్ మనీపై ఆంక్షలు ఉండాల్సిన అవసరముందని గావస్కర్ అభిప్రాయపడ్డాడు. ఐపీఎల్ వేలంలో అంచనాలకు మించి, కోట్ల రూపాయలకు అమ్ముడు పోయిన ప్లేయర్లు తర్వాత ఆటలో ఘోరంగా విఫలమయ్యారని గుర్తు చేశాడు. ఇలా పెద్దమొత్తంలో వచ్చిన అమౌంట్ ఆటగాళ్ల ఏకాగ్రతను, ఆటపై చిత్తశుద్ధిని దెబ్బతీస్తోందని వ్యాఖ్యానించాడు. ఆటగాళ్లలో ఆడాలన్న కసిని, చంపేస్తుందని పేర్కొన్నాడు. ఏదేమైనా ఐపీఎల్ యాజమాన్యం దీనిపై దృష్టి సారించాలని పేర్కొన్నాడు. ఇక గతేడాది మెగా వేలంలో కోట్లాది రూపాయల ధరతో ఆటగాళ్లపై కనకవర్షం కురిసింది. రూ.27 కోట్లతో రిషభ్ పంత్ ను లక్నో సూపర్ జెయింట్స్ సొంతం చేసుకుంది. 18 ఏళ్ల లీగ్ చరిత్రలో తనే అత్యంత ఖరీదైన ప్లేయర్ కావడం విశేషం. అయితే తనకు పెట్టిన ధరకు అనుగుణంగా పంత్ రాణించలేక పోతున్నాడు. ఇప్పటివరకు ఆడిన మ్యాచ్ ల్లో కేవలం ఒకే ఒక అర్ధ సెంచరీ సాధించాడు. దీని వల్ల ప్లే ఆఫ్ ఎలిమినేషన్ అంచున లక్నో నిలిచింది. ఇక పంత్ మాదిరిగానే అంచానాలకు మించి కనకవర్షం కురిసిన కొంతమంది ఆటగాళ్లు తుస్సుమన్నారు. కనీసం రంజీ మ్యాచ్ లు కూడా ఆడని ఆటగాళ్లపై డబ్బులు కుమ్మరించడంతో, అందులో కొంతమంది ఘోరంగా విఫలమై నిరాశ పరుస్తున్నారు. ఐపీఎల్లో ధన ప్రవాహంతోనే ఇలాంటి ప్రతికూల పరిస్థితులు ఎదురవుతున్నాయని గావస్కర్ ఆందోళన వ్యక్తం చేస్తున్నాడు. మున్ముందు ఐపీఎల్ యాజమాన్యం దీనిపై ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.



# 'శుభం'కి మంచి డేట్ దొరికింది.. కుటుంబ సమేతంగా చూడదగ్గ చిత్రం: ప్రముఖ నటి, నిర్మాత సమంత

ప్రముఖ నటి సమంత నిర్మాతగా ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ బ్యానర్ మీద నిర్మిస్తున్న చిత్రం 'శుభం'. ఈ సినిమాకు ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఈ మూవీకి వివేక్ సాగర్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్, క్లింటన్ సెరెజో సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం మే 9న ప్రపంచ వ్యాప్తంగా విడుదలవుతోంది. ఈ క్రమంలో మంగళవారం నాడు సమంత మీడియాతో ముచ్చటించారు. ఆమె చెప్పిన విశేషాలివే..

★ నటిగా ఓ శుక్రవారం ఎలా ఉంటుందో నాకు అనుభవం ఉంది. కానీ నిర్మాతగా ఇది నాకు మొదటి శుక్రవారం. ఎంతో నర్వెస్‌గా ఉన్నాను. నిర్మాతకు ఎన్ని కష్టాలు ఉంటాయో నాకు ఇప్పుడు అర్థం అవుతోంది. గత వారం రోజులుగా నిద్రలేని రాత్రులే గడుపుతున్నాను. పోస్ట్ ప్రొడక్షన్ టీం, మిక్సింగ్ టీం, ఎడిటింగ్ ఇలా అందరూ నిద్ర లేకుండా పని చేస్తున్నారు. నాకు నా టీం మీద మరింత గౌరవం పెరిగింది. 'శుభం' చిత్రం చాలా బాగా వచ్చింది. మంచి కథ. సినిమాపై నాకు చాలా నమ్మకం ఉంది.

★ నటిగా నేను ఎంతో చూశాను. ఎంతో అభిమానం లభించింది. కానీ ఇంకా ఏదో చేయాలనే తపన, కోరిక మాత్రం ఉంటూ వచ్చింది. నేను తీసుకున్న ఆ బ్రేక్ టైంలో చాలా ఆలోచించాను. హీరోయిన్‌గా నేను ఏ సినిమాలు చేయలేకపోయాను. అసలు ఇక సినిమాల్లో నటిస్తానో కూడా తెలియని సమయంలో నిర్మాతగా మారాలనే ఆలోచన వచ్చింది. నటించకపోతేనేం సినిమాలు నిర్మించొచ్చు కదా అని అనుకున్నాను. కెరీర్ మొదలు పెట్టి దాదాపు 15 ఏళ్లు అయింది. నాకు ఇంత అనుభవం ఉంది కదా అని ప్రొడక్షన్ కంపెనీ స్టార్ట్ చేశాను. ఎలాంటి హడావిడి లేకుండా సినిమాను ప్రారంభించాం. 8 నెలల్లోనే చిత్రాన్ని పూర్తి చేశాం. ఇప్పుడు ఆడియెన్స్ ముందుకు తీసుకు వస్తున్నాం.

★ 'శుభం' అనే టైటిల్ పెట్టడానికి కారణం ఉంది. ఈ చిత్రంలో ఎక్కువగా సీరియల్ గురించి ఉంటుంది.. ఆ సీరియల్‌లో శుభం కార్డ్ ఎప్పుడు పడుతుందా? అని అంతా ఎదురుచూస్తుంటారు. అందుకే ఆ టైటిల్ పెట్టాం. ఇక నా ప్రొడక్షన్ కంపెనీకి ట్రా లా లా అని పెట్టడానికి కూడా కారణం ఉంది. చిన్నప్పుడు 'బ్రౌన్ గర్ల్ ఇన్ ది రెయిన్' అనే పద్యం ఉండేది. అందుకే ట్రా లా లా అని పెట్టాం.

★ గౌతమ్ మీనన్ గారు నాకు మొదటి ఛాన్స్ ఇచ్చారు. ఆయన తల్చుకుంటే ఆ టైంలో ఏ టాప్ హీరోయిన్ అయినా నటించేవారు. కానీ ఆయన నాలాంటి కొత్త వారికి అవకాశం ఇచ్చారు. నేను కూడా నిర్మాతగా కొత్త వారిని ఎంకరేజ్ చేయాలనే లక్ష్యంతోనే ఉన్నాను.

★ ఎన్నో కలలు కంటూ సినిమా పరిశ్రమ లోకి వస్తారు. మా చిత్రం కోసం శ్రియా, శ్రావణి, షాలినీలు ఎంతో కష్టపడ్డారు. నా సినిమాలో నటించిన వారందరినీ చూస్తే నా పాత రోజులన్నీ గుర్తుకు వచ్చాయి.

★ నటిగా ఉన్నప్పుడు నిర్మాత కష్టాలేవీ నాకు అర్థం కాలేదు. ఒక్క రోజు ఒక్క సీన్ అనుకున్నట్టుగా జరగకపోతే ఎంత నష్టం వస్తుంది.. డబ్బు ఎంత వృథా అవుతుందో నాకు ఇప్పుడు తెలిసి వచ్చింది. ఎంతో మంది టైం వేస్ట్ అవుతుందని అర్థమైంది.

★ 'శుభం' చిత్రంలోని కేమియో పాత్రని నేను చేయాల్సింది కాదు. కానీ నిర్మాతగా మొదటి సారిగా నేను ఎవరి దగ్గరకు వెళ్లి ఫేవర్ అడగాలని అనుకోలేదు. అందుకే ఆ పాత్రను నేనే పోషించాను. నేను ఈ మూవీని ఇంకో మూడు, నాలుగు రోజులు మాత్రమే ప్రమోట్ చేయగలను. కానీ ఆ తరువాత ఈ మూవీ భారమంతా ప్రేక్షకుల మీదే ఉంటుంది.

★ 'శుభం' చిత్రానికి ఎంత ఖర్చు పెట్టాలో అంత ఖర్చు పెట్టాం. సినిమా చూస్తే అందరికీ ఆ విషయం అర్థం అవుతుంది. తక్కువ పెట్టలేదు.. అలా అని ఎక్కువ ఖర్చు పెట్టలేదు. ప్రతీ సినిమాకు, కథకు ఎంత కావాలో అంత ఖర్చు పెట్టాల్సి వస్తుంది.

★ ప్రస్తుతం నేను 'మా ఇంటి బంగారం' అనే చిత్రాన్ని చేస్తున్నాను. జూన్ నుంచి మళ్లీ షూట్‌కు వెళ్తున్నాం. షూట్ స్టార్ట్ అయ్యాక మళ్లీ అప్డేట్లు వస్తుంటాయి. అట్లీ గారితో నాకు చాలా మంచి రిలేషన్ ఉంది. భవిష్యత్తులో మేం ఇద్దరం కలిసి ప్రాజెక్ట్ చేస్తామేమో చూడాలి.

★ 'శుభం' చిత్రానికి వసంత్ కథను అందించారు. ఈ మూవీ చూసిన తరువాత ప్రతీ ఒక్క ఆడియెన్స్ మీద ప్రభావం చూపించాలని కోరుకున్నాను. దాదాపు మహిళలందరికీ సీరియల్స్ అంటే పిచ్చి ఉంటుంది. ఇది జనరల్ హారర్, కామెడీ అనేలా మాత్రం ఉండదు. సోషల్ సెటైర్ ఉంటుంది కానీ.. మెసెజ్ ఉంటుందా? లేదా? అన్నది మీరే (ఆడియెన్స్) తెలుసుకోండి.

★ నాకు నేనే ఓ పెద్ద విమర్శకులురాలిని. ఏ సినిమాలో ఎక్కడ తప్పు చేశానో నాకు తెలుస్తుంది. ఈ చిత్రంలో ఎలాంటి తప్పులు జరగకూడదని ఎడిటింగ్ టేబుల్ వద్ద చాలా కష్టపడ్డాం. ఫస్ట్ సీన్ నుంచి లాస్ట్ సీన్ వరకు ఎక్కడా బోర్ కొట్టకుండా ఉండేలా సినిమాను కట్ చేశాం.

★ నేను ఎప్పుడైనా కూడా నా మనసుకు నచ్చిందే చేశాను. నేను ఓ స్మార్ట్ ప్రొడ్యూసర్‌ని కాకపోవచ్చు.. నాకు బిజినెస్ గురించి అంతగా తెలియకపోవచ్చు.. కానీ ఈ సినిమాను నా మనసుకు నచ్చింది కాబట్టి చేశాను. అందరి అంచనాలకు తగ్గట్టుగా ఈ చిత్రం ఉంటుందని మాత్రం చెప్పగలను.

★ ఓ అభిమాని నా కోసం గుడి కట్టారని తెలిసి ఆశ్చర్యపోయాను. నా మీద ఇంత ప్రేమ చూపిస్తున్నారా? అని అనుకున్నా. ఏం చెప్పాలో కూడా నాకు అర్థం కావడం లేదు. అది అతని ప్రేమను చూపించే తీరు అని అనిపించింది. కానీ ఇలా నాకు గుళ్లు కట్టి, నాకు పూజలు చేసే పద్ధతిని మాత్రం నేను ఎంకరేజ్ చేయలేను.

★ 'శుభం' చిత్రానికి మంచి డేట్ దొరికింది. మే 9 అనేది సమ్మర్ హాలీడేస్‌లో ఉంటుంది. ఫ్యామిలీ అంతా కలిసి చూసేందుకు వీలుంటుంది. మంచి డేట్ దొరకడం మా అదృష్టం. క్లింటన్ సెరెజో సంగీతం బాగుంటుంది. పాత కాలానికి తీసుకు వెళ్లేలా పాటలు ఉంటాయి. వివేక్ సాగర్ బీజీఎం అందరినీ ఆకట్టుకుంటుంది. మే 9న రిలీజ్ అవుతున్న మా 'శుభం' సినిమాని అందరూ చూసి సక్సెస్ చేయండి.

# సింగిల్ సమ్మర్ రొమాంటిక్ కామెడీ ఆఫ్ ద ఇయర్

## ఫ్యామిలీతో కలసి థియేటర్స్ కి రండి ఖచ్చితంగా ఎంజాయ్ చేస్తారు: హీరోయిన్ కేతిక శర్మ



కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ గీతా ఆర్ట్స్ బ్యానర్ లో హోల్సమ్ ఎంటర్‌టైనర్ #సింగిల్‌తో అలరించబోతున్నారు. ఈ చిత్రంలో కేతిక శర్మ, ఇవానా కథానాయికలుగా నటించారు, వెన్నెల కిషోర్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రానికి కార్తీక్ రాజు దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో కళ్యా ఫిల్మ్స్‌తో కలిసి చిత్రాన్ని విద్యా కొప్పినీడి, భాను ప్రతాప, రియాజ్ చౌదరి నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ పాటలు సినిమాపై హ్యూజ్ బజ్ క్రియేట్ చేశాయి. #సింగిల్ మే 9న థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ కేతిక శర్మ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ ప్రాజెక్టు లోకి ఎలా వచ్చారు ? గీతా ఆర్ట్స్ లో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**

-గీతా ఆర్ట్స్ సంస్థలో వర్క్ చేయాలని ఎప్పటినుంచో నా కోరిక. అల్లు అరవింద్ గారు ఒక సినిమాని ప్రజెంట్ చేస్తుంటారంటే కచ్చితంగా ఆ సినిమాలో అద్భుతమైనటువంటి కంటెంట్ ఉంటుంది. ఈ సినిమా గురించి నాకు కాల్ వచ్చినప్పుడు ఫైనల్ గా గీత ఆర్ట్స్ లో వర్క్ చేస్తున్నాననే ఆనందం కలిగింది. కథ విన్నప్పుడు చాలా ఎంజాయ్ చేశాను. ఇది వెరీ ఫన్ ఫిల్డ్ ఫిలిం. పర్ఫెక్ట్ స్టార్ కాస్ట్ తో వస్తున్న వెరీగుడ్ ఎంటర్టైనర్.

**ఈ సినిమాలో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

-ఈ సినిమాలో పూర్వా అనే క్యారెక్టర్ లో కనిపిస్తాను. తను వెరీ ఇండిపెండెంట్, ప్రాక్టికల్ గర్ల్. ఈ కథలో ఎమోషన్ నా క్యారెక్టర్ ద్వారానే వస్తుంది. కొన్ని సీరియస్ ఎలిమెంట్స్ ఉన్నప్పటికీ ఇది అవుట్ అండ్ అవుట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్. ఈ సినిమా లవ్ స్టోరీ కూడా చాలా ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. నా క్యారెక్టర్ వెరీ రిలేటబుల్ గా ఉంటుంది.

**శ్రీ విష్ణు గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

-శ్రీ విష్ణు గారు వండర్ఫుల్ పర్సన్ చాలా సింపుల్, చాలా హంబుల్ గా ఉంటారు. యాక్టింగ్ లో కూడా చాలా సపోర్ట్ చేశారు. శ్రీ విష్ణు గారి కామెడీ టైమింగ్ చాలా యూనిక్ గా ఉంటుంది. ఆయన స్పాట్లో డైలాగ్స్ ఇంప్రవైజ్ చేసేస్తుంటారు. ఆయన పర్ఫార్మెన్స్ చాలా స్పాంటేనియస్ గా ఉంటుంది. ఆయనతో వర్క్ చేయడం రియల్లీ గ్రేట్ ఎక్స్పీరియన్స్.

**ఇవానాతో వర్క్ చేయడం ఎలా అనిపించింది?**

-ఇవానా వెరీ బ్యూటిఫుల్ అండ్ గర్ల్. ఆన్ స్క్రీన్ లో మా మధ్య ఒకటి రెండు సీన్స్ ఉన్నాయి. అయితే ఆఫ్ స్క్రీన్ లో మేము చాలా మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తను చాలా పాజిటివ్ పర్సన్.

**రాబిన్ వుడ్ లో మీరు చేసిన అదిదా సర్ప్రైజ్ పాట వైరల్ అయింది.. మరి ఇందులో అలాంటి డాన్స్ నెంబరు ఉందా ?**

-అదిదా సర్ప్రైజ్ పాట వైరల్ కావడం చాలా హ్యాపీనెస్ ని ఇచ్చింది. సింగిల్ లో అలాంటి డాన్సింగ్ నెంబర్ ఏమీ లేదు. ఇది అవుట్ అండ్ అవుట్ ఫన్ ఫిల్డ్ ఎంటర్టైనర్. వెల్ ప్యాకెజ్ సూపర్ ఎంటర్టైనింగ్ ఫిలిం. సినిమా చూస్తున్నంత సేపు మనస్ఫూర్తిగా నవ్వుకుంటారు .

**డైరెక్టర్ కార్తీక్ రాజు గారి గురించి**

-కార్తీక్ గారు వెరీ ఫ్యాషనైట్ ఫిలిం మేకర్. ఆయనకి చాలా క్లియర్ విజన్ ఉంది. ఆయనకు ఏం కావాలో క్లారిటీ ఉంటుంది. ఈ సినిమాని హైలీ ఎంటర్టైనింగ్ మూవీ గా తీర్చిదిద్దారు. ఆయన సెట్లో అందర్నీ చాలా కంఫర్టబుల్ గా చూసుకుంటారు.

**మీ కెరీర్ పట్ల ఆనందంగా ఉన్నారా ?**

-నా కెరీర్ పట్ల చాలా ఆనందంగా ఉన్నాను . గెలుపోటములో మన చేతిలో ఉండవు. వర్క్ చేయడం ఒక్కటే మన చేతిలో ఉంటుంది. రిజల్ట్స్ గురించి ఆలోచించకుండా నేనెప్పుడూ కెరీర్ ని సెలబ్రేట్ చేసుకోవాలనే చూస్తుంటాను. నిజంగా ఒక నటిగా కొనసాగడం అదృష్టంగా భావిస్తాను.

**మీకు ఏదైనా డ్రీమ్ రోల్ ఉందా**

-గీత ఆర్ట్స్ లో రాబోతున్న రష్మిక మందన గారి గర్ల్ ఫ్రెండ్ సినిమాలో లాంటి సినిమా చేయాలని ఉంది. అందులో రష్మిక గారి క్యారెక్టర్ వెరీ బ్యూటిఫుల్. అలాంటి క్యారెక్టర్ చేయడం నా డ్రీమ్. అలాగే సాయి పల్లవి గారు, కీర్తి సురేష్ గారు చేస్తున్నట్లు పెర్ఫార్మెన్స్ ఓరియంటెడ్ రోల్స్ కూడా చేయాలని ఉంది.

**ఈ సినిమా చేస్తున్నప్పుడు కష్టమైన సీన్ ఏదైనా అనిపించిందా?**

-కామెడీ చాలా డిఫికల్ట్. కామెడీ చేయడం అంత ఈజీ కాదు. ఇందులో ఇంటర్వెల్ బ్యాంగ్ నాకు చాలా ఛాలెంజింగ్ గా అనిపించింది. శ్రీ విష్ణు గారి టైమింగ్ మ్యాచ్ చేయడం వెరీ డిఫికల్ట్.

**కొత్తగా చేస్తున్న ప్రాజెక్ట్స్ గురించి?**

-హిందీలో ఒక సినిమా చేస్తున్నాను. అలాగే తమిళ్ తెలుగు బైలింగ్వల్ ఒకటి చేస్తున్నాను. ఇంకొన్ని ప్రాజెక్ట్స్ ఉన్నాయి, అవి మేకర్స్ రివిల్ చేస్తారు.

**సింగిల్ గురించి ఆడియన్స్ కి ఏం చెప్తారు?**

-సింగిల్ మే 9న రిలీజ్ అవుతుంది. అందరూ ఫ్యామిలీతో కలిసి థియేటర్స్ కి రండి. ఇది సమ్మర్ రొమాంటిక్ కామెడీ ఆఫ్ ద ఇయర్. ప్రేక్షకులకి కావలసిన నవ్వులు పంచే సినిమా.



# మే 30న విడుదలకు సిద్ధమవుతున్న 'షష్టి పూర్తి'

' లేడీస్ టైలర్ ' విడుదలైన 38 ఏళ్ల తర్వాత డా. రాజేంద్ర ప్రసాద్, అర్చన కలిసి నటించడం -
' మేస్ట్రో ' ఇళయరాజా చాలా ఏళ్ల తర్వాత ఒక తెలుగు సినిమా ప్రచారం కోసం హైదరాబాద్ రావడం , మీడియా తో ముచ్చటించడం -
'ఆస్కార్ విజేత ' ఎమ్ ఎమ్ కీరవాణి తొలిసారి ఇళయరాజా సంగీత దర్శకత్వంలో పాట రాయడం -
' ఎస్.పి. చరణ్ తొలిసారిగా ఇళయరాజా స్వర సారథ్యంలో పాట పాడటం -
ఏనాడూ ప్రెస్ మీట్స్ లో కనపడని సుప్రసిద్ధ కళా దర్శకుడు ' పద్మశ్రీ ' తోట తరణి ఈ సినిమా టీజర్ రిలీజ్ వేడుకలో పాల్గొని మాట్లాడటం -
ఇలాంటి ఎన్నో విశేషాలతో 'షష్టి పూర్తి' చిత్రం 'టాక్ ఆఫ్ ది టాలీవుడ్'గా నిలిచింది.

రూపేష్, ఆకాంక్ష సింగ్ హీరో హీరోయిన్లుగా నటించిన ఈ చిత్రం ద్వారా పవన్ ప్రభ దర్శకునిగా పరిచయ మవుతున్నారు. 'మా ఆయి (MAA AAIE) ప్రొడక్షన్స్' పతాకం పై రూపేష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని ఈ నెల 30 న విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా దర్శక నిర్మాతలు పవన్ ప్రభ , రూపేష్ మాట్లాడుతూ – " ఈ సినిమాకి ఎందరో హేమాహేమీలు పని చేశారు. అభినయంలో ఆరితేరిన రాజేంద్రప్రసాద్ , అర్చన ఈ సినిమాకు మెయిన్ అస్సెట్. ఇక ఇళయరాజా స్వరాల వల్ల మా చిత్రానికి ప్రేక్షకుల్లో గొప్ప అటెన్షన్ వచ్చింది. ఇప్పటికే విడుదల చేసిన రెండు పాటలు టాప్ లిస్ట్ లో ఉన్నాయి. మళ్లీ వింటేజ్ ఇళయరాజాను వింటున్నామని అందరూ ప్రశంసిస్తున్నారు. 'ఏదో ఏ జన్మలోదో ..' పాటకు ప్రముఖ సంగీత దర్శకుడు కీరవాణి సాహిత్యం అందించడం మా అదృష్టం. రెహమాన్ రచించిన 'ఇరు కనులు కనులు కలిసి మురిసె' పాటను ఎస్పి చరణ్ , విభావరి ఆలపించారు. ఎక్కడ విన్నా ఈ పాటలే వినిపిస్తున్నాయి. ఈ పాటల కారణంగా ప్రేక్షకుల్లోనే కాకుండా , బిజినెస్ సర్కిల్స్ లో కూడా మా సినిమాపై స్పెషల్ అటెన్షన్ వచ్చింది. అలాగే ఇటీవల రిలీజ్ చేసిన టీజర్ కి కూడా సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అవుట్ పుట్ కూడా అద్భుతంగా వచ్చింది. కచ్చితంగా ఈ సమ్మర్ కి మంచి ఫీల్ గుడ్ మూవీ తో వీడ్కోలు చెప్పవచ్చు. మిగిలిన 3 పాటలను , ట్రైలర్ ను త్వరలోనే విడుదల చేస్తాం " అని తెలిపారు.

# తెలుగు సినిమాలపై 100శాతం ట్యాక్స్ విధించిన ట్రంప్ నిర్ణయాన్ని ఖండించిన డా.ప్రతాని రామకృష్ణ గౌడ్

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ నిన్న ఒక జీవో జారీ చేసినట్లు న్యూస్ లో చూడడం జరిగింది. ఇండియన్ సినిమాలు, అమెరికాయేతర సినిమాలపై 100 శాతం టాక్స్ విధిస్తున్నట్లు ట్రంప్ తీసుకున్న నిర్ణయం చాలా అన్యాయం అని తెలంగాణా ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు డా. ప్రతాని రామకృష్ణ గౌడ్ అన్నారు. ఫిల్మ్ ఇండస్ట్రీ అనేది ఒక కంపెనీ కాదు. 24 క్రాఫ్ట్ లలో కొన్ని లక్షల మంది కార్మికుల జీవనాధారం ఫిల్మ్ ఇండస్ట్రీ. మన సౌత్ ఇండియన్ సినిమాలు వేల కోట్ల రూపాయలు పెట్టుబడి పెట్టి తీస్తున్నారు. ఇక్కడ ఎంత కలెక్షన్స్ వస్తాయో, అమెరికాలో కూడా అదే విధంగా కలెక్షన్స్ వస్తున్నాయి. అలాగే అమెరికా లో మన ఇండియన్స్ కూడా లక్షల మంది ఉన్నారు. కాబట్టి ఇండియన్ సినిమాలకు కూడా అక్కడ కలెక్షన్స్ బాగా వస్తున్నాయి. ఇవన్నీ దృష్టిలో పెట్టుకునే భారీ బడ్జెట్లో సినిమాలు తీస్తున్నారు. సక్సెస్ అయిన సినిమాలు చిన్నా పెద్దా తేడా లేకుండా అమెరికాలో కూడా కలెక్షన్ రాబడుతున్నారు. కానీ ఇప్పుడు 100 శాతం టాక్స్ విధానం అంటే మన సినిమాలను అక్కడ డిస్ట్రిబ్యూట్ చెయ్యడానికి



ఎవ్వరూ సాహసించరు. ఇలాంటి పరిస్థితుల్లో ట్రంప్ గారికి మా తెలంగాణా ఫిల్మ్ ఛాంబర్ విజ్ఞప్తి. పెంచిన 100 శాతం టాక్స్ విధానాన్ని వెనక్కి తీసుకుని ఇది వరకు లాగా ఉంచాలని కోరుతున్నాము. ఎందుకంటే అమెరికా ప్రెసిడెంట్ అంటే ప్రపంచ దేశాలన్నింటికి పెద్దన్నలా భావిస్తాం. కాబట్టి మీ తమ్ముళ్ళుగా వుండే ఈ దేశాలను, రాష్ట్రాలను అన్నింటిని దృష్టిలో ఉంచుకుని అన్ని దేశాల ఫిల్మ్ ఇండస్ట్రీలకు మంచి జరిగే విధంగా నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాం. ఇంగ్లీష్ మూవీస్ కూడా ఇండియా లో అన్ని రాష్ట్రాల్లో సక్సెస్ ఫుల్ గా ప్రదర్శించబడుతు న్నాయి. కానీ టాక్స్ విధానంలో ఏ మాత్రం వ్యత్యాసం ఉండదు. అది మీరు దృష్టిలో ఉంచుకుని టాక్స్ విధానాన్ని మునుపటిలా యధావిధంగా ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నాం అన్నారు.

# ఇంద్రజ, అజయ్ జంటగా నటించిన చిత్రం 'CM పెళ్లాం'..

ప్రముఖ నటుడు అజయ్, ఇంద్రజ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'CM పెళ్లాం'.రమణారెడ్డి దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమాను బీఆర్‌కే నిర్మించారు. ఈ సినిమా మే 9న విడుదల కానుంది. ఈ



సినిమా ప్రెస్‌మీట్‌ను నేడు చిత్ర యూనిట్ హైదరాబాద్‌లో నిర్వహించింది. ఈ సందర్భంగా రమణారెడ్డి మాట్లాడుతూ.. ''ఎమ్మెల్యే.. సీఎం అవుతాడు. ఎలక్షన్లు రాగానే ఎమ్మెల్యేగా కంటెస్ట్ చేసే వ్యక్తే కాకుండా ఆయన సతీమణి ఓట్లు అడగడం తెలిసిందే. కానీ గెలిచాక ఎంతమంది తమ ఇంటికి వచ్చిన ఓటర్లను కలుస్తున్నారు? సినిమా ద్వారా ఈ ప్రశ్నను నేను అడుగుతున్నా. కనీసం ఈ సినిమా తర్వాత అయినా అది ప్రారంభమవుతుందని నేను ఆశిస్తున్నా. ఎమ్మెల్యే కాస్త బిజీగా ఉండి బయట తిరుగుతున్న సమయంలో ఇంటికి పెద్ద సంఖ్యలో తమ సమస్యల పరిష్కారానికి వచ్చిన వ్యక్తులను ఎమ్మెల్యే పెళ్లాం ఒక రెండు లేదంటే మూడు గంటల పాటు కలిస్తే చాలా మార్పులొస్తాయని నమ్మాను. ఏదో చేయాల్సిన అవసరం లేదు కానీ కలిస్తే చాలు మార్పొస్తుందని ఈ సినిమాలో చూపించా. ఇక యంగ్‌స్టర్స్ గురించి కూడా ఈ సినిమాలో చూపించాను. గత ప్రెస్‌మీట్‌లో నేను పాటలో 'హైడ్రాబాద్ సిటీ' అన్నానని కాంట్రవర్సీ చేశారు. నేను అన్నది హైదరాబాద్ బ్యాడ్ అని కాదు. సీఎం రేవంత్ రెడ్డి 'హైడ్రా'అనేది బయట పెట్టారు.
అది సక్సెస్ అయితే వర్షాలొచ్చినప్పుడు సిటీ మునిగిపోకుండా ఉంటుంది. మొన్న వైరస్ టైంలో మాస్క్ చూశాం. ఇప్పుడు రాజకీయ వ్యవస్థలో వైరస్ వ్యాధి కన్నా మించింది బూతు. మీడియా ముందుకు వచ్చి రాజకీయ నాయకులు బూతులు మాట్లాడకూడదన్న పాయింట్‌ను ఈ సినిమా ద్వారా బయటపెడుతున్నా. గవర్నమెంట్ జీవోలను ఆపిన హైకోర్టు. ఈ క్రమంలోనే హైకోర్టుకు, గవర్నర్‌కు ఒక వినతి పత్రం అందించబోతున్నా. రాజకీయ నాయకులు మీడియా ముందుకు వచ్చి బూతులు మాట్లాడితే రాజకీయాల్లో పోటీ ఐదేళ్ల పాటు పోటీ చేయకుండా నిషేధం విధించాలనే రూల్ తీసుకురావాలని కోరబోతున్నా. అలాగే పదవిలో ఉన్నవారు బూతులు మాట్లాడితే.. పవర్ కోల్పోతారన్న రూల్ రావాలి. కాబట్టి ఇది రొటీన్ సినిమా కాదు. ఎంటర్‌టైన్‌మెంట్ యాంగిల్‌లో ఒక మెసేజ్ ఇవ్వబోతున్నా'' అన్నారు.

అజయ్ మాట్లాడుతూ.. ''రమణారెడ్డి గారు యూఎస్ వెళ్లి 25 ఏళ్లవుతుంది. ఇంతకాలం తర్వాత ఒక బౌండ్ స్క్రిప్ట్‌తో నా దగ్గరకు వచ్చారు. ఈ మధ్య కాలంలో బౌండ్ స్క్రిప్ట్స్ పెద్దగా రావడం లేదు. నేను కన్విన్స్ అయింది ఏంటంటే.. ప్రి వర్క్ కానీ.. పోస్ట్ వర్క్ కానీ మొత్తం బౌండ్ స్క్రిప్ట్‌తో వచ్చారు. సినిమా చేయవచ్చనడానికి ఫస్ట్ గ్రీన్ ఫ్లాగ్ నాకు. కంటెంట్ ఉమన్ ఎంపవర్‌మెంట్ మీద ఉంది. పొలిటికల్‌గా ఏమేం మార్పులు చేస్తే బాగుంటుందనే దానిపై ఆయన సినిమా చేస్తున్నారు. కాబట్టి అదంతా నచ్చి సినిమా చేశారు. ఇక ప్రొడ్యూసర్ రామకృష్ణ గారు ఎంత అవసరమో అంత స్పెండ్ చేశారు. ఇంద్రజ గారితో 'దిక్కులు చూడకు రామయ్య' తర్వాత కలిసి పని చేయడం జరిగింది. జయసుధ గారు, సుమన్ గారు, శ్రీనివాస్ గారితో పని చేయడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమాలో భాగమవడం చాలా ఆనందంగా ఉంది. మే 9న ఈ సినిమా రిలీజ్ అవుతోంది. మంచి సినిమా, మెసేజ్ ఉన్న సినిమా తప్పక ఈ సినిమాను అందరూ చూడండి'' అన్నారు.

ప్రొడ్యూసర్ రామకృష్ణ మాట్లాడుతూ.. ''పొలిటికల్‌తో పాటు ఈ రోజు జరుగుతున్న ఎలక్షన్ల గురించి .. ఇప్పుడు జరుగుతున్న ఓట్ల గురించి.. ప్రజలకు జరుగుతున్న న్యాయం గురించి.. సహాయం గురించి మాకన్నా మీకు ఎక్కువగా తెలుసు. రమణారెడ్డి గారిని కలిసిన తర్వాత బౌండెడ్ స్క్రిప్ట్ ప్రతి దానిని నీట్‌గా రెడీ చేసి పొలిటికల్ లీడర్స్, వాళ్ల ఫ్యామిలీ మెంబర్స్ బయటకు వచ్చి ప్రజలకు సేవ చేస్తే ఎలా ఉంటుంది? రాష్ట్రం ఏ విధంగా బాగు పడుతుంది? అనేది కొంత మేర అనుభవం ఉంది. ప్రస్తుతం నేను రాజకీయాల్లో లేను కానీ మా మదర్ మా గ్రామ సర్పంచ్‌గా ఉంది. బూతులు మాట్లాడితేనే గొప్ప అనుకునే రాజకీయ నాయకుల నుంచి ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశంతో సినిమా చేయడం జరిగింది. రమణారెడ్డి గారు, అజయ్ గారు, ఇంద్రజ గారు చాలా కష్టపడి పని చేశారు. ఈ సినిమా చూశాక ప్రజల్లో మార్పు వస్తుందని నేను ఆశిస్తున్నా'' అన్నారు.

నటుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ''రమణారెడ్డి గారు ఒక ఎరా చూసి మధ్యలో గ్యాప్ తీసుకుని మళ్లీ తను స్టేబుల్ అయ్యాక హైదరాబాద్‌కు తిరిగొచ్చి సొసైటీకి మంచి మెసేజ్ ఇవ్వాలనే ఉద్దేశంతో ఈ సినిమా తీశారు. అన్ని క్రాఫ్ట్స్‌లోనూ ఆయనకు అనుభవం ఉంది. ఈ సినిమా ద్వారా ఒక్కొక్క ఫ్రేమ్ ఒక మెసేజ్. ఈ సినిమా చూస్తుంటే ప్రతిదీ కరెక్టే అనిపిస్తుంది.
యంగర్ జనరేషన్, కుటుంబ వ్యవస్థ, సీఎం భార్య బయటకు వస్తే ప్రజలకు ఎలా సేవ చేయగలుగుతారు? అనేది మా సినిమా. అజయ్ గారు, ఇంద్రజ గారు పెద్ద అసెట్ సినిమాకు. క్యాస్టింగ్ కూడా చాలా జాగ్రత్తగా సెలక్ట్ చేసి తీసుకున్నారు. తెలుగులో చాలా గొప్ప నటులున్నారు. కచ్చితంగా తెలుగు ఇండస్ట్రీ మొదటి స్థానంలో ఉంది. కానీ చిన్న చిన్న క్యారెక్టర్స్‌ని కూడా కొందరు ఇంపోర్ట్ చేసుకోవడం దారుణం. కాబట్టి ప్రతి ఒక్కరూ లోకల్ నటులను ఎంకరేజ్ చేయండి. ఈ సినిమాలో చేయడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ సినిమాకు పెట్టుబడి పెట్టేందుకు బీఆర్కే గారు ముందుకు రావడం చాలా సంతోషం'' అని తెలిపారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756